ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
శనివారం 12 ఆగస్టు 2017 | 16

సబ్ రిజిస్ట్రార్‌ల అక్రమ సంపాదన

రోజుకు లక్ష



జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్ రత్నకుమార్

- సిబ్బందికీ అదేతరహాలో వాటాలు
- ప్రతి పనికీ ప్రత్యేక రేటు
- అడ్డగోలు వ్యవహారాలైతే అదనంగా వసూళ్లు..



సేవా కేంద్రాలుగా మార్పుచేస్తే మేలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

అవినీతికి మరో పేరుగా మారిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రతి పనికీ రేటు ఫిక్స్ చేసేశారు. సిబ్బంది వసూలు చేసేది వందల్లో వుంటుండగా, సబ్ రిజిస్ట్రార్లు మాత్రం ఒక శాతం పేరుతో రోజుకు లక్ష రూపాయలకు తక్కువ లేకుండా సంపాదిస్తున్నారు. ఒక్కో ఉద్యోగి రోజుకు రూ.మూడు వేలకు తక్కువ లేకుండా ఇంటికి తీసుకెళుతున్నారు. అంటే వారికి కూడా నెలకు లక్ష రూపాయలు అక్రమంగా వస్తోంది. ఇవన్నీ మామూలు ... మిగతా 14వ పేజీలో

అదే సీట్లో అవినీతి 'రత్నం'

- విధుల్లో జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్
- యథా ప్రకారం రిజిస్ట్రేషన్లు
- ఆగని లంచాల వసూళ్లు

11



16 నుంచి ఫ్యాన్సీ నంబర్ల కేటాయింపు

- నాలుగు రోజులపాటు పలు నంబర్ల వేలం
- ముందురోజు వాహనం కొన్నవారూ అర్హులే
- ఆన్‌లైన్ ప్రక్రియలో జాప్యం
- ఆఫ్‌లైన్‌లో అందుబాటులోకి..
- భారీగా ఆదాయం సమకూరే అవకాశం

(ఆంధ్రజ్యోతి విశాఖపట్నం)

రవాణా శాఖలో కొద్ది కాలంగా పెండింగ్‌లో వున్న ఫ్యాన్సీ నంబర్లకు ఎట్టకేలకు మోక్షం కలగనుంది. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్‌లైన్ చేశాక.. ఫ్యాన్సీ నంబర్ల కేటాయింపు నిలిచిపోయింది. ఫ్యాన్సీ నంబర్లను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చే సాఫ్ట్‌వేర్ ఇప్పటికీ సిద్ధం కాలేదు. దీంతో అనేక సీరీస్‌లు పెండింగ్‌లో వున్నాయి. వాటి వల్ల లక్షలాది ... మిగతా 14వ పేజీలో



నగరంలో దొంగతనాల జోరు

- బాలాజీనగర్‌లో విశ్రాంత ప్రిన్సిపాల్ ఇంట్లో 15 తులాలు, రూ.25 వేలు అపహరణ
- శాంతిపురంలోని ప్రొఫెసర్ ఇంట్లో 15 తులాలు..

10


సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



అప్పన్న సన్నిధిలో వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

16

అప్పన్న ఆస్తులకు ఎసరు!



- ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో రూ.100 కోట్ల విలువైన 14 ఎకరాలు
- ఇనాం హక్కుదారుగా సింహాచల దేవస్థానం

... మెయిన్ 3లో

పర్యాటకం పరవళ్లు



- వచ్చే నెల నుంచి జనవరి వరకు ఉత్సవాలు
- డిసెంబర్‌లో విశాఖ ఉత్సవ్
- ఏడు ఈవెంట్లకు రూ.16 కోట్లు విడుదల

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

పర్యాటక ఉత్సవాలకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. పర్యాటకులను ఆకర్షించడానికి విశాఖ వేదికగా ఏడు ఉత్సవాలు నిర్వహించనున్నది. వచ్చేనెల చివరి నుంచి జనవరి వరకు దాదాపుగా ప్రతి నెల ఒకటి నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొందించింది. గతంలో ఎదురైన ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ప్రతి ఉత్సవం నిర్వహణ బాధ్యతను ... మిగతా 14వ పేజీలో

ఉత్సవ్ పేరు	బడ్జెట్ రూ. కోట్లలో	రోజులు	తేదీలు
బీచ్ మారథాన్	రెండు	రెండు	నవంబరు 11, 12
విశాఖ ఉత్సవ్	మూడు	నాలుగు	డిసెంబర్ 22-25
ఫైరింగ్ ఉత్సవ్	రెండు	రెండు	అక్టోబర్ 7, 8
యాచ్ పెంటేంగల్	మూడు	ఐదు	డిసెంబర్‌లో వారంరోజులు
ప్రోకబడ్డీ	రెండు	-	తేదీలు ఖరారు కాలేదు
సౌండ్ ఆన్ క్లౌడ్స్ ఆఫ్ వైజాగ్	రెండు	రెండు	సెప్టెంబర్ చివరివారం
కుకింగ్ ఒలంపియాడ్	రెండు	ఏడు	జనవరి 22 నుంచి 28



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎంఎస్‌వీకే రాజు

నేడు, రేపు మానసిక వైద్యుల సదస్సు

అఖిల భారత మానసిక వైద్యుల సంఘం అధ్యక్షుడు బ్రిగేడియర్ డాక్టర్ ఎంఎస్‌వీకే రాజు

విశాఖపట్నం, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మానసిక వైద్యంలో వచ్చిన అధునాతన పద్ధతులు, కొత్తగా వస్తున్న మానసిక సమస్యలపై చర్చించేందుకు రెండు రోజులపాటు సదస్సును నిర్వహిస్తున్నట్టు అఖిల భారత మానసిక వైద్యుల సంఘం అధ్యక్షుడు బ్రిగేడియర్ డాక్టర్ ఎంఎస్‌వీకే రాజు తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శని, ఆదివారాల్లో హోటల్ నోవాటెల్‌లో జరిగే ఈ సదస్సుకు దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన మానసిక వైద్యులు హాజరవుతున్నారన్నారు. 34 ఏళ్ల తరువాత మళ్లీ విశాఖలో సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో పలు అంశాలపై చర్చిస్తామన్నారు.

ప్రధానంగా మానసికంగా వస్తున్న సరికొత్త సమస్యలు, ఆధునిక వైద్య పద్ధతుల గురించి చర్చించనున్నామన్నారు. మానసిక సమస్యలకు మందులతో అందించే చికిత్స, సైకో థెరఫీ ద్వారా చేసే చికిత్సల గురించి వివరించడం జరుగుతుందన్నారు. సైకో థెరఫీ ద్వారా చేసే చికిత్సకు సంబంధించి వర్క్‌షాప్‌లు కూడా నిర్వహిస్తామన్నారు. మానసిక సమస్యలకు సంబంధించిన అనేక అంశాలపై వరుసగా కాన్ఫరెన్స్‌లను కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు అజిత్ బీడే, కోశాధికారి ముకేశ్ జోగేవాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి గౌతమ్ సాహా, కార్యనిర్వాహక కార్యదర్శి జీవీఎస్ మూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎన్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ సుధాకర్

అవయవదాన దినోత్సవం రేపు

బీచ్‌రోడ్డులో భారీ ర్యాలీ

మహారాణిపేట, ఆగస్టు 11: అవయవ దానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవయవదాన దినోత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహించనున్నట్టు ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ సుధాకర్ తెలిపారు. ఏఎంసీలో శుక్రవారం జరిగిన విలేకరుల సమివేశంలో ఈ నెల 13న అవయవదాన దినోత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలను వివరించారు. అవయవాలు లభ్యం కాక దేశంలో ఏటా ఐదు లక్షల మంది మృతి చెందుతున్నారని, అవయవ దానం ప్రాముఖ్యాన్ని ప్రజలకు తెలిపే ఉద్దేశంతో కేజీహెచ్, ఏఎంసీతో పాటు సావిత్రీ బాయి పూలే ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 13వ తేదీ ఉదయం ఆరు గంటకు బీచ్‌రోడ్డులో భారీ ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జేసీ సృజన, జిల్లా జడ్జి జ్యోతిర్మయి పాల్గొంటారన్నారు. అవయవ దానంపై మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉందన్నారు. అవయవదానం ఎన్టీఆర్ వైద్యసేవలో చేర్చడం ద్వారా ఉచితంగా నిర్వహించవచ్చునని సావిత్రీబాయి పూలే సొసైటీ సభ్యులు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్.బాబూరావు, ఎన్.శ్రీరామ్, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచం గ్యాడ్జెట్స్‌తో నిండిపోతోంది. ప్రతిఒక్కరి చేతిలో ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, ట్యాబ్లెట్‌లతో పాటు ఏదో ఇక గాడ్జెట్ కలిగివుంటున్నారు. వీటిని కొనుగోలు చేసిన కొత్తలో చాలా జాగ్రత్తగా చూసుకుంటాం. రానురాను గ్యాడ్జెట్స్‌పై అంత శ్రద్ధ చూపించం..వినియోగం గురించి పట్టించుకోం. అయితే వీటి నిర్వహణ మనం ఉపయోగించే దాన్నిబట్టే ఆధారపడి ఉందన్నది చాలామందికి తెలియదు. కొన్ని గ్యాడ్జెట్స్ వాడుతున్నప్పుడు అవి సక్రమంగా పనిలేదంటే అందులో హార్డ్‌వేర్ ఒక్కటే సమస్య కాదు. దాన్ని రన్ చేసే సాఫ్ట్‌వేర్‌లో కానీ అందులో కొత్తగా ఇన్‌స్టాల్ చేసే సాఫ్ట్‌వేర్స్‌లో గాని, వాటి వినియోగంలో మనం సక్రమంగా ఆపరేట్ చేసే తీరులోనైనా సమస్య ఉండొచ్చు. గ్యాడ్జెట్స్ కొనడమే కాకుండా వాటిని సక్రమంగా వినియోగిస్తేనే అవి బాగా పనిచేస్తాయి. వినియోగంలో నిర్లక్ష్యం వహిస్తే వాటి పనితీరు పూర్తిగా మందగించి... పూర్తిగా డెడ్ అయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. గ్యాడ్జెట్స్ నిర్వహణలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చెబుతున్నారు.

గ్యాడ్జెట్స్..జర భద్రం

చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే ఎంతో సేఫ్

టెక్ ఫర్ యూ

ఎండాడ, ఆగస్టు 11: ల్యాప్‌ట్యాప్‌లను ఎక్కడపడితే వాడితే మరమ్మతులు తప్పవంటున్నారు సాంకేతిక నిపుణులు. ముఖ్యంగా ల్యాప్‌ట్యాప్‌లను బెడ్‌పై ఉంచడం... వినియోగించే వారికి అనుకూలంగా ఉండొచ్చు కానీ ఇలా దీర్ఘకాంగా వినియోగిస్తే ముప్పే.! మంచం పరుపుపై ల్యాప్‌టాప్‌లను ఎక్కువ సమయం ఉంచడం వల్ల మరింత వేడి ఉత్పన్నమై లోపల వున్న కాంపోనెంట్లు దెబ్బతినే ప్రమాదం ఉంది. స్మార్ట్‌ఫోన్ వినియోగించే మహిళలు తమ ఫోన్‌లను బ్యాగ్‌లలో పడేస్తుంటారు. ఇలా వినియోగిస్తే స్ర్కీన్‌పై పగుళ్లు, గీతలు వంటివి ఏర్పడే అవకాశం ఉంది.

గ్యాడ్జెట్స్ క్లీనింగ్‌కు కెమికల్స్

గ్యాడ్జెట్‌లను క్లీన్ చేసేందుకు మార్కెట్లో అనేక రకాల కెమికల్స్ ఉన్నాయి. వీటిని ఉపయోగించడం సరైన పద్ధతి కాదు. కఠినమైన ద్రవ పదార్థాలతో తయారయ్యే కెమికల్స్ డివైస్ ప్లాస్టిక్ భాగాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. సాధ్యమైనంత వరకు ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్‌లను మెత్తటి తడిగుడ్డతో శుభ్రపర్చడం ఉత్తమం.

బ్యాకప్ తప్పనిసరి

కంప్యూటర్ హార్డ్ డిస్క్ ఎప్పుడైనా క్రాష్ అయ్యే అవకాశాలుంటాయి. సెల్‌ఫోన్ కూడా ఏదో ఒక సందర్భంలో పని చేయకుండాపోయే అవకాశాలున్నాయి. అందువల్ల ఫోన్‌తో పాటు కంప్యూటర్‌లోని డేటాను ఎప్పటికప్పుడు బ్యాకప్ చేసుకుంటే మంచిది.

రోజువారి కమ్యూనికేషన్ అవసరాలలో భాగంగా కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లకు రకరకాల డివైస్‌లను కనెక్ట్ చేసుకోవాల్సి ఉంటుంది. వీటిని కనెక్ట్ చేసేటప్పుడు ఎంత జాగ్రత్త తీసుకుంటామో అంతే జాగ్రత్తగా డిస్ కనెక్ట్ చేయాల్సి వుంటుంది. ఎజెక్ట్ ప్రక్రియ సక్రమంగా లేనట్టయితే డేటా కరప్ట్ అయ్యే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



వినియోగంలో జాగ్రత్తలు

కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లను నిరంతరాయంగా వాడేస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదంటున్నారు. వీటిని ఎక్కువ సమయం వినియోగించే క్రమంలో మధ్యమధ్యలో గ్యాప్ ఇస్తూ ఉండాలి. కీబోర్డు బటన్‌లపై అధిక ఒత్తిడి తీసుకురావడం వల్ల మన్నికను కోల్పోయే ప్రమాదం ఉంది. చాలామంది కంప్యూటర్ డెస్క్ పైనే కాఫీ, టీ వంటివి సేవిస్తుంటారు. పొరపాటున కీబోర్డుపై పడితే పాడయ్యే ప్రమాదం వుందని నిపుణులు సూచిస్తున్నారు.

పబ్లిక్ వై-ఫై కనెక్ట్ అయితే..

పబ్లిక్ వైఫై కనెక్ట్ అయి ఉన్నప్పుడు ఆన్‌లైన్ బ్యాంకింగ్, షాపింగ్ వంటి లావాదేవీలను నిర్వహించడం శ్రేయాస్కరం కాదంటున్నారు నిపుణులు. ఈ విధమైన లావాదేవీలను నిర్వహించేకునేందుకు హోమ్, ఆన్‌లైన్ నెట్‌వర్క్ ఉపయోగించడం మేలు.

ఆన్‌లైన్ బ్యాకింగ్ సేవలను వినియోగాంచుకోవాల్సివస్తే పబ్లిక్ వైఫైకు బదులు మొబైల్ డేటా ఉపయోగించుకోవాలి. వైఫై కంటే మొబైల్ డేటానే ఫాస్ట్. స్టార్ట్ ఫోన్‌లోని త్రీజీ నెట్‌వర్క్ కంటే వేగవంతమైన ఇంటర్నెట్ సర్వీస్‌ను పబ్లిక్ వైఫైలు అందించగలవు. అయితే డివైస్‌కు వైఫై రూటర్‌కు దూరం పెరిగేకొద్దీ కనెక్టివిటీ వేగం మందగిస్తుంది. తాజాగా మొబైల్ ఫోన్ల కోసం అందుబాటులోకి వచ్చిన 4జీ కనెక్టివిటీ త్రీజీ, వైఫై హాట్‌స్పాట్‌లతో పోలిస్తే వేగవంతమైన ఇంటర్నెట్‌ను కనెక్టివిటీని ఆఫర్ చేస్తోంది.

డివైస్‌లో సెక్యూరిటీ సక్రమంగా లేకపోతే..

స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్‌ల్లో సెక్యూరిటీ లోపాలుంటే డివైస్ హ్యాకర్లకు అందుబాటులోకి వెళ్లినట్టే. విండోస్ ఫైర్‌వాల్‌ను తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ఉంచుకోవాలి. అదే విధంగా స్టార్ట్‌ఫోన్‌లో యాంటీ వైరస్ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయాలి. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఓఎస్ అప్‌డేట్‌లను పొందడంతో సెక్యూరిటీ సమస్యల నుంచి విముక్తి పొందినట్టే..

తప్పనిసరైతేనే వైఫై

కొన్నిచోట్ల పబ్లిక్ వైఫైల పాస్‌వర్డ్ అస్తవ్యస్తంగా ఉండడంతో డేటాను హ్యాకర్లు సులువుగా తస్కరించే అవకాశాలున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వైఫైను వినియోగించుకోండి. పబ్లిక్ వైఫైల ప్రాంతంలో ఏ విధమైన సాఫ్ట్‌వేర్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవద్దు. దీంతో వ్యక్తిగత డేటాకు ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి. ఇలా చేసినట్టయితే మాల్‌వేర్‌లతో కూడిన ప్రోగ్రామ్‌లను డివైస్‌లోకి పంపించి డేటాను దొంగలించేఅవకాశం వుంది. అందువల్ల పబ్లిక్ వైఫైల వద్ద సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకోకపోవడం ఉత్తమం.



పబ్లిక్ వైఫే వినియోగిస్తే..

ప్రస్తుతం చాలా మంది పబ్లిక్ వైఫై పట్ల ఆసక్తి కనబరుస్తున్నారు. ముఖ్యంగా ఇంటర్నెట్ ఉచితం కాబట్టి షాపింగ్‌మాల్స్, కాఫీ షాప్స్, ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్ ఇలా అనేక ప్రాంతాల్లో ఉచిత వైఫై హాట్ స్పాట్‌లు అందుబాటులోకి వచ్చాయి. పబ్లిక్ వైఫైతో ఉచిత ఇంటర్నెట్‌ను యాక్సెస్ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ సెక్యూరిటీ రిస్క్ మాత్రం అధికమనే చెప్పవచ్చు. పబ్లిక్ వైఫైను వినియోగించడం వల్ల కొన్ని సందర్భాలలో వ్యక్తిగత డేటా హ్యాక్ అయ్యే ప్రమాదం ఉంది. పబ్లిక్ వైఫై హాట్ స్పాట్‌లను స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్‌లకు కనెక్ట్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సేఫ్‌గా ఉండవచ్చంటున్నారు నిపుణులు.



చార్జింగ్ కేబుల్స్..హెడ్ ఫోన్స్

ఫోన్‌కు సంబంధించిన యాక్సరీస్ అంటే చార్జింగ్ కేబుల్స్, హెడ్‌ఫోన్‌లను పదేపదే మడత పెట్టడం వల్ల కేబుల్స్ బ్రేకయ్యే అవకాశాలున్నాయి. అదేవిధంగా చాలా మంది ఫోన్, ల్యాప్‌టాప్‌లకు చార్జింగ్ పెట్టి అలాగే వదిలేస్తారు. అలా చేయడం ప్రమాదమని గ్రహించాలి. ఓవర్ చార్జింగత్‌తో గాడ్జెట్స్ పేలిపోయే అవకాశాలున్నాయి. దీంతో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటాయి.

హౌసింగ్ బోర్డు స్థలాలకు గిరాకీ

పోటీపడిన వినియోగదారులు ● సంస్థకు మెండుగా ఆదాయం


వేలం నిర్వహిస్తున్న అధికారులు


హాజరైన కొనుగోలుదారులు

వెంకోజిపాలెం: హౌసింగ్‌బోర్డు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వేలంపాటకు విశేష స్పందన లభించింది. హెచ్‌బీకాలనీ జంక్షన్ వద్ద సంస్థ కార్యాలయం ఆవరణలో జరిగిన వేలంపాటలకు పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు హాజరయ్యారు. పెందుర్తి దరి కృష్ణరాయపురం ప్రాంతంలోని 8 స్థలాలకు వేలంపాట నిర్వహించగా అన్ని స్థలాలు అమ్ముడయ్యాయి. అధికారులు గజం ధర రూ.15 వేలు నిర్ణయించగా రూ.26 వేల నుంచి రూ.33వేల వరకు ధర లభించింది. 152, 234, 203, 276 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలాలకు వినియోగదారులు పోటీపడి టెండర్లు వేశారు. గతంలో మూడు దఫాలు మధురవాడ, కొమ్మాది, కృష్ణరాయపురం ప్రాంతాలలోని ఖాళీ ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీలకు నిర్వహించిన వేలం పాటలలో సగానికి పైగా ఇళ్లు మిగిలిపోయాయని, కానీ ఈ సారి విశేష స్పందన లభించిందని, సంస్థకు ఆదాయం కూడా సమకూరిందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహమూర్తి తెలిపారు. స్థలం పొందిన వారు 48 గంటల్లో 25 శాతం నగదును చెల్లించాల్సి ఉంటుందని, మిగిలిన మొత్తాన్ని నెల రోజుల్లో చెల్లించాలన్నారు. గడువు దాటితే వడ్డీ చెల్లించాలన్నారు. తాడేపల్లిగూడెం ఈఈ సీహెచ్‌వి.రామకృష్ణ వేలాన్ని పర్యవేక్షించగా డీఈలు సుధాకర్, జయకుమార్, బాలకృష్ణ, ఏఈలు డీఎస్ ప్రకాశరావు, సౌభాగ్యరావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగం కావాలి

స్వాతి ప్రమోటర్స్ చైర్మన్, టీడీపీ నేత మేడపాటి కృష్ణారెడి


వినాయక ప్రతిమ, పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కృష్ణారెడ్డి

సీతమ్మధార: పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని స్వాతి ప్రమోటర్స్ చైర్మన్, టీడీపీ నాయకుడు మేడపాటి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని స్వాతి ప్రమోటర్స్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మట్టి వినాయకులు, పోస్టర్‌ను కృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరమంతా ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తామని చెప్పారు. భక్తిభావంతో వినాయక చవితి జరుపుకునేందుకు, సముద్రపు నీటిని కలుషితం చేయకుండా మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం 25 వేల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశామన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో మట్టి వినాయక ప్రతిమలను, వినాయకచవితి కథల పుస్తకాన్ని ఉచితంగా అందచేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ ఎండీ రమేష్‌రెడ్డి, వేమన సంఘం అధ్యక్షుడు పీపీ రెడ్డి, గోదావరి రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, గుజ్జు మురళికృష్ణరెడ్డి, కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ విద్యాలయంగా మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల

సీతంపేట: నగర పరిధిలో 13వ వార్డులో ఉన్న మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల రాష్ట్ర స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కార్-2016కు ఎంపికయ్యిందని రాష్ట్ర మనవ వనరలు శాఖ (ఎండిఆర్‌డి) నుంచి సమాచారం వచ్చిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.కృష్ణ తెలిపారు. నగర, జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన పాఠశాలలను రాష్ట్ర స్థాయిలో పోటీలకు నామినేట్ చేశారన్నారు. రాష్ట్ర స్థాయిలో 44 పాఠశాలలు స్వచ్ఛ విద్యాలయ-2016కు ఎంపిక అయితే విశాఖ నగరం నుంచి మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఒక్కటే ఎంపిక అయ్యిందని ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు, తరగతి గదులు, వెంటిలేషన్‌ను పరిగణలోకి తీసుకొని ఎంపిక జరిగిందని ఆయన తెలిపారు. స్వచ్ఛ్ విద్యాలయానికి ఎంపిక కావడం పట్ల మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసింది.

ఉప రాష్ట్రపతికి మంత్రుల శుభాకాంక్షలు

అక్కయ్యపాలెం : భారత ఉప రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకయ్యనాయుడుకు రాష్ట్ర మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు ఓ ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీలో న్యాయ విద్య అభ్యసించిన వెంకయ్యనాయుడు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖామంత్రిగా ఉన్నప్పుడు మన రాష్ట్రానికే 4.20 లక్షలు మంజూరు చేసి తెలుగు రాష్ట్రాలపై ఆయనకున్న ప్రేమను చాటుకున్నారని తెలిపారు. ఆయన మరింత ఉన్నత స్థానానికి చేరాలని వారు ఆకాంక్షించారు.

సీఆర్‌జడ్ పరిధిలో బోర్‌వెల్స్ వేయొద్దు

● జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): సీఆర్‌జడ్ నిబంధనలు ఉల్లంఘన జరగకుండా నిరంతర నిఘా ఉంచాలని, ఆ ప్రాంతంలో బోర్‌వెల్స్ వేయకుండా చూడాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కోరారు. కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ చైర్మన్ హోదాలో మాట్లాడారు. తీరం వెంబడి సీఆర్‌జడ్ పరిధిలో నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు. మడ అడవులు అంతరించిపోకుండా తీసుకుంటున్న చర్యలను విశాఖ పోర్టు ట్రస్టు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పర్యాటక శాఖ రుషికొండలో చేపడుతున్న పనులు సీఆర్‌జడ్ నిబంధనలకు లోబడి చేయాలన్నారు. ఎక్కడైనా సవరణ చేయాల్సి వుంటే కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ, ఉడా చీఫ్ అర్బన్ ప్లానర్ వి.భవానీశంకర్, జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, పోర్టు ట్రస్టు సూపరింటెండెంట్ రాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ లక్ష్మినారాయణ తదితరలు పాల్గొన్నారు.

గోపాలపట్నం చేరిన సద్భావన యాత్ర


రాజీవ్ సద్భావన జ్యోతిని ప్రదర్శిస్తున్న నగర పార్టీ నేతలు

గోపాలపట్నం : ఉగ్రవాదం, మతతత్వం, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సాగుతున్న రాజీవ్ సద్భావన యాత్ర శుక్రవారం గోపాలపట్నం చేరింది. కర్ణాటక పీసీసీ వైస్ ప్రెసిడెంట్ ప్రకాశం ఆధ్వర్యంలో 25 ఏళ్లుగా రాజీవ్ సద్భావన యాత్ర చేపడుతున్నామని సద్భావన యాత్ర చైర్మన్, తెలంగాణ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకరరెడ్డి తెలిపారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ హయాంలోనే దేశంలో సాంకేతిక విప్లవం మొదలయ్యిందన్నారు. ఈ సందర్భంగా నగర పార్టీ నేతలు సద్భావన యాత్ర జ్యోతిని చేతపట్టి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్రోణంరాజు శ్రీనివాస్, పేడాడ రమణికుమారి, సోడదాసి సుధాకర్, గునిశెట్టి శ్రీనివాస్, గేదెల మురళీకృష్ణ, వర్మ, బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

సింహాచలం: మహావిశాఖ 72వ వార్డు పద్మావతినగర్‌లో మౌలిక వసతుల కల్పనకు తొలిప్రాధాన్యం ఇవ్వాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అధికారులను జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం ఆయన కాలనీలో పర్యటించి కాలనీవాసులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీవాసులు చెప్పిన సమస్యలపై ఆయన స్పందిస్తూ రహదారులు, విద్యుత్ దీపాల ఏర్పాటుకు అంచనాలు రూపొందించి సత్వరం పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో పార్కు ఏర్పాటు అనుమతివ్వాలని కాలనీవాసుల సంక్షేమ సంఘ ప్రతినిధులు కోరగా పార్కు ఏర్పాటుకు అవసరమయ్యే నిధుల్లో మూడో వంతు సొమ్మును కాలనీవాసులు డిపాజిట్ చేసి ప్రతిపాదనలు పంపితే ఉద్యాన సహాయ సంచాలకులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా దట్టంగా పెరిగిన పొదల వలన ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీవాసులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా వాటిని తక్షణం తొలగించాలని సంబంధిత సిబ్బందికి తెలిపారు. వార్డు పరిధిలోని సింహాచలనగర్‌లో కూడా పార్కు ఏర్పాటుపై త్వరలోనే నిధులు మంజూరు చేస్తామన్నారు. డస్ట్ బిన్లు సరఫరా చేయాలని కోరగా, ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం జరుగుతోందని, పారిశుధ్య కార్మికులకు ఇంటిలోని చెత్తను అందజేస్తే చాలన్నారు. సమీపంలోని గెడ్డ ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం గెడ్డలోని చెత్తను తొలగించాలని, గెడ్డ గట్టులను సక్రమంగా నడకదారులుగా వినియోగించాలని తెలిపారు. అనంతరం 70వ వార్డు పరిధిలోని వరలక్ష్మీనగర్‌లో చెత్త ట్రాన్స్‌ఫర్ కేంద్రాన్ని పరిశీలించి చెత్తను ఎప్పటికప్పుడు తరలిచాలని, నిల్వ చేయరాదని ఆరో జోన్ ఏఎంహెచ్‌వో డాక్టర్ కేవీ జ్యోతిని ఆదేశించారు. పర్యటనలో కమిషనర్ హరినారాయణన్ వెంట ఈఈ నరసింహారావు, శానిటరీ సూపర్‌వైజర్ కుమారప్రసాద్, 72వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివస్వామినాయుడు, వాటర్‌వర్క్సు ఏఈ సత్యనారాయణ తదితర జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.



కాలనీ వాసులతో మాట్లాడుతున్న జీవీఎంసీ కమిషనర్

శ్రావణ పూర్ణిమ వారోత్సవ మహాసభ రేపు

భీమునిపట్నం: భీమిలిలో ఈనెల 13న శ్రావణ పూర్ణిమ వారోత్సవ మహాసభ ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఉత్తరాంధ్ర శ్రీమద్వైఖానస సంఘాధ్యక్షులు రొంపిచెర్ల సింగరాచార్యులు తెలిపారు. ఆదివారం సాయంత్రం 4 గంటలనుంచి మండల ప్రజాపరిషత్ ప్రాంగణంలో ఈ సభ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, ముఖ్యఅతిథిగా ఏపీ దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ వై.అనురాధ విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా, ఏపీ అర్చక ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ వేదాంత రాజగోపాలచక్రవర్తి, శతాధిక ప్రతిష్ఠాపనాచార్య నిగమాచార్య పండితులు శ్రీనివాసుల సత్యసూర్య వెంకటశేషాచార్యులు, విశాఖ జిల్లా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కో-ఆర్డినేటరు పురుషోత్తమరాజు వసంతవాడలను విశిష్ట పురస్కారాతో ఘనంగా సత్కరించనున్నామన్నారు. కార్యక్రమం ఉత్తరాంధ్ర శ్రీమద్వైఖానస మండలి, ఉత్తరాంధ్ర శ్రీమద్వైఖానస యూత్ ఫోరం, బ్రాహ్మణ సంక్షేమ సంఘం అద్వర్యములో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాలనుంచి అర్చకులు, వైఖానసులు అధికసంఖ్యలో విచ్చేయసి జయప్రదం చేయాలని కోరారు.

మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి



ఆనందపురం: మండలంలోని 26 పంచాయతీలలో మౌలిక సదుపాయాలు కల్పన కు కృషిచేస్తున్నట్టు ఎంపీపీ చెన్నా వరలక్ష్మి తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్ది పాలెం పంచాయతీ పల్లిపేట గ్రామంలో తాగునీటి బోరును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రధాన సమస్యలను పరిష్కరించడం వల్ల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందన్నారు. గ్రామాలలో ప్రధాన సమస్యలైన కాలువలు, రోడ్లు, తాగునీరు, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా నీటి సమస్య ఉన్నట్లు తమ దృష్టికి తెచ్చినట్లయితే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తామన్నారు. పల్లిపేటలో బోరు ఏర్పాటుకు మండల పరిషత్ నిధుల నుంచి రూ.75 వేలు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మీసాల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు పల్లి గౌరి, నాయకులు చెన్నా నర్సింగరావు, బావిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

'ఆరో వార్డు అభివృద్ధికి మంత్రి గంటా కృషి'



ఎండాడ: జీవీఎంసీ ఆరో వార్డు అభివృద్ధికి రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు కృషి చేస్తున్నారని టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి అన్నారు. శుక్రవారం గొల్లల ఎండాడలో పార్కు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎండాడ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చినగోపి, జూపార్కు సలహాసంఘం సభ్యుడు శ్రీనివాస్, ఆరో వార్డు టీడీపీ అధికార ప్రతినిధి సన్యాసిరావు, వార్డు తెలుగుయువత అధ్య క్షుడు బాబురావు, బీసీసెల్ అధ్యక్షుడు పరమేష్, జన్మభూమి కమిటీ సభ్యులు దొరబాబు, సూరిబాబు రెడ్డి, అప్పలస్వామి, ఒమ్మి అప్పలరాజు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

ఎంపీపీ చెన్నా వరలక్ష్మి

ఆనందపురం: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత విద్యావంతులను చేయాలని ఎంపీపీ చెన్నా వరలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని పాలవలస గ్రామంలో 'హజల్ టు వీల్' వలంటరీ ఆర్గనైజేషన్‌తో పది పాఠశాలలకు లైబ్రరీ బీరువాలు, లక్ష రూపాయల విలువ చేసే పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమే మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతైనా అవసరమన్నారు. అమెరికాలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని మేఘవ్యాకరణం 'హజల్ టు వీల్' వలంటరీ ఆర్గనైజెషన్‌ను స్థాపించి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఆ చిన్నారిని ఆదర్శంగా తీసుకుని యువత సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవో బి.అరుణశ్రీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలన్నారు. సంస్థ ప్రతినిధులు డి.శ్రీనివాసరావు, కనకదుర్గ దంపతుల కుమారుడు రాజీవ్‌కృష్ణ కౌశిక్ పేరు మీద లొడగలవానిపాలెం కేజీబీపీ పాఠశాలకు బీరువా, లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. మండలంలోని బొడ్డపాలెం, ముచ్చర్ల, పాలవలస, రామవరం, సొంత్యాం, పెద్దిపాలెం, గండిగుండం, వెంకటాపురం, మామిడిలోవ, గిడిజాల పాఠశాలలకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మీసాల సత్యన్నారాయణ, ఆర్గనైజెషన్ ప్రతినిధులు డి.శ్రీనివాసరావు, కనకదుర్గ, గాయత్రీదేవి, సర్పంచ్ పాలవలస కొండమ్మ, పది పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పాఠశాలలకు బీరువాలు, పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

మలేరియా వ్యాధి నివారణపై అవగాహన

తగరపువలస: దోమల వల్ల మలేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయ సిబ్బంది శుక్రవారం ప్రజలకు అవగాహన కలిగించారు. తగరపువలస, చిట్టివలస, కొత్తపేట, సంగివలస సంతపేట గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులలో గ్రూపు సమావేశాలను నిర్వహించి మలేరియా వ్యాధిని వ్యాప్తి చేసే దోమలు ఎక్కడ ఎలా పెరుగుతాయన్న విషయాలను వివరించారు. అవి పెరగకుండా పెరిగినా విస్తరించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వారు వివరించారు. తడి,పొడి చెత్తను వేరుచేసే విధానాన్ని సిబ్బంది వార్డు ప్రజలకు తెలియజేశారు . నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. మున్సిపాల్టీలో శివారు ప్రాంతాలలో మురుగునీరు పారుదలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందువల్ల దోమలు పెరగకుండా ఉంటాయిని వాడుక నీరు నిల్వ ఉండకుండా ప్రవహించడం వల్ల బాగుంటుందని అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కలిగిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

జంగిల్ క్లియరెన్సు



జంగిల్ క్లియరెన్సు చేస్తున్న సిబ్బంది

భీమునిపట్నం(రూరల్): భీమిలి గ్రామీణ మండలంలోని వివిధ పంచాయతీల పరిధిలో అధికారులు శుక్రవారం జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. విద్యుత్ వైర్లకు అడ్డంగా పెరిగిపోయిన చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాలను చేపట్టారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి ఇటువంటి క్లియరెన్సు కార్యక్రమాలను చేపడుతుంటారు. రోడ్డుపక్క చెట్లు, పొలాల్లో విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతంలో చెట్లు ఎత్తుగా పెరిగిపోవడం వల్ల వైర్లకు కొమ్మతలు తగులుతుండడంతో అధికారులు ఈ కార్యక్రమాలను చేపట్టారు. దాసరిపేట, అల్లుపేట, మజ్జిపేట, మజ్జివలస, రామానాయుడుపేట తదితర ప్రాంతాలలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాలను సిబ్బందితో చేపట్టారు. ఈ కార్యక్రమం వల్ల ఇక విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం ఉండదని అధికారులు తెలిపారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: నక్షత్రం

అప్పన్న సన్నిధిలో ఎమ్మెల్సీ పొంగులేటి పూజలు



అప్పన్న ఆలయంలో పొంగులేటి సుధాకర్ రెడ్డి

సింహాచలం: తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోడదాసు సుధాకర్‌తో కలిసి సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ జీఎస్టీ వలన సామాన్యులు, అన్నదాతలు, చేనేత, యంత్ర, వస్త్ర వ్యాపారులు కుదేలయ్యాయన్నారు. ప్రజలంతా సుఖశాంతులతో జీవించేలా చూడాలని సింహాద్రినాథుని వేడుకున్నట్టు పొంగులేటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. తెలుగు వారైన వెంకయ్యానాయుడు ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని పొంగులేటి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధి రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు



జోనల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

భీమునిపట్నం: జీవీఎంసీ భీమిలి జోనల్ కార్యాలయంలో శనివారం ఉపాధి హామీ పథకంలో భాగంగా నిరుద్యోగులకు రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జోన్‌కు సంబంధించి 850 మంది బీసీలు, 170 మంది ఎస్సీలు, 19 మంది మైనార్టీలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ అభ్యర్థులకు జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, ఎస్సీ కార్పొరేషన్ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ప్రసాదరావు, భీమిలి జోన్ జన్మభూమి కమిటీ సభ్యులు గంటా నూకరాజు, టీపీఆర్వో శ్రీనివాసరావు, వివిధ బ్యాంకుల అధికారులు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు తగిన సమాచారం అందిస్తామని చెప్పారు.

కల్లుగీత కార్మిక సంఘం నూతన కార్యవర్గం

మధురవాడ: కల్లుగీత కార్మికుల హక్కులను కాపాడతామని సంఘం నూతన అధ్యక్షుడు టేకుపూడి నరసింగరావు అన్నారు. మధురవాడ ద్రోణంరాజు కల్యాణమండపంలో శుక్రవారం 4, 5 వార్డుల కల్లుగీత కార్మికులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టేకుపూడి నరసింగరావు, ఉపాధ్యక్షుడిగా టేకుపూడి రామారావు, కార్యదర్శిగా వనుం దసరాబుల్లోడు, సభ్యులుగా అప్పలనాయుడు, సూరిబాబు ఎన్నికయ్యారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ఆనందపురం: చందక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుభబలరాం సేవా ట్రస్టు సమకూర్చిన నోట్ పుస్తకాలు, స్లేట్లను సర్పంచ్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. సేవాట్రస్టు చైర్మన్, బీజేపీ మండల అధ్యక్షుడు ప్రసాదరావు పట్నాయక్ మాట్లాడుతూ అన్నిపంచాయతీలలో సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. 60 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్లేట్లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం భాస్కరరావు, సత్యరాజ్, సాయిరమేష్, వెంకటరమణ పాల్గొన్నారు.



బురదమయంగా మారిన గంభీరం రహదారి



అధ్వాన రహదారిపై ప్రయాణికుల ఇబ్బందులు

గతుకుల రహదారిపై ప్రయాణికుల అవస్థలు

అధ్వానంగా గంభీరం రిజర్వాయర్ రోడ్డు
చినుకు పడితే చిత్తడిగా మారుతున్న వైనం
పట్టించుకోని సంబంధిత అధికారులు

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం: గంభీరం రిజర్వాయర్‌కు వెళ్లే రహదారి పూర్తిగా గతుకులతో అధ్వానంగా మారింది. జాతీయ రహదారి నుంచి రిజర్వాయర్ వరకు 1.5 కిలోమీటర్ల పొడవైన ఈ రోడ్డు వర్షాకాలం లో బురదగా మారి నడిచేందుకు సైతం అనువుగా లేదు. రోడ్డుపై పలుచోట్ల గోతులు ఏర్పడ్డాయి. గంభీరం ఉన్నత పాఠశాలలో చదివేందుకు పరిసర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు గతుకుల రోడ్డు మీదుగానే నడవాల్సిన పరిస్థితి. వర్షాకాలం వచ్చిందంటే విద్యార్థులు బురదమయంగా ఉన్న రహదారిపై నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంకా ప్రధాన విషయమేమిటంటే గంభీరం రిజర్వాయర్ కింద జీవీఎంసీ పంపింగ్ చేస్తోంది. ఇక్కడకు రోజు ఉద్యోగులు వస్తూ పోతుంటారు. వాహనాల రాకపోకలకు రహదారి ఏమాత్రం అనువుగా లేకపోవడంతో వారంతా అవస్థలు పడుతున్నారు. పంప్‌హౌస్‌కు మెటీరియల్ తీసుకెళ్లాలంటే తిప్పలు తప్పవు. డ్యామ్ వద్దకు ఇరిగేషన్ అధికారులు వెళ్లి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రధానిని కలసిన శిష్టకరణాల ఓబీసీ సాధన కమిటీ

వినతిపత్రం అందజేసిన నాయకులు

మధురవాడ: శిష్టకరణాలను ఓబీసీ జాబితాల్లో చేర్చుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని టీడీపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి నౌపడ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీకి వినతిపత్రం అందించినట్టు రాష్ట్ర ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ సింహగిరి పట్నాయక్ తెలిపారు. గురువారం ఢిల్లీలో ఓబీసీ సాధనకమిటీ ప్రధానిని కలిసినట్టు పట్నాయక్ తెలిపారు. గతంలో ప్రధానిని కలిసి వినతిపత్రం ఇచ్చినపుడు ఈ అంశాన్ని పరిశీలించిన ఆయన సానుకూలంగా స్పందించారని ఈ విషయాన్ని మళ్లీ ప్రధానికి గుర్తుచేసామని పట్నాయక్ వివరించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్న శిష్టకరణాలను కేంద్రం ఓబీసీలో చేర్చే అంశాన్ని ప్రధాని పరిశీలిస్తామన్నారని పట్నాయక్ వివరించారు. ప్రధానికి వినతిపత్రం సమర్పించిన వారిలో ఓబీసీ రాష్ట్రసాధన సమితి ఛైర్మెన్ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, సంఘం ప్రతినిధులు డబ్బీరు శ్రీనివాసు, బలగ జయబాబు, సదాశివుని కృష్ణ తదితరులున్నారు.



ప్రధాని నరేంద్ర మోదీకి వినతిపత్రం ఇస్తున్న సత్యనారాయణ

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆనందపురం: మండలంలోని పెద్దిపాలెం, బోని 11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు పనులు చేపడుతున్న దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ ఏఈ కేవీ రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దిపాలెం పరిధిలోని బీపీవీ కళ్లాలు, పల్లిపేట, పొడుగుపాలెం, చందక, బోని, కుసులువాడ, శిర్లపాలెం తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

సింహాచలం: అత్యవసర మరమ్మతు పనులు నిర్వహిస్తుండడంతో ఈనెల 12న ఉదయం అప్పన్నపాలెం ఫీడర్, బీఆర్ పాలెం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు జోన్-3 డివిజినల్ ఇంజినీర్ రమణ మూర్తి తెలిపారు. శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బొబ్బిలివారి వీధి, సింహాద్రినగర్, బాలాజీ గార్డెన్స్, ఏపీఎస్ఈబీ ఆఫీసర్స్ కాలనీ, విరాట్‌నగర్, ప్రహ్లాదపురం, సింహాద్రి ఆస్పత్రి ఏరియా, శ్రీనివాసనగర్, బాలజీనగర్, సాయిమాధవ్ నగర్, భరత్‌నగర్, అప్పన్నపాలెం, గొల్ల నారాయణపురం, సింహపురి లేఅవుట్ కాలనీల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలు

భీమునిపట్నం: భీమిలి పొట్టిశ్రీరాములు జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో శనివారం సీహెచ్‌సీ సిబ్బంది విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొలగాని నరేంద్రకుమార్, స్కూల్ హెచ్ఎం సింహాచలం పాల్గొన్నారు.

రేపటి నుంచి సాంస్కృతిక ఉత్సవాలు

విశాఖపట్నం: స్వాతంత్ర భారతావనికి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కాఫ్) ఆధ్వర్యంలో ఐదో అంతర్రాష్ట్ర సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నామని జాతీయ ప్రధాన కార్యదర్శి టి.ఎస్.సుకుమారన్ తెలిపారు.

శాకంబరి దేవిగా దుర్గాలమ్మ



కొమ్మాది: చంద్రంపాలెం జాతరగుట్టపై దుర్గాలమ్మను శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా శాకంబరిదేవిగా అలంకరించారు. ఉదయం నుంచి అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త కృష్ణంనాయుడు, గౌరవఅధ్యక్షుడు పోతినవరం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తెలుగు కథ విస్తృతం కావాలి

- ఇతర భాషల్లోకి అనువాదాలు అవసరం
- కేంద్ర సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి కృత్తివెంటి శ్రీనివాసరావు



కథానందనం ఆవిష్కరిస్తున్న కృత్తివెంటి శ్రీనివాసరావు తదితరులు

ఎంవీపీ కాలనీ : తెలుగు కథలు కేవలం రెండు రాష్ట్రాలకే పరిమితం అవుతున్నాయని, ఆంగ్లం, హిందీతో పాటు దేశంలోని భాషల్లోకి అనువదించాల్సిన అవసరం ఉందని కేంద్ర సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి కృత్తివెంటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ సమావేశ మందిరంలో భువన్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూరు కథలతో కూడిన కథానందనం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.

అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి గుర్తింపు రావాలన్నారు. ఇతర భాషల్లోకి తెలుగుకథలు అనువదించడం ద్వారా జాతీయస్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. కథానికకు విశ్వసాహిత్యంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. పత్రికల్లో కథానికలు ప్రచురించడంతో మంచి దశ ప్రారంభమైందన్నారు.

కథానిక ప్రచారకర్త, రచయిత వేదగిరి రాంబాబు మాట్లాడుతూ రచయిత మానవతావాది కావాలన్నారు. రచయిత ఆలోచనలు, భావాలే కథల్లో దర్శనమిస్తాయన్నారు. ఏయూ వీసీ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సాహిత్యాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలకు వర్సిటీపరంగా తగిన సహకారం అందిస్తామన్నారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే సాహిత్యం నిలుస్తుందన్నారు. ప్రాచీన సాహిత్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఈడీ కేవీ రమణారావు తదితరులు ప్రసంగించారు. అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షులు కురచా నరసింహనాయుడు పుస్తక పరిచయం చేశారు. భువన్ కల్చరల్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ భువనేశ్వరరావు మాట్లాడుతూ ఒకే వేదికపై నాలుగు కార్యక్రమాలు పుస్తకావిష్కరణ, సాహిత్య గోష్ఠి, అవార్డుల బహూకరణ, సృజనస్వరం కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

ప్రతిభా పురస్కారాల ప్రధానం

మళ్ల జగన్నాథం సాహిత్య ప్రతిభా పురస్కారాలను కథా సాహిత్యంలో 2015 సంవత్సరానికి మధురాంతకం నరేంద్రకు, 2016 సంవత్సరానికి అట్టాడ అప్పలనాయుడుకు, కవిత్వంలో 2015 సంవత్సరానికి బిక్కి కృష్ణకు, 2016 సంవత్సరానికి జగద్ధాత్రికి, కార్టూనింగ్‌లో 2015 సంవత్సరానికి బీవీఎస్ ప్రసాద్‌కు, 2016 సంవత్సరానికి ఎంఎస్ రామకృష్ణలకు అందజేశారు. పలువురు రచయితలు చదివి వినిపించిన కథలను రికార్డు చేసి సృజనస్వరం పేరిట వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించడం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి కె.రామమోహనరావు తదితరులు పాల్గొన్నారు.



ఏయూవీసీ నాగేశ్వరరావు నుంచి పురస్కారాలు అందుకుంటున్న మధురాంతకం నరేంద్ర, బీవీఎస్ ప్రసాద్, ఎంఎస్ రామకృష్ణ, అట్టాడ అప్పలనాయుడు



ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

రిటైర్డ్ తహసీల్దార్‌పై సిట్‌కు ఫిర్యాదు

సబ్బవరం-రూరల్ : రిటైర్డ్ తహసీల్దార్ కాండ్రేగుల సూర్యనారాయణపై సిట్‌కు ఫిర్యాదు అందింది. ఈయన సబ్బవరం మండలంలో 2005-06లో మండల రెవెన్యూ అధికారిగా పని చేశారు. దీనిపై స్థానిక తహసీల్దార్ పైల రామారావు శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో ఆర్ఐ పని చేసిన సమయంలో సూర్యనారాయణ అమృతపురం గ్రామం సర్వే నెంబరు 394/1లో 4.24 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించి అదే గ్రామానికి చెందిన వ్యక్తికి నిరభ్యంతర సర్టిఫికెట్ (ఎన్‌వోసీ) జారీ చేశారని తెలిపారు. దీంతో అప్పటి రిజిస్ట్రార్ సదరు ప్రభుత్వ భూమిని వేరొక వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసినట్టు వెల్లడించారు. ఆ క్రయవిక్రయాలకు సంబంధించి సిట్ అధికారులుకు అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేసి నివేదిక పంపినట్టు రామారావు చెప్పారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.



రావాడ అప్పారావును విచారిస్తున్న తహసీల్దార్ భాస్కరరెడ్డి

మధురవాడలో ప్రభుత్వ భూముల పరిశీలన

నివేదిక కోరిన కలెక్టర్

కొమ్మాది : మధురవాడలోని సర్వేనంబర్ 156/ 1,2,3,6లోని ప్రభుత్వ భూములను శుక్రవారం తహసీల్దార్ భాస్కరరెడ్డి పరిశీలించారు. ఇక్కడి సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూములను వివిధ ప్రజావసరాలకు వినియోగించే నిమిత్తం సేకరణ అవకాశాలను పరిశీలించినట్టు భాస్కరరెడ్డి తెలిపారు. సర్వే నంబర్ 156, ఇతర సబ్ డివిజన్‌లలో మొత్తం 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని యానిమల్ రెస్క్యూసెంటర్‌కు రెండున్నర ఎకరాలు, మాజీ సైనికులకు ఐదు ఎకరాలు కేటాయించగా మిగిలిన ప్రభుత్వ భూమిని పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించిన నేపథ్యంలో భూములను పరిశీలించినట్టు తెలిపారు. రావాడ నూకయ్య అనే వ్యక్తికి వ్యవసాయం నిమిత్తం సుమారు 1.7 ఎకరాలకు సంబంధించి డీ పట్టా ఇచ్చారని, అయితే సాగు నిర్వహించకపోవడంతో ఆ పట్టాను రద్దు చేయగా, అతడి కుమారుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించాడని తెలిపారు. ఈ అంశాలను నివేదికలో పొందుపరిచి కలెక్టర్‌కు నివేదిక అందజేయనున్నట్టు తహసీల్దార్ చెప్పారు. ఈ క్షేత్రపర్యటనలో వీఆర్వో అప్పారావు, చైన్‌మన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠాలు బోధిస్తూ ప్రాణాలు విడిచిన లెక్చరర్

మృతుడి పొద్దుటూరు వాసి



మృతుడు ప్రసాదరావు (ఫైల్‌ఫొటో)

ఎన్ఏడీ జంక్షన్ (విశాఖపట్నం) ఆగస్టు 11 : స్థానిక శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో శుక్రవారం పాఠాలు బోధిస్తూ ఓ ఉపాధ్యాయులు మరణించారు. వివరాలిలా ఉన్నాయి.

కడప జిల్లా పొద్దుటూరు ప్రాంతానికి చెందిన బి.ప్రసాదరావు (58) కృష్ణరాయపురంలో నివసిస్తూ ఎన్ఏడీ జంక్షన్‌లోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు కెమిస్ట్రీ బోధిస్తుంటారు. శుక్రవారం ఉదయం విధులకు హాజరైన ప్రసాదరావు తరగతి గదిలో పాఠాలు బోధిస్తూ కుప్పకూలిపోయారు. కళాశాల సిబ్బంది సమీపంలోని ఆస్పత్రికి తరలించే యత్నంలో ఉండగానే ప్రాణాలు విడిచారు. లెక్చరర్ మృతితో కళాశాలలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ప్రసాదరావు మృతదేహాన్ని ఆయన స్వగ్రామానికి తరలించి అక్కడే అంత్యక్రియలు నిర్వహించనున్నారు.కాగా, ప్రసాదరావుకు భార్య, ఇంటర్ చదువుతున్న కుమారుడు ఉన్నారు.

కలెక్టరేట్‌ను ఆధునీకరిస్తాం

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

మహారాణిపేట : జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఆధునీకరించనున్నట్టు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవా రం కలెక్టరేట్‌లో సనా ట్రస్టు జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో సుమారు 20 బయో టాయ్‌లెట్లు, ఐదు వేల లీటర్ల సామర్థ్యం గల మినరల్ వాటర్ ప్లానిటేషన్‌ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేసే కార్యక్రమాలను ఇక్కడి నుండే ప్రార ంభించాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చే ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పించాలని వీటిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆధునిక కలెక్టరేట్‌గా రూపొందించేందుకు మరిన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్టు పేర్కొన్నారు. ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ, పార్కింగ్, ఖాళీ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. జీవీఎంసీ సహకారంతో ఏర్పాటు చేసిన పార్కును కూడా ప్రారంభిస్తున్నట్టు తెలిపా రు. హుద్‌హుద్ తుఫానులో తీవ్రంగా దెబ్బతిన్న కార్యాలయాన్ని ఇప్పటివరకు కొంతమేరకు మరమ్మతులు చేశామని, త్వరలోనే పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడతామన్నారు. అంతేగాకుండా సోలార్ ప్యానల్ ద్వారా కార్యాలయానికి విద్యుత్తు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వికలా ంగులు, వృద్ధులకు సహాయ పడే విధంగా త్వరలోనే లిఫ్ట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ హరినారా యణన్, జాయింట్ కలెక్టర్ సృజన, పలువురు అధికారులు, సనా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో భర్తకు రెండున్నరేళ్ల జైలు

సిరిపురం : హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడికి రెండున్నరేళ్లు జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ నగరంలోని నాలుగో అదనపు జిల్లా న్యాయమూర్తి కె.వెంకటరమణారెడ్డి శుక్రవారం తీర్పు చెప్పారు. జరిమాన చెల్లించని పక్షంలో అదనంగా నెల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో స్పష్టం చేశారు. కేసుకు సంబంధించి అదనపు పబ్లిక్ ప్రాసక్యూటర్ నమ్మి సన్యాసిరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.

పీఎంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆరిలోవకు చెందిన జంగ సత్యనారాయణ (45)తో జంగ కుమారికి 20 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. భర్త ప్రవర్తన సక్రమంగా లేకపోవడంతో కుమారి పుట్టింట్లో ఉంటుంది. ఆమె కూలి పనులు చేసుకుని జీవించేది. అయితే ఆమెకు వివాహేతర సంబంధం ఉందంటూ భర్త సత్యనారాయణ తరచూ భార్యను వేధించేవాడు. ఈ నేపథ్యంలో 2015, మార్చి 18న ఉదయం 4.45 గంటల సమయంలోని కుమారి దగ్గరకు వచ్చి కత్తితో ఆమెను హత్య చేసేందుకు యత్నించాడు. అమె అప్రమత్తంగా మెలగి గాయాలతో తప్పించుకుంది. దీనిపై పీఎంపాలెం పోలీస్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయనాయుడు కేసు నమోదు చేశారు. న్యాయస్థానంలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి జైలుశిక్ష

అక్కయ్యపాలెం : మద్యం సేవించి వాహనాలను నడిపిన ఇద్దరికి మూడు రోజులు జైలు శిక్ష, రూ.రెండొందల చొప్పున జరిమానా విధిస్తూ శుక్రవారం ఆరో ప్రత్యేక మెట్రోపాలిటన్ న్యాయమూర్తి బి.శ్రీనివాసరావు తీర్పు చెప్పినట్టు నగర పోలీస్ అదనపు ఉప కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రసాద్ గార్డెన్స్‌కు చెందిన నారాయణ కాళిదాసు (45) మద్యం తాగి మోటారు సైకిల్‌ను నడుపుతుండగా వన్‌టౌన్ ట్రాఫిక్ పోలీసులు, అక్కయ్యపాలెం ప్రాంతానికి చెందిన పీతల అప్పన్న (50) మద్యం సేవించి ఆటో నడుపుతుండగా రెండో పట్టణ ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారని చెప్పారు. వీరిరువురిని కోర్టులో హాజరపరచగా పై శిక్ష విధిస్తూ జడ్జి శ్రీనివాసరావు తీర్పు చెప్పారు. మద్యం తాగి వాహనం నడిపే వారిని వదిలేది లేదని, కఠినంగా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయా న్ని వాహనచోదకులు గుర్తించి మద్యం తాగకుం డా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలు నివా రించడంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

నేటి నుంచి సంగీత, నృత్య వార్షికోత్సవాలు

విశాఖ కల్చరల్: విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నృత్య సంగీత వార్షికోత్సవాలు జరుగుతాయి. ఈ మేరకు అకాడమీ అధ్యక్ష , కార్యదర్శులు సీఎస్ఎన్ రాజు, రాంబాబు వివరాలు తెలియజేశారు. శనివారం సాయంత్రం కళాభారతిలో జరిగే కార్యక్రమంలో ప్రముఖ నృత్యకళాకారిణి పద్మవిభూషణ్ యామిని కృష్ణమూర్తికి జీవిత సాఫల్య పురస్కారం ఇస్తామన్నారు. కార్యక్రమంలో మద్రాస్ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు ఎన్ మురళి, వరల్డ్ టీచర్స్ ట్రస్టు ఛైర్మన్ కంబంపాటి పార్వతీకుమార్ పాల్గొంటారు. కార్యక్రమంలో భాగంగా యామిని కృష్ణమూర్తి నృత్యప్రదర్శన ఉంటుంది. ఆదివారం హరిప్రియ సోదరీమణులతో గాత్ర కచేరి, సోమవారం గురువిల్ల అప్పన్నచే నాదస్వర కచేరి, మంగళవారం మంజుషా కర్మాకర్ గాత్రకచేరి, బుధవారం టిఎమ్ కృష్ణ గాత్ర కచేరి, గురువారం శంకర శాస్త్రి గాత్ర కచేరి, శుక్రవారం మీగడ రామ లింగస్వామి బృందంచే మహర్షివాల్మీకి పద్య నాటక ప్రదర్శన ఉంటాయి.

చెట్టు నరుకుతూ కిందపడి వ్యక్తి మృతి

మల్కాపురం: విద్యుత్ తీగలు తాకుతున్న చెట్టుకొమ్మలను నరుకుతుండా కిందపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. చీడికాడ మండలం ధర్మవరానికి చెందిన జగన్నాథరావు(38) మల్కాపురంలో జరుగుతున్న విద్యుత్ మరమ్మతు పనుల్లో భాగంగా చెట్టు ఎక్కి కొమ్మలు నరుకుతున్నాడు. అకస్మాత్తుగా కిందపడి మృతి చెందాడు. అయితే జగన్నాథరావు ప్రమాదవసాత్తు జారిపడ్డాడా, లేక కొమ్మునురికే సమయంలో విద్యుత్ తీగ తగలి మృతి చెందాడా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

భారీ జాతీయ పతాకంతో ర్యాలీ

కొమ్మాది : పీఎం పాలెం కారుషెడ్ జంక్షన్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు అఖిలబారత విద్యాపరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులు రెండు కిలోమీటర్ల మేర పోడవున్న జాతీయజెండాతో ర్యాలీ చేశారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ర్యాలీని ఐదో వార్డు టీడీపీ అధ్యక్షుడు పిళ్లా నర్సింగరావు, రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శి సురేంద్రమోహన్, సెన్సార్ బోర్డు సభ్యుడు రవీంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ రాంబాబు, ఏబీవీపీ సభ్యులు లోహిత్ పాత్రుడు, సాగర్ , దీపక్, అచ్చిబాబు, వెంకి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పోర్టుల ప్రైవేటీకరణ బిల్లుకు వ్యతిరేకంగా ధర్నా

డాబాగార్డెన్స్ : మేజర్‌పోర్టుల అథారిటీ బిల్లును వ్యతిరేకిస్తూ విశాఖ పోర్టులోని అన్ని కార్మిక సంఘాల వారు శుక్రవారం ధర్నా చేశారు. పోర్టు ప్రధాన కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు మాట్లాడారు. మేజర్ పోర్టులను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మేజర్‌పోర్టుల ఆథారటీ బిల్లు- 2016ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందన్నారు. ఇది చట్టంగా మారితే కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని, పెన్షన్ సహా పలు సదుపాయాలను కోల్పోతారని అన్నారు. మేజర్ పోర్టులు నిర్వహించే పనులను పీపీపీ కింద ప్రైవేట్‌కు అప్పగించడం వల్ల మేజర్ పోర్టులు తీవ్రంగా నష్టపోతాయన్నారు. కాంట్రాక్ట ప్రాతిపదికన పనులు చేయించడం వల్ల శాశ్వత ఉద్యోగాల సంఖ్య తగ్గిపోతుందన్నారు. ప్రస్తుతం ఉన్న బోర్డులో ఇద్దరు కార్మిక ప్రతినిధులకు స్థానం ఉండగా కొత్త అథారిటీ బోర్డులో దానికి ఒకటికి కుదించారన్నారు. దేశంలోని 11 మేజర్‌పోర్టుల ఆధీనంలో ఉన్న సుమారు లక్షా 20 వేల ఎకరాలు భూముల విక్రయాలకు, పోర్టుల వద్ద ఉన్న నిధులను ప్రైవేటు, విదేశీ బ్యాంకుల్లో జమ చేసేందుకు వీలుగా కొత్త చట్టంలో వీలు కల్పించారన్నారు. ఇదే జరిగితే అది కార్మికులతో పాటు దేశ ప్రయోజనాలకు నష్టం కలిగిస్తుందన్నారు. బిల్లు అధ్యయనానికి ఏర్పాటు చేసిన స్టాడింగ్ కమిటీ పలు సవరణలు సూచించినా, ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోలేదన్నారు. ఉద్యోగ భద్రత, జీతభత్యాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మేజర్‌పోర్టుల అథారిటీ బోర్డులో కార్మిక ప్రతినిధుల నియామకంలో ట్రేడ్ యూనియన్ల అభిప్రాయ సేకరణ తదితర డిమాండ్ల సాధనకై ధర్నా చేపట్టామన్నారు. ప్రభుత్వం, యాజమాన్యాలు సానుకూలంగా స్పందించకపోతే ఈ నెల 18న దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పోర్టు అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వీఎస్ పద్మనాభరాజు, వీడీఎల్‌బీ అండ్ డాక్ వర్కర్స్ యూనియన్ నాయకుడు ఎస్.పరశురాం, విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్టు వర్కర్స్ యూనియన్ నాయకుడు బీసీహెచ్ మసేన్, పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ హెచ్ఎంఎస్ నాయకుడు జి.జగన్నాథరావు, జనతా పోర్టు అండ్ యూనియన్ హెచ్ఎంఎస్ వర్కర్స్ నాయకుడు ఎన్.కనకరావు, నేషనల్ పోర్టు ట్రస్టు ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు కేపీ నాయుడు, బీఎంఎస్ నాయకుడు ఏజే సుబ్రహ్మణ్యం తదితరులు ప్రసంగించారు. పెద్ద సంఖ్యలో పోర్టు కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జంతుప్రదర్శన శాలను సందర్శించిన సెంట్రల్ జూ అథారిటీ సభ్యుడు

ఆరిలోవ : సెంట్రల్ జూ అథారిటీ సభ్యుడు డాక్టర్ బీఎన్ సింగ్ శుక్రవారం ఉదయం నగరంలోని ఇందిరా గాంధీ జంతుప్రదర్శనశాలను సందర్శించారు. తొలుత ఆయన జూలోని వైద్యశాలను సందర్శించారు. జూ లో జంతువులకు ఇస్తున్న మందుల వివరాలను జూ డాక్టర్ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. జూ వైద్యశాలలోని ప్రత్యేక మోటోలో ఉంచిన అలీవ్ బబూన్ కోతి వివరాలు సేకరించారు. జిరాఫీలు, ఇతర జంతువులను పరిశీలించారు. జంతుప్రదర్శనలో వసతులను మెరుగుపరచాలని సిబ్బందికి సూచన చేశారు. ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చే నిధులు అభివృద్ధికి ప్రణాళికలు చేయాలని చెప్పారు.



జగన్ అనుచిత వ్యాఖ్యలపై టీఎన్‌టీయూసీ ఆగ్రహం

ఉక్కుటౌన్‌షిప్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు దుర్మార్గమని, ప్రజలే జగన్‌కు బుద్ధి చెబుతారని టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు అన్నారు. ముఖ్యమంత్రిపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఉక్కు ఉద్యోగులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. చెడు మాట్లాడకు, చెడు వినకు, చెడు చూడకు అన్న రీతిలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో కరణం సత్యారావు, గుమ్మాల నర్సింగరావు, కత్తి ముత్యాలు, మహాలక్ష్మినాయుడు, వెంకటరమణ, ముత్తి అమ్మోరు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న టీఎన్‌టీయూసీ నాయకులు

జగన్ తీరు మార్చుకోవాలి..

మహారాణి పేట: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన అనుచిత వ్యాఖ్యలతో ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడి సృష్టిస్తున్నారని, ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఉత్తరాంధ్ర నాయకత్వ శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. నగరంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యవాదులందరూ జగన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నారన్నారు. ఇలాంటి వ్యక్తి ప్రతిపక్ష నేతగా ఉండడం బాధాకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి సోమవారం పోలవరం వెళుతుంటే, వైఎస్ జగన్ ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్తునారన్నారు. ఆయన హుందాగా వ్యవహరించకపోతే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. మొత్తం రాష్ట్రంలో మూడు కేంద్రాల్లో తిరుపతి, కందుకూరు, విజయనగరం ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం రెండో దఫా నిర్వహిస్తున్నామని తెలిపారు. శిక్షణా శిబిరంలో పాల్గొన్న నాయకులుకు ఉచితంగా వైద్యపరీక్షలు, యోగా, వ్యక్తిత్వ వికాసం, శిక్షణ వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తమ్మినేని మోహన్, పసుపులేటి శ్రీనివాస్, సుబాన్, భాస్కరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు

సీలేరు: సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఒక గిరిజన మహిళ ముగ్గురు ఆడ శిశువులకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు క్షేమంగా వున్నారు. జీకేవీధి మండలం దుప్పులవాడ పంచాయతీ బంధవీధి గ్రామానికి చెందిన కిల్లో రాశ్మకు శుక్రవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు సీలేరు పీహెచ్‌సీకి తరలించారు. ఉదయం ఎనిమిది గంటల సమయంలో ముగ్గురు ఆడపిల్లలను ప్రసవించింది. తన భార్యకు ఇది ఆరో కాన్పుని, అంతకుముందు ఐదుగురు పిల్లలు ఉన్నారని భర్త కిల్లో సత్తిబాబు తెలిపాడు. సీలేరు పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాసరావు తల్లి, బిడ్డలను పరీక్షించి ఆరోగ్యకరంగానే ఉన్నారని చెప్పారు.


ముగ్గురు ఆడ శిశువులతో తల్లి రాశ్మ





తెలుగు రాష్ట్రాల్లో ప్రతిభా గీతం


- డీమ్డ్ వర్సిటీగా విశేష గుర్తింపు
- 37 ఏళ్ల క్రితం కళాశాలగా ఆవిర్భావం

నేడు గీతం విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం

- ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు



ఉత్తమ బోధన, మెరుగైన ఉపాధి అవకాశాలకు బ్రాండ్‌ఇమేజ్‌గా మారిన గీతం విశ్వవిద్యాలయం ఇప్పుడు నగరంలో ప్రత్యేక గుర్తింపు పొందిన విద్యా సంస్థ. 37 ఏళ్ల క్రితం కళాశాలగా మొగ్గతొడుక్కుని డీమ్డ్ యూనివర్సిటీగా ఎదగడం వెనుక యాజమాన్యంతోపాటు సిబ్బంది అవిశ్రాంత కృషి, శ్రమదాగి ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నత విద్యకు ఇప్పుడు గీతం ఓ ఐకాన్.



ఎండాడ : విశాఖ నగరంలో గీతం విశ్వవిద్యాలయం గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు, దేశీయ వర్సిటీల్లో తనదైన గుర్తింపు ఈ వర్సిటీ సొంతం. 'ప్రపంచశ్రేణి మౌలిక సదుపాయాలు, అత్యున్నత ఫ్యాకల్టీ, విదేశీ వర్సిటీలతో అవగాహన ఒప్పందాలు, ప్రముఖ పరిశోధనా సంస్థలతో కలిసి ఉమ్మడి అధ్యయనం వంటివి తమ వర్సిటీ ప్రత్యేకతలు' అని యాజమాన్య ప్రతినిధులు చెబుతారు. జాతీయస్థాయిలో విద్యార్థులను ఆకర్షిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్న గీతం విశ్వవిద్యాలయంలో చదువుకుని ఇప్పటికే ఎందరో ప్రతిభావంతులు సమున్నత స్థానాల్లో అలరారుతున్నారు. విశాఖకు ప్రత్యేక గుర్తింపును తీసుకున్న వచ్చిన వర్సిటీ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో తన కీర్తిపతాకాన్ని ఎగుర వేస్తోంది. నేడు విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా...

వృత్తి విద్యలలో పారిశ్రామిక అవసరాలను గుర్తిస్తూ యువత ఉపాధి అవకాశాలను పెంచే విధంగా 1980 సంవత్సరంలో ఏర్పాటైన గీతం విద్యా సంస్థ నేడు దేశంలోనే అత్యంత ఉన్నత విద్యా పీఠంగా అభ్యున్నతి సాధించింది. ఏపీ, తెలంగాణా, కర్నాటక రాష్ట్రాల్లో వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో విద్యా జ్యోతులను వెలిగిస్తోంది. గీతం కళాశాలగా ఏర్పాటై వర్సిటీగా అత్యున్నత స్థానానికి ఎదిగిన గీతం విద్యాలయానికి పునాది పడింది 37 ఏళ్ల క్రితం ఆగస్టు 12 తేదీన. నేడు దేశంలోనే అగ్రశ్రేణి డీమ్డ్ విశ్వవిద్యాలయంగా కీర్తి ప్రతిష్టలను అందుకుంటోంది. జాతీయ స్థాయి విద్యా ప్రమాణాల అంచనా సంస్థ యూజీసీకి అనుబంధంగా నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) ఎ+ గ్రేడ్ విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందింది. యూజీసీ నుంచి 12బీ హోదా పొందిన ఏకైక డీమ్డ్ విశ్వవిద్యాలయంగా 160కి పైగా పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వంతో ఇండస్ట్రియల్ రీసెర్చి సెంటర్‌గా గుర్తింపు పొందింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో సహా డాక్టర్ రెడ్డీస్, లారెస్ ల్యాబ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఐబీఎం, ఎరిక్‌సన్ ఇండియా, జపాన్‌కు చెందిన ఇసాయ్ ఫార్మా వంటి 50 సంస్థలతో అవగాహన ఒప్పందం కలిగి ఉంది. పీహెచ్‌డీ ప్రధాన అర్హతగల బోధనా సిబ్బంది పర్యవేక్షణలో కోర్సుల నిర్వహణతోపాటు ప్రత్యేకించి నాలుగు ప్లేస్‌మెంట్ కేంద్రాలను నిర్వహిస్తోంది.

సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ గుర్తింపు

గీతం విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ రంగంలో నిర్వహిస్తున్న పరిశోధనలను దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం బయోటెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా గుర్తించింది. ఏపీలో ఈ రంగం పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను వర్సిటీ సీవోఈ రూపొందించాలని నిర్ణయించారు. విశ్వవిద్యాలయం కేంద్రంగా ఫిన్‌టెక్ అకాడమీని దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేశారు. దీంతో ఫిన్‌టెక్ వేలీకి అవసరమైన మాన వనరులను తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు.

గీతం ఆసత్రిర, వైద్య కళాశాల

సామాన్యులకు ఉచితంగా వైద్య సేవలను అందించడానికి గీతం విశ్వవిద్యాలయం నెలకొల్పిన గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) ఆసుపత్రి ద్వారా గడచిన మూడు సంవత్సరాలుగా నిరుపమాన సేవలను అందిస్తున్నారు. సావిత్రి ప్రసూతి పథకం, పట్టాభిషేకం సీనియర్ సిటిజన్ పథకం వంటివి వేలాది మంది ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతున్నాయి. గీతం వైద్య కళాశాల రాష్ట్రంలోనే తొలి డీమ్డ్ విశ్వవిద్యాలయ వైద్య కళాశాలగా పేరు పొందింది. దేశంలోని అన్ని రాష్ట్రాల విద్యార్థులకు గీతం విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది..

147కు పైగా కోర్సులు

గీతం విశ్వవిద్యాలయం అందించే ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, సైన్స్, లా మెడిసన్, నర్సింగ్, అంతర్జాతీయ వాణిజ్యంతో పాటు మేనేజ్‌మెంట్ నిపుణతను పెంచే విధంగా 147కు పైగా గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను గీతం విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది. దాదాపు 20 వేల మంది విద్యార్థులు 12 వందల మందికి పైగా గీతం విశ్వవిద్యాలయంలో నేడు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. బోధనతోపాటు పరిశోధనలను ప్రోత్సహించే విధంగా 150కి పైగా భారీ పరిశోధనా ప్రాజెక్టులను గీతం విశ్వవిద్యాలయం చేపట్టడం విశేషం. స్థానిక పరిశ్రమలకు కన్సల్టెన్సీ సేవలను సైతం అందిస్తూ గీతం విశ్వవిద్యాలయం తన ప్రత్యేకతను చాటుకుంటోంది. విశాఖ, హైదరాబాద్, బెంగళూరులలో ప్రశాంత వాతవరణంతో నెలకొల్పిన విశాలమైన ప్రాంగణాలలో ఇంటి వద్దే చదువుతున్నట్లు భావించే విద్యార్థులు ఉద్యోగాలు సాధించడమే కాక స్టార్టప్ కంపెనీలను సైతం ప్రారంభిస్తూ విశ్వవిద్యాలయం ఖ్యాతిని విస్తరింప చేస్తున్నారు.

జీవీఎంసీ ఆధునిక బాట

- పారిశుధ్య నిర్వహణకు అధునాతన యంత్రాలు
- రూ.14.5 లక్షలతో కొనుగోలు
- ఫాగింగ్‌కు బ్యాక్ ప్యాక్ మిస్ట్ స్ప్రేయర్లు
- రోడ్ల శుభ్రానికి మాన్యువల్ స్వీపర్లు



(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)


నగరంలో పారిశుధ్య నిర్వహణకు జీవీఎంసీ 'ఆధునిక' బాట పట్టింది. చీపుర్లతో చెత్త ఊడ్చడం, పెద్దఎత్తున పొగను విరజిమ్మే యంత్రాలతో ఫాగింగ్, భారీగా శబ్దంచేసే గడ్డి కోత యంత్రాల స్థానంలో అధునాతన యంత్రాలను వినియోగించడానికి సిద్ధమైంది. స్మార్ట్ సిటీలో పారిశుధ్య పనులు కూడా 'స్మార్ట్'గా ఉండాలని నిర్ణయించింది. కార్మికుల ఆరోగ్యానికి ఏ మాత్రం ఇబ్బందిలేకుండా సులభంగా పని పూర్తిచేసే ఆధునిక యంత్రాలను తెప్పించింది. ఇందుకోసం తొలివిడతగా పరికరాలు కొనుగోలుకు రూ.14.5 లక్షలు వెచ్చించారు. వీటిలో ఫాగింగ్ చేసే బ్యాక్ ప్యాక్ మిస్ట్ స్ప్రేయర్లు, రోడ్లు ఊడ్చే మ్యాన్యువల్ స్వీపర్లు, గడ్డి, మొక్కలు కట్‌చేసే కార్డ్‌లెస్ గ్రాస్ కట్టర్లు, బ్యాటరీ ఆపరేటెడ్ స్వీపర్లు ఉన్నాయి. రాష్ట్రంలోనే తొలిసారి జీవీఎంసీలోనే వీటిని వినియోగించడం విశేషం.

మాన్యువల్ స్వీపర్లు

రాత్రిపూట పారిశుధ్య కార్మికులు చీపుర్లతో రోడ్లు శుభ్రపరుస్తుంటారు. దీనివల్ల ధూళి రేగి గాలిలో కలిసి కార్మికులే కాకుండా, వాహన చోదకులు పీల్చాల్సి ఉంటుంది. ఈ సమస్య అధిగమించేందుకు రూ.2.5 లక్షలు వెచ్చించి 20 మ్యాన్యువల్ స్వీపర్లను కొనుగోలు చేశారు. తోపుడు బండి తోసినట్టు కార్మికులు యంత్రాన్ని తోసుకుంటూ రోడ్డుపై తిప్పితే కింద ఉన్న బ్రెష్‌లు ధూళిని పీల్చుకుంటాయి.

కార్డ్‌లెస్ గ్రాస్ కట్టర్లు

పార్కులు, మీడియన్లపై పెంచే గడ్డి, మొక్కలను కత్తిరించేందుకు పెద్ద శబ్దం వచ్చే కట్టర్ల స్థానంలో ఇకపై కార్డ్‌లెస్ గ్రాస్ కట్టర్లు వినియోగించనున్నారు. ఎక్కువసేపు వీటిని వినియోగిస్తే తీవ్రమైన పొగ వెలువడుతుంది. దీనివల్ల శబ్ధకాలుష్యంతోపాటు కార్మికుని ఆరోగ్యానికి ఇబ్బందులు తప్పవు. ఈ సమస్య పరిష్కారానికి జీవీఎంసీ రూ.7 లక్షలు వెచ్చించి ఎనిమిది కార్డ్‌లెస్ బ్రష్ కట్టర్లను కొన్నది. ఇవి ఇంకా జీవీఎంసీకి చేరాల్సి ఉంది.



బ్యాటరీ ఆపరేటెడ్ స్వీపర్లు

ప్రధాన రోడ్లను శుభ్రపరిచేందుకు వీలుగా బ్యాటరీ ఆపరేటెడ్ స్వీపర్లు రెండింటిని కొనుగోలు చేశారు. ఇవి మనుషుల ద్వారా సులభంగా ఆపరేట్ చేసుకోవచ్చు. ఎక్కడికైనా సులభంగా తరలించవచ్చు. ఒక్కోటి లక్ష రూపాయలు విలువ చేసే ఈ యంత్రాలు ఇంకా జీవీఎంసీ చేరాల్సి వుంది.



బ్యాక్ ప్యాక్ మిస్ట్ స్ప్రేయర్

దోమల నియంత్రణకు ఇప్పటి వరకు డీజిల్, కిరోసిన్‌తో పనిచేసే యంత్రాలను వినియోగిస్తున్నారు. వీటిని వీపుకు కట్టుకుని లేదా వాహనంలో తీసుకువెళ్లి ఫాగింగ్ చేస్తున్నారు. ఈ పొగను పీల్చడం వల్ల కార్మికుల ఆరోగ్యానికీ ప్రమాదమే. సమస్య గుర్తించిన జీవీఎంసీ ప్రత్యేక అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, కమిషనర్ హరినారాయణన్‌లు రూ.లక్షలు వెచ్చించి ఆధునిక బ్యాక్‌ప్యాక్ మిస్ట్ స్ప్రేయర్లు పది కొనుగోలు చేశారు. దోమల నియంత్రణకు వాడే రసాయనాలను నీటిలో కలిపి యంత్రానికి ఉన్న చిన్న ట్యాంకులో నింపుతారు. తర్వాత పంటచేలపై పిచికారీ చేసినట్లు దోమలున్న ప్రాంతంలో పిచికారీ చేస్తారు. చిన్న తుంపర్ల మాదిరిగా దూరంగా పడడం వల్ల కార్మికునిపై ఎటువంటి ప్రభావం ఉండదు.

హృదయాభిలాషి పుస్తకం



పుస్తకానికి మించిన మంచి స్నేహితుడు లేడు. మంచి పుస్తకం ఒక జీవితాన్నే మార్చివేయొచ్చు. ఒక దారి చూపించొచ్చు. మార్పునకు నాంది కావచ్చు. అందుకే 'చిరిగిన చొక్కా అయినా వేసుకో కానీ మంచి పుస్తకాన్ని కొనుక్కో' అన్నారు కందుకూరి వీరేశలింగం పంతులు. పుస్తకాలను ప్రేమించగలగాలి. పఠనా సక్తిని ప్రోదిచేసుకోగలగాలి. అప్పుడే వాటి సారాన్ని అర్థం చేసుకోగలం. కాలాన్ని సద్వినియోగం చేసుకుంటే జీవితాన్ని తీర్చిదిద్దుకునేందుకు పుస్తకానికి మించిన మార్గదర్శకుడు ఉండడు. అటువంటి పుస్తకాల నిలయం గ్రంథాలయం. ఆ గ్రంథాలయాలకు ప్రపంచ ఖ్యాతినార్జించిన వ్యక్తి ఎస్.ఆర్.రంగనాథన్.

- మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది
- పుస్తకాన్ని ప్రేమించగలిగిన వాడే నిజమైన పాఠకుడు
- పాఠకుని దేవాలయం గ్రంథాలయం
- జ్ఞానసముపార్జనకు లైబ్రరీ వేదిక
- గ్రంథాలయాలకు దశ, దిశ నిర్దేశించిన వ్యక్తి రంగనాథన్
- గ్రంథాలయ పితామహుడు ఆయన

నేడు జాతీయ గ్రంథాలయ దినోత్సవం

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

ఒక్క అక్షరం వెయ్యి మెదళ్లలో కదలిక తెస్తుంది...అదే ఒక పుస్తకం...సమాజాన్నే చైతన్యపరుస్తుంది. పుస్తక పఠనం అద్భుతమైన హాబీ. పాఠకునిది, పుస్తకానిది అవినాభావ సంబంధం. ప్రతి పుస్తకానికీ పాఠకులు ఉంటారు. ప్రతి పాఠకుని వద్ద పుస్తకాలు ఉంటాయి. అటువంటి పుస్తకాలను దేవతలుగా భావించి వాటికి ఒక ఆలయం ఉండాలని చాటిన మహనీయుడు షియాలీ రామామృత రంగనాథన్ (ఎస్.ఆర్.రంగనాథన్). గణిత శాస్త్రంలో నిష్ణాతుడైన రంగనాథన్ గ్రంథాలయాల్లో పంచసూత్రాలను సిద్ధాంతీకరించి జాతీయ ఖ్యాతి సొంతం చేసుకున్న ఘనుడు. అందుకే ఆయనను గ్రంథాలయ పితామహుడు అంటారు. ఆయన జయంతిని లైబ్రేరియన్స్ డేగా జరుపుకొంటారు. నేడు జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

పంచసూత్రాలతో పునాది

లైబ్రేరియన్‌గా రంగనాథన్ అందించిన సాంకేతిక సూత్రాలను ఇండెక్స్ థీరీ అంటారు. గ్రంథాలయాల్లో పుస్తకాలను ఓ పద్ధతిలో అమర్చి పాఠకులకు అందుబాటులో ఉండేలా చూసేందుకు రంగనాథన్ 1933లో ప్రవేశపెట్టిన కొలోన్ క్లాసిఫికేషన్ సూత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశోధక గ్రంథాలయాల్లో ఇప్పటికీ వినియోగిస్తున్నారు. పుస్తకాల అమరికకు వర్గీకరణ చాలా ముఖ్యమని ఆయన తన 'విశ్లేషణ-సంశ్లేషణ' సిద్ధాంతం ద్వారా తెలియజేశారు. ఆ తర్వాత ఆయన ప్రవేశపెట్టిన 'చైన్ ఇండెక్స్' కూడా ఎంతో ప్రాచుర్యాన్ని సాధించింది. కేటలాగ్, క్లాసిఫికేషన్ వంటి ఎన్నో సూత్రాలు ఆచరణలోకి తెచ్చారు. గ్రంథాలయాల నిర్వహణకు రంగనాథన్ ప్రవేశపెట్టిన పంచసూత్రాలకు మాత్రం విశేష ప్రాచుర్యం లభించింది. వీటికి అన్నివర్గాల ఆమోదం లభించడమేకాక గ్రంథాల వ్యవస్థ మరింత పటిష్టం అయ్యేందుకు ఎంతో దోహదపడ్డాయి. రంగనాథన్ ప్రవేశపెట్టిన పంచసూత్రాల్లో మొదటిది 'పుస్తకాల ఉపయోగం కోసం' సూత్రం అర్థవంతమైన వివరణ కలిగి ఆచరణ యోగ్యంగా ఉంటుంది. గ్రంథాలయాల్లో మార్పులు చేర్పులు చేసేందుకు ఇది ఎంతో ఉపయుక్తమైంది. రెండో సూత్రం 'పుస్తకాలు అందరి కోసం'. మూడోది 'ప్రతి పుస్తకానికి పాఠకుడు...ప్రతి పాఠకునికీ పుస్తకాలు'. నాలుగోది 'పాఠకుని కాలం సద్వినియోగపర్చడం'. ఐదోది 'గ్రంథాలయం నిరంతరం అభివృద్ధి చెందేది'. రంగనాథన్ సూత్రీకరించిన ఈ 'పంచసూత్రాలను' గ్రంథాలయ పాలకులు పంచ వేదాలుగా భావిస్తుంటారు. అయితే వీటి ఆచరణలో చూపే చిత్తశుద్ధిపైనే గ్రంథాలయాల అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

తెలుగు గ్రంథాలయ ఉద్యమ పితామహుడు 'అయ్యంకి'

తెలుగులో గ్రంథాలయ ఉద్యమానికి పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య. తెలుగులో గ్రంథాలయాల కోసం ఊరు వాడా తిరిగి ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి ఆయన. ఆయన తదనంతరం తెలుగులో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి వెలగా వెంకటప్పయ్య. ఈయన ఆధునిక పద్ధతిలో తెలుగులో తొలి గ్రంథాలయం విశాఖపట్నంలో ఏర్పాటుచేశారని పరిశోధకులు చెబుతారు. 1886లో మంతిన సూర్యనారాయణమూర్తి విశాఖలో గ్రంథాలయం స్థాపించారు. ఇతర దేశాల్లో గ్రంథాలయాల నిర్వహణపై తెలుగు ప్రజలకు తెలియని రోజుల్లో సొంత ప్రేరణతో ఏర్పాటుచేశారు. అటు తరువాత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనేక మంది చొరవ చూపడంతో గ్రంథాలయ ఉద్యమం ప్రారంభమైంది. ఈ దశలో అయ్యంకి వెంకటరమణయ్య ముందుకు రావడంతో గ్రంథాలయాల ఏర్పాటు ఉద్యమంలా సాగింది.

పౌరగ్రంథాలయ అభివృద్ధికి జీవం

ఎస్.ఆర్.రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రంలో విశదీకరించిన గ్రంథాలయ చట్టం పౌరగ్రంథాలయాల అభివృద్ధికి జీవం పోసింది. ఢిల్లీలోని పౌరగ్రంథాలయం, చెన్నైలోని కన్నెమెర గ్రంథాలయాల అభివృద్ధిలో ఆయన అందించిన సేవలు ఎనలేనివి. శిక్షణ, అధ్యయనం, పరిశోధనలు మనిషిని ఉత్తమ వనరుగా తీర్చిదిద్దుతాయి. ఇందుకు పుస్తకాలే ముఖ్యం. అంతటి ప్రాధాన్యం ఉన్న పుస్తకాలున్న భాండాగారం లైబ్రరీ దేవాలయంతో సమానం. ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థల ఆధ్వర్యంలో గ్రంథాలయాలు నడుస్తుంటాయి. జాతీయ, జిల్లా, మండల, శాఖా గ్రంథాలు ప్రభుత్వానివైతే స్థానికులు, రిజిస్టర్డ్ సంస్థలు, సామాజిక సంస్థలు, క్లబ్బులు, అసోసియేషన్లు, ఫిలాంత్రోఫిస్టులు నిర్వహించేవి ప్రభుత్వేతరమైనవి.




అద్దె భవనంలో నడుస్తున్న కేంద్ర గ్రంథాలయం

జిల్లా గ్రంథాలయ సంస్థకు గూడు కరువు

జిల్లా గ్రంథాలయ సంస్థకు సొంతభవనం లేదు. మహారాణిపేటలో సొంత భవనంలో ఏళ్లపాటు కొనసాగిన గ్రంథాలయం నేడు రెండుచోట్ల అద్దెభవనంలో నడుస్తోంది. పాలనా కార్యాలయం ద్వారకానగర్‌లో, గ్రంథాలయం సూర్యాబాగ్‌లో మెలోడీ థియేటర్ ఎదుట మేడపై ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారు. దాదాపు ఆరేళ్ల నుంచి పరాయి పంచన గ్రంథాలయ సంస్థ నడుస్తుండడంతో అక్కడకు వచ్చే పాఠకులు సంఖ్య తగ్గింది. సొంత భవనంలో ఉన్నప్పుడు రోజుకు ఆరేడు వందలమంది పాఠకులు వచ్చేవారు. విశాలమైన భవనంతోపాటు ఆరుబయట చెట్ల కింద చదువుకునేవారు. ఇప్పుడు అద్దెకొంప ఇరుకుగా ఉండడంతో 50 మంది కూర్చుంటే మిగిలిన వారు నిలబడాల్సిందే. సదుపాయాల్లేక రోజుకి రెండు మూడువందల మందికి మించి రావడం లేదు. విలువైన పుస్తకాలు పాడవుతున్నాయి. వీటిని భద్రపర్చడం సవాల్‌గా మారింది. ద్వారకానగర్ కార్యాలయానికి బోర్డులేదు. అద్దె విషయంలో ప్రతిష్ఠంభన కారణంగా ఎప్పుడు ఖాళీ చేయాల్సి వస్తుందో తెలియదు. సొంత భవనం ఖాళీ చేసిన నుంచి తిరిగి సొంత భవనంలోకి వెళ్లే వరకు మొత్తం అద్దె చెల్లించే బాధ్యత స్థలాన్ని అభివృద్ధికి తీసుకున్న ప్రత్యూష కంపెనీదే. సొంతభవనం కోసం పలువురు పోరాడు తున్నా ఫలితం శూన్యం చైర్మన్ పోస్టు కూడా మూడేళ్లుగా ఖాళీగా ఉంది.


చారిత్రక ఏయూ గ్రంథాలయం

ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని వి.ఎస్.కృష్ణ గ్రంథాలయానికి 90 వసంతాల చరిత్ర. 1926లో నాగపూర్‌కు చెందిన విద్యాదాత రావుబహుదూర్ డి.లక్ష్మీనారాయణ ఇచ్చిన 5,400 పుస్తకాలతో 1927లో ఈ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఐదు లక్షలకు పైగా పుస్తకాలు, లక్షలాది ఈ-గ్రంథాలు ఈ లైబ్రరీ సొంతం. ఇందులో వెయ్యికిపైగా సంస్కృత గ్రంథాలుండడం మరో ప్రత్యేకత. జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన మేధావులు చేతిరాత గ్రంథాలు 1300 వరకు ఉన్నాయి. గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ చేతిరాత ప్రతులు ఇక్కడ భద్రపరిచి ఉన్నాయి. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే రామాయణం, మహాభారతం, భాగవంతం తదితర ఇతిహాస గ్రంథాలతో పాటు 1500 తాళపత్ర గ్రంథాలు ఇక్కడ నిక్షిప్తమై ఉన్నాయి. నిత్యం వేలాది మంది పాఠకులు ఏయూ గ్రంథాలయాన్ని వినియోగించుకుంటుంటారు. ముఖ్యంగా సివిల్స్ వంటి ఉన్నతోద్యోగార్థులతోపాటు సాధారణ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యేవారు, పరిశోధకులకు ఈ గ్రంథాలయం మంచి వారధిగా నిలుస్తోంది.





చదువరుల కేంద్రం...పౌరగ్రంథాలయం



37 వేల మంది సభ్యులు

సీతంపేట : నగరంలో పాఠకులను విశేషంగా ఆకట్టుకునే గ్రంథాలయం ద్వారకానగర్ పౌరగ్రంథాలయం. దాదాపు 11 విభాగాలుగా ఉన్న గ్రంథాలయంలో వివిధ వర్గాలకు చెందిన 57 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. 1999లో శంకుస్థాపన చేసిన గ్రంథాలయాన్ని 2003 డిసెంబర్ 3న ప్రారంభించారు. ప్రస్తుతం గ్రంథాలయంలో 37 వేల మంది సభ్యులున్నారు. పాఠకులకు చదువుకోవడానికి వీలుగా తెలుగు విభాగం, ఇంగ్లీష్ విభాగాలను అందుబాటులో ఉంచారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రెండు విభాగాలను ఏర్పాటు చేశారు. పాఠకులు చదువుకోవడానికి వీలుగా గ్రంథాలయం చుట్టూ మొక్కలువేసి వాటికింద బెంచీలు ఏర్పాటు చేశారు. సెల్లార్‌లోనూ వందమంది వరకు చదువు కునేందుకు వీలుగా బెంచీలు ఏర్పాటు చేశారు. కంప్యూటర్ ఇంటర్నెట్ సౌకర్యంతోపాటు గాంధియన్, చిల్డ్రన్ రీడింగ్‌రూమ్, పేపర్ రీడింగ్ రూమ్, రిఫ్రెష్ రూమ్‌లను అందుబాటులో ఉంచారు. విద్యార్థులకు అవసరమైన కొత్త పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుతున్నారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలన్నీ ఈఫైల్స్‌గా మార్చుతున్నారు. పోటీపరీక్షార్థులకోసం ఉచిత ఇంటర్‌నెట్ సౌకర్యం, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు పౌర గ్రంథాలయం కమిటీ కార్యదర్శి దండు శ్రీనివాసవర్మ తెలిపారు.

సినిమా గైడ్



- **లై :** లీలామహల్, వెంకటేశ్వర, మెలోడి (మార్నింగ్ షో), కామేశ్వరి (2 ఆటలు), గోకుల్, సంగం, లక్ష్మీనరసింహా స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, శారద, శ్రీరామ, శ్రీకన్య, విమ్యాక్స్-2, ఊర్వశి (2 ఆటలు), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, వెంకటేశ్వర, కామేశ్వరి, రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), మౌర్య, నరసింహ (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, ఊర్వశి (2 ఆటలు) (కంచరపాలెం)
- **గౌతమ్‌నంద :** మెలోడి (3 ఆటలు), పరమేశ్వరి (104 ఏరియా), సత్యం (గోపాలపట్నం)
- **నక్షత్రం :** విమ్యాక్స్-3 (2 ఆటలు), శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **దర్శకుడు :** విమ్యాక్స్-3 (2 ఆటలు)

రైతు బజార్‌లో ధరలు


ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	54	గోరుచిక్కుడు	26
ఆగాకర	110	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	38	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	26
ఆనప	10	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	37
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	28	బంగాళాదుంపలు	11
బెండకాయలు	22	ఉల్లిపాయలు	30
బరబాటి	34	ఉల్లిపాయలు (దేశీవాళి)	24
బీన్స్	44	టమాటా	40
బీన్స్ పిక్కలు	55	టమాటా(హైబ్రీడ్)	36
బీట్‌రూట్	24	మునగకాయలు (కిలో)	46
వంకాయలు (తెలుపు)	24	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	26	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	24	దేవుడు చిక్కుడు	66
క్యాబేజీ	16	పచ్చబఠాని	64
క్యాబేజీ (అరకు)	17	వెల్లుల్లి	55
కాప్సికమ్	46	కాలీఫ్లవర్	32
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	40
దోసకాయలు	22	మిర్చి (తెలుపు)	36
కీరదోస	18	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	14

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	91.00	90.00
విత్ స్కిన్	127.00	150.00
స్కిన్ లెస్	150.00	160.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	348
విజయనగరం	352
శ్రీకాకుళం	352

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

వేర్వేరు ప్రాంతాల్లో 30 తులాల బంగారం చోరీ

- బాలాజీనగర్‌లో విశ్రాంత ప్రిన్సిపాల్ ఇంట్లో 15 తులాలు, రూ.25 వేలు అపహరణ
- శాంతిపురంలోని ప్రొఫెసర్ ఇంట్లో 15 తులాల బంగారం మాయం





సింహాచలం : ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం, చోరీ జరిగిన ఫ్లాట్ ఉన్న అపార్ట్‌మెంట్

సింహాచలం : మహా విశాఖ 72వ వార్డు పరిధి సింహాచలం గోశాల సమీపంలోని బాలాజీనగర్‌లోని విశ్రాంత ప్రిన్సిపాల్ ఇంట్లో గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి 15 తులాల బంగారు ఆభరణాలు, రూ.25 వేలు చోరీ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

స్థానిక సాయిబాలాజీ రెసిడెన్సీలో విశ్రాంత ప్రిన్సిపాల్ ఓజేటి కుమార్ కుటుంబ సమేతంగా నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి కుటుంబ సభ్యులు అపార్టుమెంట్‌లోని తమ ఫ్లాట్ నంబర్-3లో హాలులో నిద్రపోయారు. తెల్లవారి నిద్ర లేచి చూడగా తమ బెడ్‌రూమ్‌లోని బీరువా తెరచి ఉండడంతో అనుమానం వచ్చి చూడగా అందులోని 15 తులాల బంగారు ఆభరణాలు, రూ.25 వేలు కనిపించలేదు. ఫ్లాట్‌కు ఉన్న గ్రిల్స్‌కు తొలగించి బెడ్‌రూమ్‌లో ప్రవేశించిన దొంగలు చోరీకి పాల్పడ్డారు. బీరువాకు తాళాలు వేయకుండా వదిలేయడంతో చోరులు సులభంగా తమ పని కానిచ్చారు.

బాధితుడు కుమార్ ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి క్లూస్ టీం చేరుకుని వేలి ముద్రలు సేకరించింది. వెస్ట్ ఏసీపీ ఎల్.అర్జున్, క్రైమ్ ప్రత్యేక సీఐ సూర్యనారాయణ, గోపాలపట్నం శాంతిభద్రతల సీఐ వైకుంఠరావు, క్రైం ఎస్‌ఐ గోపి పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఏసీపీ తెలిపారు.

కబోర్డులో దాచిన 15 తులాల బంగారు అభరణాలు మాయం..

సీతంపేట : తమ ఇంటి కబోర్డులో పెట్టిన 15 తులాల బంగారు అభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని ద్వారకా పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. శాంతిపురంలో నివాసం ఉంటున్న చందన్‌కుమార్ గీతం కళాశాలలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 3న శాంతిపురంలో గల కో-ఆపరేటివ్ బ్యాంక్ లాకర్‌లో ఉంచిన బంగారు అభరణాలను చందన్‌కుమార్, ఆమె సతీమణి డాక్టర్ సురేఖ ఇంటికి తీసుకువచ్చారు. ఆ అభరణాలను ఇంటిలో చందన్‌కుమార్ తల్లి బెడ్‌రూమ్‌లోని కబోర్డులో పెట్టారు. వరలక్ష్మి వ్రతంలో బంగారు అభరణాలు ఉంచేందుకు కబోర్డులో ఉన్న ఆభరణాలు చూడగా కనిపించలేదు. లక్ష్మీ హారం, బంగారు గొలుసు, నవరత్న నెక్లెస్, చెవిదిద్దులు తదితర బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని బాధితుడు చందన్‌కుమార్ ద్వారకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ రాంబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టిప్పర్ ఢీకొని మహిళ మృతి



ఘటనా స్థలంలో మృతదేహం



పరదేశమ్మ (ఫైల్‌ఫొటో)

ఆటోనగర్ : చెట్టు కింద విశ్రాంతి తీసుకుంటున్న మహిళ పైకి టిప్పర్ దూసుకెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. జీవీఎంసీ 59వ వార్డు తోకాడ సమీపంలో శుక్రవారం జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

జీవీఎంసీ 60వ వార్డు దశమికొండ కాలనీలో వందనాల పరదేశమ్మ (55), పెద అప్పారావు దంపతులు పశువులను పెంచుతూపాల వ్యాపారం చేసుకుని జీవిస్తుంటారు. శుక్రవారం పరదేశమ్మ గేదెలను జీవీఎంసీ 59వ వార్డు తోకాడ సమీపంలో మేతకు వదిలి మలుపులో ఉన్న చెట్టు కింద విశ్రాంతి తీసుకుంది. అదే సమయంలో పరవాడ నుంచి కొండ గ్రావెల్ (మట్టి) లోడుతో తోకాడ వచ్చిన టిప్పర్ చెట్టు కింద కూర్చున్న పరదేశమ్మ పైకి దూసుకుపోయింది. దీంతో తీవ్ర లారీ చక్రాల కింద నలిగి పరదేశమ్మ ఘటనా స్థలంలోనే మృతి చెందింది. మలుపులో కూర్చున్న పరదేశమ్మను లారీ డ్రైవర్ గమనినించకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గాజువాక సీఐ ఇమ్మాన్యుయెల్ రాజు, ట్రాఫిక్ సీఐ రమణ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

వెల్లంకి వద్ద బైక్ ఢీకొని ఒకరి మృతి

ఆనందపురం : మండలంలోని వెల్లంకి జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. విజయనగరం సమీపంలో గల ఓమ్మినారాయణపురం గ్రామానికి చెందిన బూసర నారాయణరావు (60) వెల్లంకి జాతీయ రహదారికి ఆనుకుని వున్న ఓ పాఠశాలలో తాపీ పని ముగించుకుని బుధవారం సాయంత్రం ఇంటికి బయలుదేరాడు. వెల్లంకి వద్ద దాటుతుండగా ఆనందపురం నుంచి తగరపువలస వైపు వెళుతున్న మోటారు బైకు ఢీకొనడంతో నారాయణరావుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని విశాఖ కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కేసును దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ గోవిందరావు తెలిపారు.

గోస్తనీ నదిలో యువకుడి గల్లంతు

తగరపువలస : గోస్తనీ నదిలో జారిపడి ఆనందపురం ఎస్సీ కాలనీకి చెందిన సంపంగి ఈశ్వరరావు (30) శుక్రవారం సాయంత్రం గల్లంతయ్యాడు. ఇతను ఆనందపురం నుంచి శుక్రవారం ఉదయం తగరపువలస కొండపేటలో ఉంటున్న మేనమామ ఇంటికి వచ్చి సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్లిపోతా నంటూ బయలుదేరాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మధ్య కొండపేట సమీపంలో ఉన్న గోస్తనీనది వద్దకు వెళ్లి ఉండవచ్చని అభిప్రాయ పడ్డారు. ఇతను ప్రమాదవశాత్తూ జారి పడిపోయాడా? లేదా ఆత్మహత్యకు పాల్పడ్డాడా? అనే విషయం నిర్ధారణ కావాల్సి ఉంది.

ఈశ్వరరావు నదిలో మునిగిపోయిన విషయాన్ని తెలుసుకున్నఅతడి కుటుంబసభ్యులు ఆనందపురం నుంచి నది వద్దకు వచ్చి విలపించారు. భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈశ్వరరావు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే మద్యం తాగడం వల్ల తూలి పడిపోయి ఉంటాడని, నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కొట్టుకునిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

వర్షాల కారణంగా గోస్తనీనదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో మునిగిపోయిన వ్యక్తి చిట్టివలస వైపు కొట్టుకుని పోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

17న లాకప్‌డెత్‌లపై న్యాయ విచారణ

- ఆర్డీవో వెంకటేశ్వర్లు

విశాఖపట్నం, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): విశాఖ సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న తాళ్లపాలెం పంచాయతీ రాయపల్లికి చెందిన ఘంటా రాఘవులు లాకప్‌డెత్ ఆరోపణలపై ఈ నెల 17న విశాఖ ఆర్డీవో కార్యాలయంలో విచారణ నిర్వహించనున్నట్టు విశాఖ ఆర్డీవో, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ఎస్. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఏడాది మే 23న జైలు నుంచి చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలించగా 23న తెల్లవారుజామున ఉదయం 7.30 గంటలకు మరణించినట్టుగా నిర్ధారించామని పేర్కొన్నారు.

దీన్ని లాకప్ డెత్‌గా పరిగణించి విచారణ జరుపుతున్నందున ఈ నెల 17న ఉదయం 11 గంటలకు విశాఖ ఆర్డీవో కార్యాలయంలో జరిగే విచారణకు హాజరై సదరు వ్యక్తి మృతిపై తెలిసినవారు సమాధానం లిఖితపూర్వకంగా లేదా మౌఖికంగా తెలియజేయాలని ఆర్డీవో కోరారు.

అరకులోయ మండలం అమలగూడ గ్రామానికి చెందిన స్వాభి నారాయణ లాకప్ డెత్‌పై 17న విచారణ జరుపనున్నట్టు ఆర్డీవో తెలిపారు. జూలై 22న సదరు వ్యక్తి కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడని పేర్కొన్నారు. ఆయన మృతిపై వివరాలు తెలిసిన వారు ఆర్డీవో కార్యాలయానికి లిఖితపూర్వకంగా వివరాలు తెలియజేయాలని ఆర్డీవో కోరారు.

కొయ్యూరు మండలం కాకరపాడు గ్రామానికి చెందిన రొంపువలస గుడ్ల అప్పారావు జూలై 3న కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతిపై వివరాలు ఉంటే అదేరోజున హాజరై అందజేయాలని ఆర్డీవో కోరారు.

ఉద్యోగం ఇస్తామని ఆన్‌లైన్‌లో రూ.10 వేలు వసూలు

బ్యాంకు ఉద్యోగం పేరిట మోసం
కేసు నమోదు చేసిన పోలీసులు

సీతంపేట : బ్యాంకులో ఉద్యోగం ఇప్పిస్తామని ఆన్‌లైన్ ద్వారా తెలిపి తన వద్ద నుంచి డబ్బులు కాజేశారంటూ ఒక యువతి నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. అక్కయ్యపాలెంలోనిలలితనగర్‌లో నివాసం ఉంటున్న హర్ష జైన్ ఉద్యోగం కోసం సైన్ డాట్ కామ్ వెబ్‌సైట్‌లో బయోడేటా పెట్టారు. దీంతో ఆమెకు జూలై 24న కొటక్ మహీంద్రా బ్యాంక్ ప్రధాన కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి వెబ్‌సైట్‌లో ఆమె దరఖాస్తును పరిశీలించమని, ఇంటర్వ్యూ తదితరాల కోసం రూ.2,850లు తమ బ్యాంక్ ఖాతాలో వేయాలని అవతలి వ్యక్తి కోరారు. దీంతో హర్ష జైన్ ఆ మొత్తం బ్యాంక్‌లో వేశారు. మరుసటి రోజు బ్యాంక్ రీజనల్ మేనేజర్‌నంటూ నిహారిక అనే అమ్మాయి ఫోన్ చేసింది. ఫోన్‌లోనే ఇంటర్వ్యూ నిర్వహించింది. అనంతరం.. ఉద్యోగానికి ఎంపిక అయ్యారని, అయితే ప్రాసెసింగ్ కోసం మరో 7,500లు తమ ఖాతాలో వేయాలని సూచించింది.. దీంతో ఉద్యోగం కోసం హర్షజైన్ ఆ మొత్తం వేసింది.

అయితే రోజులు గడుస్తున్నా జైన్‌కు ఎటువంటి సమాచారం రాలేదు. దీంతో హర్షజైన్ తనకు వచ్చిన ఫోను నెంబర్లకు ఫోను చేయగా, స్విచ్ ఆఫ్ చేసి ఉంది. తనకు వచ్చిన ఫోన్‌కాల్స్ మోసపూరితమైనవిగా గుర్తించిన జైన్ నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

దేశాభివృద్ధికి యువతే కీలకం




(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ప్రపంచ జనాభాలో యువకుల సంఖ్య భారీగానే ఉంది. ఏ దేశాభివృద్ధికైనా యువత శక్తి సామర్థ్యాలు, పనితీరు చాలా ముఖ్యం. అందుకే దేశానికి యువతే వెన్నుముక అని చాలామంది అభివర్ణిస్తుంటారు. నేటి యువతే రేపటి భవితగా ప్రపంచం మొత్తం గుర్తిస్తోంది. యువతంలో ఉండే శక్తి అంతు లేనిది, అపారమైనది. అటువంటి శక్తిని దేశ ఉన్నతికి, అభివృద్ధికి పణంగా పెడితే ఆ దేశానికి తిరుగుండదన్నది జగమెరిగిన సత్యమే. యువత విజయాలు వ్యక్తిగతమైనవి మాత్రమే కాదు.. సామాజికమైనవి.. జాతీయ, అంతర్జాతీయమైనవి. అటువంటి యువత బాధ్యతలను గుర్తు చేసేందుకు, వారిలోని శక్తి, సామర్థ్యాలను చాటిచెప్పేందుకు గత 17ఏళ్లుగా అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలి

యువత ప్రధానంగా కొన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించినప్పుడే భవిష్యత్ గొప్పగా ఉండేందుకు అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా యుక్త వయస్సు నుంచే కష్ట పడేతత్వాన్ని అలవర్చుకోవడం వల్ల ఉన్నత స్థానానికి చేరుకునే అవకాశముంది. ముఖ్యంగా మంచి భవిష్యత్తుకు పునాది వేసుకునేందుకు ఈ వయస్సు ఎంతగానో దోహదపడుతుందనే విషయాన్ని గుర్తించుకోవాలి. సరికొత్త విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు పోటీ ప్రపంచంలో విలువలతో కూడిన, ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించాలన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. జీవితంలో డబ్బుతో పాటు బంధాలు, బాంధవ్యాలను కూడా గుర్తించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అదే సమయంలో జీవితాన్ని నాశనం చేసే మద్యం, దూమపానం, ఇతర దురలవాట్లకు దూరంగా ఉండడం ద్వారా జీవితంలో సగ భాగం ఉన్నతస్థాయికి చేరుకున్నట్టేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



ప్రత్యేక థీమ్‌తో..

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఏటా ప్రత్యేకమైన థీమ్‌తో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 'శాంతి పరిరక్షణలో యువత పాత్ర' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. మొదటిసారిగా యువజన దినోత్సవాన్ని 2000 ఆగస్టు 12న ఐక్యరాజ్యసమితి నిర్వహించింది. ప్రధానంగా యువత సమస్యలను పరిష్కరించడంతోపాటు వారిలోని శక్తి, సామర్థాలను తెలియజేసే ఉద్దేశంతో నిర్వహిస్తున్నారు. యుక్త వయసులో ఉన్నపుడు ప్రత్యేక కార్యాచరణతో పనులను చేయడం వల్ల ఉన్నత స్థానానికి చేరుకునే అవకాశముంది.

ఉన్నత లక్ష్యాలు..

ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని ఆ దిశగా తమ కృషిని ప్రారంభించాలని నిపుణులు చెబుతున్నారు. లక్ష్యం ఉన్నతంగా ఉన్నప్పుడే వ్యక్తిత్వం కూడా ఆ విధంగా ఉంటుందందటున్నారు. లక్ష్య సాధనలో ఎదురయ్యే ఆటుపోట్లు, కష్ట, నష్టాలను ధైర్యంగా ఎదుర్కొన్నపుడే విజయాలను సాధించేందుకు అవకాశముంది. అధిక శాతం మంది తమ ప్రయాణంలో ఎదురయ్యే ఇబ్బందులను తట్టుకోలేక మధ్యలోనే తమ లక్ష్యాలను వదిలేస్తుంటారు. అటువంటివారు జీవితంలో సరైన స్థానాలకు చేరుకోలేక ఇబ్బందులపడుతుంటారని, అకుంఠిత దీక్షతో కృషి చేసినవారు గొప్ప స్థానాలకు చేరి పలువురికి ఆదర్శంగా నిలిచేందుకు అవకాశం ఉంటుంది.

కష్టనష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటేనే విజయాలు సొంతమంటున్న నిపుణులు

నేడు అంతర్జాతీయ యువజన దినోత్సవం...ఏయూ గ్రౌండ్స్ నుంచి చిల్డ్రన్ థియేటర్ వరకు 2కే ర్యాలీ



యవ్వనం.. సమయం..డబ్బు..

యవ్వనం, సమయం, డబ్బు.. ఈ మూడు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో విలువైనవి. యవ్వనంలో సరైన నిర్ణయాలు తీసుకుని, వాటిని సాధనకు కష్టపడే వ్యక్తులు జీవితంలో గొప్పగా ఎదిగేందుకు అవకాశముంది. యవ్వనంలో ఉన్నప్పుడే చాలామంది సమయాన్ని వృథా చేసుకుంటూ తప్పటడుగులు వేసి వ్యసనాలకు బానిసలుతుం టారు...జీవితాలను నాశనం చేసుకుంటారు. డబ్బును కూడా ఈ వయసులోనే అధిక శాతం మంది యువత వృథాగా వెచ్చిస్తుంటారు. ఈ మూడు అంశాల్లో తప్పటడుగులు వేసి జీవితాలను నాశనం చేసుకునేవారు ఎంతోమంది ఉన్నారు. ఈ మూడు అంశాల పట్ల పరిణితితో వ్యవహరించి, పక్కా ప్రణాళికతో ముందుకుసాగితే ఉన్నత స్థానాలను అధిరోహించి పలువురికి ఆదర్శప్రాయులుగా నిలుస్తారని నిపుణులు చెబుతున్నారు.

గుర్తుంచుకునే వయస్సు

యవ్వనంలో చేసే ప్రతి పని ఎక్కువ కాలం గుర్తుంటుంది. అనేక పనులు చేసే వయస్సు, గుర్తుంచుకునే పరిణితి ఈ వయసులో వారికే అధికంగా ఉంటుంది. కాబట్టి, యువత ఈ వయస్సులో గొప్ప గొప్ప విషయాలను తెలుసుకునేందుకు సమయం కేటాయిస్తే అవన్నీ గుర్తుంటాయి. ముఖ్యంగా పుస్తకాలు చదవడం, ఆధ్యాత్మిక భావనతో వ్యవరించడం వీలైనంత వరకు కుటుంబ సభ్యులతో కలిసి ఉండడం వల్ల ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

ఇవీ కార్యక్రమాలు..

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం తొమ్మిదిన్నరకు ఏయూ గ్రౌండ్స్ నుంచి వుడా చిల్డ్రన్ థియేటర్ వరకు వందల మంది యువతతో 2కే ర్యాలీని నిర్వహిస్తున్నారు. అనంతరం చిల్డ్రన్ థియేటర్‌లో వ్యాస రచన, వక్తృత్వం పలు అంశాలపై డిబెట్, ప్యానెల్ డిస్కషన్, భావ వ్యక్తీకరణ, పోస్టర్ కాంపిటేషన్స్ ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పోటీలను నిర్వహించనున్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ పోటీలకు భారీ సంఖ్యలో యువతీ, యువకులు హాజరవుతారని అధికారులు చెబుతున్నారు. ఆయా పోటీల విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్‌లు, బహుమతులను అందించనున్నారు.

శక్తి, సామర్థ్యాలను వెలికితీసేందుకే..



యువతలోని శక్తి, సామర్థ్యాలను వెలికితీసేందుకు యువజనోత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ఎంతో మంది యువతీ, యువకులు తమలో దాగివున్న ప్రతిభను బయటకు తీసేందుకు ఉత్సుకత ప్రదర్శించే అవకాశముంది. ఏటా నిర్వహించే యువజనోత్సవాల్లో వందల మంది యువతీ, యువకులు పలు పోటీల్లో పాల్గొని తమ సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు చెప్పే మంచి మాటలు, వారి సూచనలు కూడా యువత అభివృద్ధికి, వారు ఏర్పాటు చేసుకోబోయే గొప్ప లక్ష్యాల సాధనకు ఉపయోగపడే అవకాశముంది.

-డాక్టర్ ఎ.సిరి, జిల్లా యువజన సంక్షేమాధికారి

అదే సీట్లో అవినీతి రత్నం

యథా ప్రకారం రిజిస్ట్రేషన్లు • ఆగని లంచాల వసూళ్లు.!

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

చింత చచ్చినా పులుపు చావదన్నట్టుగా మారింది జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కారాల్యయం సిబ్బంది పనితీరు. రెండు రోజుల కిందట ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి రూ.2.21 లక్షలు నగదు పట్టుకున్నా వారి పని తీరులో మార్పు రాలేదు. సబ్ రిజిస్ట్రార్లతో సహా మరో పది మందిని ఏసీబీ ఆఫీసుకు తీసుకెళ్లి విచారిస్తున్నారు. ఇంకా ఆ కేసు వివరాలు పూర్తిగా నమోదు కాకముందే ఇక్కడ కార్యాలయంలో దిగువ స్థాయి సిబ్బంది యథాప్రకారం శుక్రవారం వసూళ్లు కొనసాగించారు. ఇంకా విచిత్రం ఏమిటంటే... ఎవరి మీద ఫిర్యాదు అందితే ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారో అదే అధికారి (జాయింట్-1 రత్నకుమార్) శుక్రవారం కార్యాలయానికి వచ్చి అదే సీట్లో కూర్చుని విధులు నిర్వహించారు. ఇది చూసిన అనేక మంది ఆశ్చర్యపోయారు. ఏసీబీ అధికారులు పట్టుకున్నారు కదా? అయినా సస్పెండ్ చేయలేదేమిటి? జైలుకు పంపలేదా? మళ్లీ ఏ ముఖం పెట్టుకొని వచ్చాడు? అంటూ మాట్లాడుకోవడం కనిపించింది. శ్రావణ శుక్రవారం కావడంతో మంచి ముహూర్తమని చాలామంది వచ్చి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు వట్టి వసంతకుమార్ సాగర్‌నగర్‌లో తన స్థలాన్ని వేరొకరికి విక్రయించడంతో ఆ పనిపై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చారు. జాయింట్-1 రత్నకుమార్ ఆయన డాక్యుమెంట్‌ను రిజిష్టర్ చేసినప్పుడు పరిచయం చేసుకుని షేక్‌హ్యాండ్ ఇచ్చారు.

ఎందుకు సస్పెండ్ చేయలేదంటే..?

ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నా, ట్రాప్ చేసి పట్టుకున్నా ఆధారాలు అన్నీ వుంటాయి కాబట్టి కోర్టులో ప్రవేశపెట్టి అరెస్ట్ చేసి జైలుకు పంపుతారు. అది జరిగిన 48 గంటల్లో సదరు ఉద్యోగిని సస్పెండ్ చేస్తారు. కానీ జాయింట్-1 రత్నకుమార్ విషయంలో పక్కా ఆధారాలు లేవు. ఆయన సొరుగులో డబ్బు దొరికింది. ఆయన ఆ మొత్తం తీసుకుంటున్నపుడు పట్టుబడలేదు. అందుకని వెంటనే సస్పెండ్ చేయడానికి అవకాశం లేకుండా పోయింది. అయితే ఇలాంటి కేసుల్లో సదరు ఉద్యోగిని వెంటనే బదిలీ చేస్తారు. గతంలో ఇలా చాలామందిని చేశారు. ఇప్పుడు బదిలీలపై నిషేధం వుండడం, డిప్యూటేషన్ వేసినా సరే తమ అనుమతి అవసరమని ఉన్నతాధికారులు స్పష్టంగా ఆదేశించడంతో రత్నకుమార్ విషయాన్ని విశాఖ డీఐజీ సరోజ ఐజీ కార్యాలయానికి రాశారు. ఆయన్ను అక్కడి నుంచి బదిలీ చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అనుమతి వచ్చేంతవరకు రత్నకుమార్ విధులు నిర్వహించుకోవచ్చు. ఆ విధంగా శుక్రవారం ఆయన విధులకు హాజరయ్యారు. జాయింట్-2 బసవేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ రవిలను ఏసీబీ అధికారులు కార్యాలయానికి పిలిపించుకొని శుక్రవారం మరిన్ని వివరాలు సేకరించారు.




విధులు నిర్వర్తిస్తున్న జాయింట్1 సబ్ రిజిస్ట్రార్ రత్నకుమార్.. పక్కన రిజిస్ట్రేషన్ పని నిమిత్తం వచ్చిన మాజీ మంత్రి వట్టి వసంతకుమార్

బినామీకి మీ-సేవ కేంద్రం ఇప్పించిన రత్నం

జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్ రత్నకుమార్ తన బినామీ అయిన స్టాంపు వెండర్ సత్యనారాయణకు ఇటీవల మీ-సేవ కేంద్రం మంజూరు చేయించారు. ఇదే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణలో కిందన ఓ షాపు ఖాళీ అయితే తక్కువ అద్దెకు వచ్చేలా సూపర్ బజారు అధికారులతో మాట్లాడి, అటు రెవెన్యూ అధికారులకు మంచిగా చెప్పి, సత్యనారాయణకు మీ-సేవ కేంద్రం ఇప్పించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కిందనే వుంటేనే ఈసీలు, నకళ్లు వంటి పనులు వేగవంతంగా చేసుకుంటూ నాలుగు రాళ్లు వెనకేసుకోవచ్చునన్నది సత్యనారాయణ ఆలోచన. ఈ వారంలోనే దాన్ని ప్రారంభించాలని ఏర్పాట్లు చేసుకున్నారు. ఈలోగా ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో అది వాయిదాపడింది. ఇలాంటి వ్యవహారాలు ఇంకెన్ని వున్నాయో ఏసీబీ అధికారులు ఆరా తీస్తే బయటపడతాయి.

1976 మే 25 ఏ వారం అవుతుంది?



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరో స్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు

9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం

13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile

16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J

17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W

18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S

19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం

20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం

21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు

23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°

24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం

25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు

27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు

28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు

29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త

30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివర రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు

32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు

33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు

34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు

35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B

36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6

38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

			19) సి	26) ఎ	33) బి
1) డి	7) ఎ	13) ఎ	20) ఎ	27) బి	34) సి
2) ఎ	8) సి	14) బి	21) బి	28) డి	35) ఎ
3) సి	9) బి	15) ఎ	22) ఎ	29) సి	36) బి
4) ఎ	10) ఎ	16) సి	23) సి	30) ఎ	37) బి
5) బి	11) సి	17) బి	24) ఎ	31) బి	38) ఎ
6) సి	12) బి	18) డి	25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

వయసు: 55 ఏళ్ల మించరాదు.

అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబీ/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్‌విన్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్ల మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7

చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001

వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేటెడ్, నాన్ ఇన్విజిలేటెడ్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేటెడ్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.

రిజిస్ట్రేషన్ లింక్: http://www.time4education.com/local/articlecms/page.php?id=1030

వెబ్‌సైట్: www.time4education.com

రహదారుల నిర్మాణానికి చర్యలు

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

జోన్-6లో ఆకస్మిక పర్యటన

వేపగుంట: వేపగుంట జోన్-6 పరిధిలోని గోశాల జంక్షన్ వద్ద ఉన్న పద్మావతినగర్ కాలనీ, షిప్‌యార్డ్ కాలనీలో జీవీఎంసీ కమిషనర్ హరి నారాయణన్ శుక్రవారం పర్యటించారు. కాలనీల్లోని రహదారులను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న రహదారుల నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. 70వ వార్డు వరలక్ష్మీనగర్ వద్ద ఉన్న డంపింగ్ యార్డు నుంచి ఎప్పటికప్పుడు చెత్త తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఎంవోహెచ్ కేవీ జ్యోతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కుమార్ ప్రసాద్, ఈఈ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

నిత్యం ట్రాఫిక్ జామ్



నరవ వెళ్లే రోడ్డులో సతివానిపాలెం వద్ద తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. రోడ్డు వెడల్పు తక్కువగా ఉండడం, ట్రాఫిక్ ఎక్కువగా ఉండడం వల్ల ఇలాంటి పరిస్థితి వస్తున్నది. స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహనాలు, పాదచారులు రాకపోకలతో రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ఎదురెదురుగా వాహనాలు వచ్చే సమయంలో ఒకదాన్నొకటి తప్పించుకునేక ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. ఉదయం సాయంత్రం వేళల్లో ఇలాంటి పరిస్థితి ఉంది. రోడ్డును విస్తరించాలని జీవీఎంసీ అధికారులు పలుమార్లు విజ్ఞప్తి చేశాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

వి.వెంకటరమణ, సతివానిపాలెం

అభివృద్ధి పనుల పరిశీలన

సంతృప్తి వ్యక్తం చేసిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

పరవాడ: వాడచీపురపల్లి, గొర్లెవానిపాలెం, వెన్నెలపాలెం పంచాయతీ పరిధి గ్రామాల్లో ఇటీవల నిర్మాణం చేపట్టిన పలు అభివృద్ధి పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. వాడచీపురపల్లి పంచాయతీ పరిధి ఊటగెడ్డపాలెం, గొరుసువానిపాలెం గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నాణ్యతను పరిశీలించారు. పందివానిపాలెం పరిధిలో శ్మశానవాటిక షెడ్డ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వెన్నెలపాలెం, గొర్లెవానిపాలెంలో నిర్మించిన సీసీ రోడ్ల నాణ్యతను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీపడకుండా చేపట్టడం పట్ల క్వాలిటీ కంట్రోల్ డీఈ నగేశ్ బాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట క్వాలిటీ కంట్రోల్ జేఈ బాపునాయుడు, మండల ఇంజనీర్ సుధాకర్, సూపర్‌వైజర్ రాము తదితరులు వున్నారు.



రోడ్డు నాణ్యతను పరీక్షిస్తున్న డీఈ నగేశ్ రాజు

ప్రమాద రహితంగా స్టీల్‌ప్లాంట్

విశాఖపట్నం: ప్రమాద రహితంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని స్టీల్‌ప్లాంట్ ఈడీ(వర్క్స్) పి.కె.రథ్ అన్నారు. ఉక్కు కర్మాగారంలోని భద్రత ప్రమాణాలపై ఈ నెల 8నుంచి 11 వరకు సీనియర్, జూనియర్ లెవెల్ అధికారులకు ఉక్కు సేఫ్టీ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్మాగారంలో విధులు నిర్వహించే ఉద్యోగులు చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. కార్యక్రమంలో ఈడి (మెయింటెనెన్స్) ఓ.ఆర్.రమణి, ఉన్నతాధికారులు ఎన్.వి.కె.రాజు, విద్యాసాగర్, కృష్ణయ్య, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ సభ్యులు అశోక్ ఆనంద్ రాయ్‌చూర్, ఎస్.పి.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

రాత్రి పది దాటితే కేసులే

పెందుర్తి: రాత్రి పదిగంటలు దాటిన తర్వాత వాణిజ్య, మద్యం దుకాణాలు తెరిచి ఉంచితే కేసులు నమోదు చేస్తామని క్రైమ్ ఎస్‌ఐ జేడీ బాబు స్పష్టం చేశారు.. పెందుర్తి, వేపగుంట, సుజాతనగర్ కూడళ్లలో శుక్రవారం క్రైమ్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణదారులు, మద్యం వ్యాపారులు రాత్రి పది గంటలు తరువాత విక్రయాలు చేపడితే చర్యలు తప్పవన్నారు. నేర నియంత్రణకు, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా దుకాణదారులు పోలీసులకు సహకరించాలన్నారు. అనంతరం షాపులు పది గంటలకు మూసివేసే విధంగా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో నేర విభాగ పోలీసులు పాల్గొన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న క్రైమ్ ఎస్‌ఐ జేడీ బాబు

అప్పన్న సేవలో పొంగులేటి సుధాకర్‌రెడ్డి



ఆలయంలో సుధాకర్‌రెడ్డి

సింహాచలం: తెలంగాణ విధానమండలి ప్రతిపక్ష నేత డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోదరుడు సుధాకర్‌తో కలిసి సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ జీఎస్టీ వలన సామాన్యులు, అన్నదాతలు, చేనేత, యంత్ర, వస్త్ర వ్యాపారులు కుదేలయ్యాయన్నారు. ప్రజలంతా సుఖ,శాంతులతో జీవించేలా చూడాలని సింహాద్రినాథుని వేడుకున్నట్లు పొంగులేటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. తెలుగు వారైన వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని పొంగులేటి శుభాకాంక్షలు తెలిపారు.

రేపటి నుంచి సాంస్కృతిక ఉత్సవాలు

16 రాష్ట్రాల నుంచి కళాకారులు రాక



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఇస్కాఫ్ ప్రతినిధులు

విశాఖపట్నం: స్వాతంత్ర భారతావనికి 70 ఏళ్ల పూర్తయిన సందర్భంగా భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కాఫ్) ఆధ్వర్యంలో ఐదో అంతర్రాష్ట్ర సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నామని జాతీయ ప్రధాన కార్యదర్శి టి.ఎస్.సుకుమారన్ తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ఏఐటీయూసీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 13, 14 తేదీల్లో స్టీల్‌ప్లాంట్ స్టీల్‌క్లబ్‌లో రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాల నుంచి కళాకారులు విచ్చేసి తమ రాష్ట్రంలో ప్రఖ్యాతగాంచిన కళారూపాలను ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి ఎం.ఎ.మాధవరావు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఉత్సవాలు నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉక్కునగరం అధ్యక్షుడు జె.రామకృష్ణ, ఉపాధ్యక్షుడు జి.బోసుబాబు, పెద్దిరాజు, మిశ్రా, జి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానిని కలసిన శిష్టకరణాల ఓబీసీ సాధన కమిటీ

విశాఖపట్నం: శిష్టకరణాలను ఓబీసీ జాబితాల్లో చేర్చాలని టీడీపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి నౌపడ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఢిల్లీలో ప్రధాని మోదీని కలసి వినతిపత్రం అందించినట్లు రాష్ట్ర ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ సింహగిరి పట్నాయక్ తెలిపారు. గురువారం ఢిల్లీలో ఓబీసీ సాధన కమిటీ ప్రధానిని కలసినట్లు పట్నాయక్ తెలిపారు. గతంలో ప్రధానిని కలసి వినతిపత్రం ఇచ్చినపుడు ఈ అంశాన్ని పరిశీలించిన ఆయన సానుకూలంగా స్పందించారని ఈ విషయంపై మళ్లీ ప్రధానికి గుర్తుచేశామని పట్నాయక్ వివరించారు. ప్రధానికి వినతిపత్రం సమర్పించిన బృందంలో ఓబీసీ రాష్ట్రసాధన సమితి ఛైర్మన్ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, సంఘం ప్రతినిధులు డబ్బీరు శ్రీనివాసు(వాసు), బలగ జయబాబు,సదాశివుని కృష్ణ తదితరులున్నారు.



ప్రధానికి వినతిపత్రం అందజేస్తున్న సత్యనారాయణ

ఎన్ఎంయూ వ్యవస్థాపక దినోత్సవం

విశాఖపట్నం: నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్టీల్ సిటీ డిపోలో యూనియన్ వ్యవస్థాపక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నంద గోపాల్ మాట్లాడుతూ కార్మిక శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. తొలుత యూనియన్ వ్యవస్థాపకుడు పి.రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజనల్ కార్యదర్శి పీఎన్.రావు, జీఆర్‌ రాజు, ఎస్పీ రమణ, డీఎస్.వాసు, రెహ్మాన్, నారాయణ, దేముడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

పెందుర్తి, ఆగస్టు 11: పాపయ్యరాజుపాలెంలోని షిర్డీ సాయి ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో శుక్రవారం పీహెచ్‌సీ వైద్య, ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమం నిర్వహించారు. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు టీకాలు వేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుపూసలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పొటాష్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్లయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రదనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి 2) బి 3) ఎ 4) డి 5) బి 6) ఎ 7) డి 8) సి
9) బి 10) సి 11) సి 12) ఎ 13) సి 14) బి 15) డి 16) డి
17) ఎ 18) ఎ 19) సి 20) బి 21) ఎ 22) ఎ 23) ఎ 24) సి 25) ఎ 26) సి
27) ఎ 28) ఎ 29) బి 30) ఎ 31) ఎ 32) సి 33) డి 34) బి 35) సి 36) డి
37) సి 38) ఎ 39) బి 40) సి 41) బి 42) సి 43) బి 44) సి 45) ఎ 46) బి
47) డి 48) సి 49) ఎ 50)డి 51) సి 52) సి 53) సి 54) బి 55) బి

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

వీఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్‌సి)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్ల మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్:
http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

రోజుకు లక్ష..

... మొదటి పేజీ తరువాయి

వ్యవహారాలు. అలా కాకుండా ప్రత్యేకమైన కేసులు, అడ్డగోలు వ్యవహారాలైతే వాటి రేటు సెపరేటు. నెల రోజుల ఆదాయం ఆ ఒక్క కేసులోనే వచ్చేస్తుంది.

ఇదీ జరిగే తంతు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అటెండర్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సబ్ రిజిస్ట్రార్ వుంటారు. ఒక్కొక్కరిది ఒక్కో విధి. వాటికి ఫిక్స్‌డ్ రేట్లు వున్నాయి. ఆస్తిని కొని రిజిష్టర్ చేసుకోవాలంటే.. ముందుగా ఎవరైనా డాక్యుమెంట్ రైటర్‌ను సంప్రదిస్తారు. అక్కడ స్టాంపు పేపరు కొని అగ్రిమెంట్ రాసుకుంటారు. ఆస్తి మార్కెట్ విలువ ప్రకారం చలానా తీసి బ్యాంకులో సొమ్ము చెల్లిస్తారు. ఆ చలానా రశీదు, డాక్యుమెంట్ పేపర్లు తీసుకెళ్లి మొదట సీనియర్ అసిస్టెంట్‌కు సమర్పించాలి. ఆఫీసులో ఈ వ్యక్తే కీలకం. ఇక్కడ అభ్యంతరాలు ఎన్ని వ్యక్తమైతే సబ్ రిజిస్ట్రార్ అంత ఎక్కువ మొత్తం వసూలు చేస్తాడు. అమ్మకం ఒప్పందం, సర్వే నంబరు, ఆస్తి వివరాలు, అన్నీ చూసి సరిగ్గా వున్నాయనుకుంటే సీనియర్ అసిస్టెంట్ ఇనీషియల్ వేసి సబ్ రిజిస్ట్రార్‌కు రిఫర్ చేస్తాడు. ఇందుకోసం రూ.200 తీసుకుంటాడు. ఆ తరువాత ఆ పత్రాలను తీసుకెళ్లి జూనియర్ అసిస్టెంట్ దగ్గరకు వెళ్లాలి. ఆ వ్యక్తి కొంటున్న వారి పేర్లు, అమ్ముతున్న వారి పేర్లు, ఆధార్ నంబర్లు, హద్దులు, విస్తీర్ణం, ఈసీ తదితరాలన్నీ(చెక్ లిస్ట్) పరిశీలించి కంప్యూటర్‌లో ఆ డేటా ఫీడ్ చేస్తాడు. అక్కడ మరో రూ.200 ఇవ్వాలి. ఆ తరువాత ఆ ఫైల్ తీసుకొని సబ్ రిజిస్ట్రార్ దగ్గరకు వెళితే... ఆయన ఆస్తి విలువ, వ్యవహారం బట్టి దాని విలువలో ఒక శాతం, లేదంటే... గుత్తగా ఓ మొత్తం డాక్యుమెంట్ రైటర్‌కు చెబుతారు. అందుకు పార్టీ ఒప్పుకుంటే రిజిస్ట్రేషన్ కోసం పుస్తకంలో నంబరు వేస్తారు. ఇక్కడ రూ.20 వేల నుంచి లక్షల రూపాయల వరకు వుంటుంది. సాయంత్రం డాక్యుమెంట్ రైటర్ ఆ మొత్తం తెచ్చి ఇస్తేనే అది రిజిస్ట్రేషన్‌కు వెళుతుంది. లేదంటే.. కొర్రీలు వేసి పక్కన పెడతారు. అక్కడి నుంచి ఇరు పార్టీల ఫొటోలు తీయించుకోవాలి. ఈ వ్యవహారం అవుట్ సోర్సింగ్ వ్యక్తి చేస్తారు. అతడికి రూ.100 చెల్లించుకోవాలి. అంతా అయిన తరువాత ఇరు పార్టీల వేలిముద్రలను అటెండర్ తీసుకుంటాడు. అక్కడ రూ.200 ఇవ్వాలి. అంటే సబ్ రిజిస్ట్రార్‌కు ఇచ్చే పెద్దమొత్తం కాకుండా రూ.700 అదనంగా ఇవ్వాలి. డాక్యుమెంట్ రైటర్ పార్టీని బట్టి మొత్తం చెబుతాడు. కొత్త పార్టీ అయితే వీలైనంత ఎక్కువ లాగడానికి ప్రయత్నిస్తాడు. అందులో కొంత తను వుంచేసుకొని, మిగిలింది సబ్ రిజిస్ట్రార్‌కు ఇస్తాడు. పార్టీ అంతే ఇచ్చిందని బుకాయిస్తాడు. కొన్ని పార్టీలు ఒక శాతం లంచం ఇచ్చినా 0.5 శాతమే ఇచ్చారని సగం నొక్కేసే డాక్యుమెంట్ రైటర్లే ఎక్కువగా వున్నారు. అందుకే సబ్ రిజిస్ట్రార్లు యాంటీ రూములు ఏర్పాటు చేసుకొని డైరెక్ట్‌గా పార్టీలతోనే డీల్ మాట్లాడుకుంటున్నారు.

నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే పెద్ద సంస్థలు, వ్యాపారులు అంతా ఈ విధంగానే డీల్ మాట్లాడుకుంటారు. డాక్యుమెంట్ రైటర్‌కు పత్రాలు తయారు చేసినందుకు రూ.2వేలు-రూ.3వేలు ఇచ్చేసి సబ్ రిజిస్ట్రార్‌కు నేరుగా ఆ మొత్తం ఇచ్చేస్తారు. జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎక్కువగా ఇలాంటి వ్యవహారాలే నడుస్తున్నాయి. ఈ కార్యాలయంలో సాధారణ రోజుల్లో రోజుకు 30 డాక్యుమెంట్లు రిజిష్టర్ చేస్తారు. అంటే సిబ్బందికి అదనంగా రూ.21 వేలు లంచాలు వస్తాయి. సబ్ రిజిస్ట్రార్‌కు ఒక్కో డాక్యుమెంట్‌కు సగటున రూ.10వేలు వేసుకున్నా... రూ.3 లక్షల వరకు వస్తుంది. ఇందులో ఉన్నతాధికారులకు వాటాలు ఇస్తారు. రకరకాల ఖర్చులు వుంటాయి. నగర పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరువాత మధురవాడ కార్యాలయంలో ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. సిట్ దర్యాప్తులో వెలుగు చూస్తున్న భూ కుంభకోణాల్లో అత్యధికం ఇక్కడ జరిగినవే. ప్రభుత్వ భూముల రికార్డులను ట్యాంపరింగ్ చేసి ప్రైవేటు వ్యక్తుల పేరిట రిజిష్టర్ చేసిన కేసులే ఎక్కువ. ఈ కార్యాలయంలో పనిచేసిన సబ్ రిజిస్ట్రార్లు కూడా ఏసీబీకి చిక్కి జైలు పాలైన ఘటనలు వున్నాయి.

నంబర్ 3 పాత్ర కీలకం

సబ్ రిజిస్ట్రార్లు నమ్మకమైన ప్రైవేటు వ్యక్తులను సహాయకులుగా పెట్టుకుంటారు. వారిని 'నంబర్ 3'గా వ్యవహరిస్తారు. లంచాల రూపంలో వచ్చే సొమ్ము అంతా ఆ వ్యక్తి దగ్గరే వుంటుంది. అలాగే అటెండర్లు కూడా కీలకంగా వుంటారు. వీరు కూడా వసూళ్ల కార్యక్రమంలో పాలుపంచుకుంటారు.

చెక్ చెప్పగలరా?

పాస్‌పోర్టు కార్యాలయాల్లోను ఇలాగే లంచాల బెడద ఎక్కువగా వుండేది. వాటిని సేవా కేంద్రాలుగా మార్చేయడంతో ఎవరికీ పైసా ఇవ్వాల్సిన అవసరం లేకుండా పనులు జరుగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కూడా అలాగే సేవా కేంద్రాలుగా మార్చేయానే ఆలోచనలో ప్రభుత్వం వుంది. ఈ లంచాలతో విసిగిపోయిన ప్రజలు ఆ విధానాన్నే ఆహ్వానిస్తున్నారు. ఎవరి ప్రమేయం లేకుండా ఎంచక్కా త్వరగా పని పూర్తయిపోవడమే కావాలని కోరుకుంటున్నారు.

నమ్మకస్తులైతే డాక్యుమెంట్ రైటర్లయినా ఓకే

కొందరు సబ్ రిజిస్ట్రార్లు డాక్యుమెంట్ రైటర్లనే నమ్ముకుంటారు. వారి ద్వారా బాగా డబ్బులు, మంచి పార్టీలు వస్తాయని విశ్వాసం ఏర్పడితే వారు ఏ డాక్యుమెంట్ తీసుకొచ్చినా కొర్రీలు వేయకుండా పని పూర్తిచేసేస్తారు. జాయింట్-1 రత్నకుమార్‌కు అలాంటి వ్యక్తులు ఇద్దరు వున్నారు. వారిలో ఒకరు హనుమంతు. రూ.80వేలు లంచం డిమాండ్ చేసిన పార్టీని తీసుకు వచ్చింది ఈయనే. అలాగే షణ్ముఖరావు అనే మరో డాక్యుమెంట్ రైటర్ వున్నాడు. అతగాడు తెచ్చిన డాక్యుమెంట్లను కూడా కళ్లు మూసుకొని సంతకం చేసేస్తారు. వీరిద్దరితోపాటు స్టాంపు వెండర్ సత్యనారాయణ బినామీగా వ్యవహరిస్తున్నారు.

పర్యాటకం పరవళ్లు

... మొదటి పేజీ తరువాయి

ఒక ఏజెన్సీకి అప్పగించింది. ఇప్పటివరకు ఉత్సవాల కోసం స్థానికంగా వున్న పారిశ్రామిక, వాణిజ్య సంస్థల నుంచి వసూలుచేసే విధానానికి తెరదించారు. ప్రతి ఉత్సవానికి నిర్ణీత మొత్తం కేటాయించింది. ఏడు ఉత్సవాలకు రూ.16 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తిరుపతి తరువాత రాష్ట్రంలో పర్యాటక పరంగా ఎక్కువగా వచ్చేది విశాఖపట్నానికే. అంతర్జాతీయంగా విశాఖకు పర్యాటక బ్రాండ్ ఇమేజ్ తీసుకురావడానికి అనేక ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం, ఈవెంట్స్ నిర్వహించాలని నిర్ణయించింది. గతంలో అరకు, విశాఖ ఉత్సవ్ మాత్రమే నిర్వహించిన ప్రభుత్వం ఈ పర్యాయం ఏడు కార్యక్రమాలకు షెడ్యూల్ ఇచ్చింది. రాష్ట్రంలో నాలుగు ప్రధాన కేంద్రాలను ఎంపిక చేయగా వాటిలో విశాఖ ఒకటి. విశాఖకు సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే పర్యాటకుల తాకిడి జనవరి వరకు కొనసాగుతుంది. దీనిని పరిగణనలోకి తీసుకుని వచ్చే నెలాఖరు నుంచే ఉత్సవాలు చేపట్టనున్నారు. అయితే విశాఖ, అరకు ఉత్సవాల్లో సాంస్కృతిక ప్రదర్శనలు, స్టాళ్లు ఏర్పాటుచేసేవారు. విశాఖకు అంతర్జాతీయ బ్రాండ్ తీసుకురావాలంటే ప్రపంచంలో అనేక రకాల ఈవెంట్లు నిర్వహణ, ఆయా రంగాల్లో ప్రముఖులు పాల్గొనేలా ఉత్సవాలు నిర్వహించనున్నారు. విశాఖ ఉత్సవ్‌తోపాటు కబడ్డీ, పడవల పందాలు, బీచ్ మారథాన్, వంటల పోటీలు, ఫ్యాషన్.. ఇలా ప్రతి ఉత్సవ్ పర్యాటకులకు మెప్పించేలా వుంటుందని పర్యాటక అధికారులు అంచనా వేస్తున్నారు. బీచ్‌లో మారథాన్ పోటీలను 64 టీవీలు ప్రత్యక్ష ప్రసారం చేసేలా ఈ ఉత్సవ్‌ను రూపొందించారు. ఒకసారి ఇటువంటి ఉత్సవాలకు విశాఖ వేదికగా ఖరారుచేసి నిర్వహిస్తే భవిష్యత్‌లో అంతర్జాతీయంగా పేరున్న కళాకారులు, క్రీడాకారులు, ఆయా రంగాల్లో నిపుణులు వస్తారని పర్యాటక శాఖ ఈడీ శ్రీరాములునాయుడు అన్నారు.

16 నుంచి ఫ్యాన్సీ నంబర్ల కేటాయింపు

... మొదటి పేజీ తరువాయి

రూపాయల ఆదాయం ప్రభుత్వం కోల్పోతున్నది. అలాగే టీఆర్ నంబర్ తీసుకుని నచ్చిన లక్కీ, ఫ్యాన్సీ నంబర్ల కోసం ఎదురుచూస్తున్న వాహనదారులకు గత ఏడాదిన్నర కాలంగా నిరాశే మిగులుతోంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఒక సీరీస్‌లోని ఫ్యాన్సీ నంబర్లను బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు అందుబాటులోకి తెస్తున్నారు. వీటిని కూడా ఆఫ్‌లైన్‌లో వాహనచోదకులు దక్కించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఇప్పటివరకు ఫ్యాన్సీ నంబర్ల కోసం ఏ విధమైన ప్రక్రియను అవలంబిస్తున్నారో.. అదే విధంగా కొత్త సీరీస్ నంబర్లను పొందవచ్చని డీటీసీ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రధాన కార్యాలయంలో ఏపీ 31 డీఎఫ్, గాజువాకలో ఏపీ 31 డీహెచ్, అనకాపల్లిలో ఏపీ 31 డీజీ సీరీస్‌లలో ఫ్యాన్సీ నంబర్లను తాజాగా అందుబాటులోకి తెస్తున్నారు. ఆయా సీరీస్‌లో మిగిలి వున్న ప్రీమియం నంబర్లను ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చారు. మిగిలిన సీరీస్‌లను త్వరలో అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఒక సీరీస్‌లో మిగిలిన 66 ప్రీమియం నంబర్లను విభాగాలుగా విడదీసి ఒక్కో రోజు కొన్ని నంబర్లు చొప్పున వేలం వేయనున్నారు.

16వ తేదీ..

0001, 0099, 0333, 0555, 0123, 0222, 0369, 0003, 0006, 0007, 0111, 0234, 0306, 0405, 0789

17వ తేదీ..

0009, 0444, 0666, 0777, 0888, 0567, 0786, 0818, 0909, 1188, 1234, 1314, 1818, 1899, 2277, 2772

18వ తేదీ..

0999, 1111, 2222, 3333, 4444, 1116, 3366, 2345, 2727, 2799, 3636, 3699, 4545, 4554, 4567,

19వ తేదీ...

9999, 5555, 6666, 7777, 8888, 3456, 4455, 4599, 5678, 6336, 6633, 6789, 7227, 7722, 8118, 8811, 9009, 9099

ఆయా నంబర్లను ముందు రోజు వాహనం కొనుగోలు చేసిన వారు కూడా సొంతం చేసుకోవచ్చు. డీలర్ వద్ద టీఆర్ నంబర్ తీసుకుని, మరుసటి రోజు నేరుగా ఆర్టీఏ కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనవచ్చు. అవసరమైన డీడీ, పత్రాలతో కార్యాలయంలో సంప్రదించాలని డీటీసీ కోరారు. ఈ నంబర్ల ద్వారా భారీగా ఆదాయం సమకూరుతుందని అధికారులు భావిస్తున్నారు.

సిటీ డైరీ

- ఉదయం 9:45 నిమిషాలకు ఇండియన్ సైక్రియాస్టిక్ సొసైటీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో సదస్సు
- ఉదయం పది గంటలకు జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటీ సమావేశం
- ఉదయం పదిగంటలకు డాబాగార్డెన్స్ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఫించన్‌దారుల సమావేశం
- మధ్యాహ్నం మూడు గంటలకు గీతం విశ్వవిద్యాలయంలో గీతం వ్యవస్థాపక దినోత్సవం
- సాయంత్రం ఆరు గంటలకు కళాభారతిలో జాతీయస్థాయి సంగీత నృత్య ప్రదర్శన

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !

WORLD elephant DAY
August 12th

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.


టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!!




ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపుమ ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు

1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
7386125891 ikm.krishnamurty@gmail.com

• డివైడర్ స్థలంలో గ్రీనరీ ఏర్పాటు చేయాలి

జీవీఎంసీ ఒకటో వార్డు పరిధి శ్రీకాంత్‌నగర్ మెయిన్ రోడ్డు డివైడర్ స్థలంలో గ్రీనరీ ఏర్పాటు చేయాలి. శ్రీకాంత్‌నగర్ మెయిన్ రోడ్డులో దాదాపు కిలోమీటర్ పొడవున డివైడర్ ఉంది. ఈ స్థలంలో కొన్నిచోట్ల పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు ఉండగా, మిగిలిన ప్రాంతం ఖాళీగా ఉంది. మరికొన్నిచోట్ల మట్టిదిబ్బలే ఉన్నాయి. ఈ డివైడర్‌లో కార్పెట్‌గ్రాస్, మొక్కలు వేయాలని గతంలో జీవీఎంసీ అధికారులు ప్రతిపాదనలు చేశారు. కానీ ఇంతవరకు కార్యరూపంలోకి రాలేదు. విశాలమైన ఈ డివైడర్‌లో గ్రీనరీ ఏర్పాటు చేసి దీనికి ఇనుప కంచె వేయాలని జీవీఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

- బి.సత్యనారాయణ, శ్రీకాంత్‌నగర్

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

• ఫుట్‌పాత్‌లు ఆక్రమించి బడ్డీల ఏర్పాటు


ఫుట్‌పాత్‌లపై ఏర్పాటుచేసిన బడ్డీలు

జీవీఎంసీ 15వ వార్డు పరిధి రామాటాకీస్ డౌన్ శ్రీనగర్ గెడ్డ మీద ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌ను వ్యాపారులు ఆక్రమించారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి దీనిమీద సిమెంట్ పలకలు ఏర్పాటు చేసి పాదచారులు రాక పోకలకు అనువుగా దీన్ని తీర్చిదిద్దారు. అయితే కొందరు వ్యాపారులు బడ్డీలు, షాపులు...ఇలా ఎవరి అవసరం మేరకు వారు ఏర్పాటుచేసుకుని వినియోగించుకుంటున్నారు. దీంతో పాదచారులు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. జీవీఎంసీ వారు ఫుట్‌పాత్‌లు ఆధునీకరించింది వ్యాపారుల కోసమా? పాదచారుల కోసమా? అన్నది తెలియడం లేదు. గ్రేటర్ అధికారులు తక్షణం చర్యలు తీసుకుని ఆక్రమణలు తొలగించాలని కోరుతున్నాం.

- డాక్టర్ కృష్ణచైతన్య, శ్రీనగర్

‘సమత, గాయత్రి’ల్లో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే




సమతా ఫ్రెషర్స్ డేలో విద్యార్థుల నృత్య సందడి, కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ విజయారవీంద్ర

ఎంవీపీ కాలనీ: సమతా కళాశాల, గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాలల్లో ఫ్రెషర్స్ డేలో భాగంగా శుక్రవారం పలు కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. ఎంవీపీలోని సమత కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయారవీంద్ర మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న గ్రంథాలయం, ల్యాబ్, కంప్యూటర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మురళీకృష్ణ, ఎన్.కె.వి.కిరణ్మయి, ఎ.వి.కోటేశ్వరరావు, కె.దేవిక పాల్గొన్నారు. గాయత్రి విద్యా పరిషత్‌లో సైన్స్

డ్యాన్స్‌లతో సందడి చేసిన విద్యార్థులు

విద్యార్థుల ఉత్సవానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాలల ప్రిన్సిపాల్ డి.ఈ.బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణం, రోదసి, విజ్ఞానం, మంగళయాన్ తదితర ప్రయోగాల చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో ఆచార్య డి.దక్షిణామూర్తి, ఆచార్య సూర్యనారాయణ రాజు, వి.వెంకటేశ్వరరావు, యు.వి.ఎస్.శాస్త్రి, వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.


గాయత్రి విద్యార్థినుల సాంస్కృతిక సందడి



డి.ఈ.బాబును సత్కరిస్తున్న దక్షిణామూర్తి తదితరులు

బీసీలకు సక్రమంగా రుణాలు అందడం లేదు


మాట్లాడుతున్న కోరాడ అప్పారావు

రామ్‌నగర్: రుణాల మంజూరుకు బీసీ కమిషన్ నిధులు ఇస్తున్నా అర్హులైన బీసీలకు సక్రమంగా అందడం లేదని భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కోరాడ అప్పారావు అన్నారు. దసపల్లా హిల్స్ పార్టీ కార్యాలయంలో 72 వార్డుల ఓబీసీ మోర్చా అధ్యక్షులు, నాయకులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న బీసీ కమిషన్ నిధులు అర్హులకు చేరడం లేదని, ఓబీసీలు బ్యాంకులు చుట్టూ తిరుగుతున్నా ఫలితం దక్కడం లేదన్నారు. ఈ అంశంపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నామన్నారు. పార్టీ అంశాలను మాట్లాడుతూ వార్డు కమిటీలను బలోపేతం చేయడం ద్వారా ప్రజల్లో పట్టు సాధించాలని సూచించారు. ఈనెల 13వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని చాటేందుకు వెయ్యి మంది పార్టీ నాయకులు, కార్యకర్తలతో తమ కార్యాలయం నుంచి జీవీఎంసీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆగస్టు 15న జరిగే పార్టీ కార్యక్రమాల్లో కచ్చితంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జనరల్ సెక్రటరీ రోణంకి విజయచందర్, ఉరుకూటి అప్పారావు, అప్పలకొండయాదవ్, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిల్మ్ సెన్సార్ బోర్డును సంస్కరించాలి


ప్రకాశరావును అభినందిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రశేఖర్

మద్దిలపాలెం: ఫిల్మ్ సెన్సార్ బోర్డును సంస్కరించాల్సిన అవసరం ఉందని కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడు నరవ ప్రకాశరావు అన్నారు. బోర్డు సభ్యునిగా నియమితులైన ఆయనను శుక్రవారం మద్దిలపాలెంలోని డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సృజన ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రకాశరావు మాట్లాడుతూ ఉత్తమ సినిమాలు వచ్చేవిధంగా కృషిచేస్తామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సందేశాత్మక సినిమాలు రావడం లేదన్నారు. నేటి సినిమాలు యువతపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో సృజన ఫిల్మ్ సొసైటీ సమన్వయకర్త వి.కన్నంనాయుడు, స్టాఫ్‌క్లబ్ కార్యదర్శి పి.ఉమామహేశ్వరరావు, స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

సీతమ్మధార : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, కాపు కార్పొరేషన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణ సౌకర్యాన్ని ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ జీవీవీఎస్ మూర్తి అన్నారు. నక్కవానిపాలెంలోని వివేకానంద కల్యాణ మండపంలో ఆయా కార్పొరేషన్ల ద్వారా కల్పించే రుణాల మంజూరుకు సంబంధించి రుణమేళాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మూర్తి మాట్లాడుతూ రుణాలు పొందిన వారు తాము ఏర్పాటు చేసుకున్న వ్యాపారాలను ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారి దరఖాస్తులను పలు బ్యాంక్‌లకు పంపించడం జరిగిందన్నారు. జోనల్ కమిషనర్-2 నలన్నయ మాట్లాడుతూ జోన్-2 పరిధిలో 7 నుంచి 18 వార్డుల ప్రజలకు మేళాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రుణాల కోసం 1257 దరఖాస్తులు వచ్చాయని వీటిలో 260 ఎంపిక చేసినట్టు తెలిపారు. మేళాలో ఎస్‌బీఐ తప్ప మిగిలిన బ్యాంకులు పాల్గొన్నాయన్నారు.

తులనాత్మక అధ్యయనంతో సాహిత్య ప్రక్రియలపై అవగాహన



పరిశోధకురాలు డాక్టర్ శాంతిని సత్కరిస్తున్న వీసీ తదితరులు

ఎంవీపీ కాలనీ: తులనాత్మక అధ్యయనాల ద్వారా విభిన్న సాహిత్య ప్రక్రియలను, సంస్కృతులను కూలంకుషంగా అర్థం చేసుకోవచ్చని కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు అన్నారు. విశాఖ హిందీ పరిషత్ ఆధ్వర్యంలో ఏయూ హిందీ విభాగంలో ఏర్పాటు చేసిన సాహిత్య పరిశీలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వివిధ సాహిత్య ప్రక్రిల్లోని తేడా లను అర్థం చేసుకునేందుకు ఇదే మార్గమని చెప్పారు. ఏయూ వీసీ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్సిటీలలో స్వదేశీ భాషలతో పాటు విదేశీ భాషల అధ్యయనానికి ఎంతో ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పరిశోధకురాలు డాక్టర్ కె.శాంతిని ఘనంగా సత్కరించారు. కస్టమ్స్ కమిషనర్ డాక్టర్ అస్లామ్ హసన్ రచించిన 'ఒట్టి కలలు' పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.ఇర్ఫాత్, ఆచార్య రాజేంద్రప్రసాద్, కృష్ణవీర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో ఎమ్మెల్సీ పొంగులేటి పూజలు

సింహాచలం: తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోడదాసు సుధాకర్‌తో కలిసి సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ జీఎస్టీ వలన సామాన్యులు, అన్నదాతలు, చేనేత, యంత్ర, వస్త్ర వ్యాపా రులు కుదేలయ్యాయన్నారు. ప్రజలంతా సుఖ,శాంతులతో జీవించేలా చూడాలని సింహాద్రినాథుని వేడుకున్నట్టు పొంగులేటి సుధాకర్‌రెడ్డి తెలిపారు.



దొండపర్తి జంక్షన్‌లో ట్రాఫిక్ టెన్షన్

పనిచేయని సిగ్నల్‌లైట్లు

ఇష్టానుసారంగా ప్రయాణిస్తున్న వాహనచోదకులు

స్థానికులు ఇబ్బందులు

విశాఖపట్నం,ఆగస్టు 10: దొండపర్తి జంక్షన్‌లో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉంది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆ రహదారి వైపు వెళ్లాలంటేనే ప్రతి ఒక్కరూ హడలిపోతున్నారు. ఎటువైపు నుంచి ఏ వాహనం వచ్చి ఢీకొడుతుందోనని భయపడుతున్నారు. ఈ జంక్షన్‌లో ఉన్న సిగ్నల్ లైట్లు ఒక్కరోజు వెలిగితే మరో రోజు వెలగడం లేదు. ట్రాఫిక్ కానిస్టేబుల్ పరిస్థితి కూడా అలాగే ఉంది. దీని వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు వాహనచోదకులు చెబుతున్నారు. రెండు రోజుల నుంచి ఉదయం సిగ్నల్ లైట్లు వెలుగుతున్నాయని, సాయంత్రం సమయంలో వెలగడం లేదని వాహనచోదకులు పేర్కొంటున్నారు. దీని వలన తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్నారు. రాత్రి సమయంలో ఎటువైపు వెళ్లాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ జంక్షన్ రద్దీగా ఉంటోంది. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుంచి వాహనచోదకులు, పాదచారులు ఈ జంక్షన్ మీదుగానే వెళ్తారు. కొంత మంది ఆకతాయిలు వాహనాలను ఇష్టానుసారంగా మలుపులు తిప్పుతూ ఎదుటి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారు అటుగా వస్తున్న వాహనాలను ఢీకొడతారేమోనని పాదచారులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెలగని సిగ్నల్ లైట్లకు మరమ్మతులు చేసి ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రతి రోజు ఇక్కడ ఉండేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



వెలగని సిగ్నల్స్ లైట్లు


అడ్డదిడ్డంగా వస్తున్న వాహన చోదకులు

ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్నారు.



ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వివిధ ప్రాంతాల నుంచి ఎంతో మంది ఈ జంక్షన్ మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారు. సిగ్నల్ లైట్లు ఉన్నా సరే వినియోగంలో లేవు. దీంతో పలువురు వాహనదారులు వాహనాలను అడ్డదిడ్డంగా ఇష్టానుసారంగా నడుపుతున్నారు. దీని వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

ఎం. వెంకట సత్యనారాయణ, దొండపర్తి

సిగ్నల్స్ వెలగకపోవడంతో ఇబ్బందులు (ఏపీరాజు1సి)



ఈ జంక్షన్‌లో సిగ్నల్స్ లైట్లు వెలగకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. వాహనచోదకులు ఇష్టానుసారంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రతిరోజూ ఈ జంక్షన్ మీదుగానే రాకపోకలు సాగిస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిగ్నల్ లైట్లు వెలిగేలా చర్యలు చేపట్టాలి.

ముక్కి రామకృష్ణ, రైల్వేన్యూకాలనీ


ముస్లింల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

ముస్లింల సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

పూర్ణామార్కెట్: ముస్లింల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముస్లిం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. 23వ వార్డు చెంగళరావుపేట మసీదు వద్ద శుక్రవారం ఆయన ముస్లిం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాదరార్‌కు వచ్చిన ముస్లింల నుంచి ఎమ్మెల్యే వినతులను స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ముస్లింలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను ఆయన వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా 23 వార్డుకు చెందిన నసీమా బేగం కుమార్తె వివాహానికి ఐదు బస్తాల బియ్యంతోపాటు కొంత నగదును ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎంఈవోల బాధ్యత కీలకం

- ఎస్ఎస్ఏ ఏఎంవో మూర్తి

కంచరపాలెం : సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు కింద చేపడుతున్న కార్యక్రమాల పరిశీలన, ముందుకు నడిపించడంలో మండల విద్యాశాఖాధికారులు బాధ్యత కీలకమని అకడమిక్ మానటరింగ్ అధికారి పీఎస్ఎన్ మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలో గల మండలవిద్యాశాఖాధికారుల సమావేశాన్ని డాబాగార్డెన్స్‌లో గల ఆర్‌బీఎం యూపీ స్కూలులో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఎంవో మూర్తి మాట్లాడుతూ స్కూలు కాంప్లెక్స్ రీఆర్గనైజేషన్,ఏపీజీఈఆర్ సర్వే, ఎస్ఎస్ఏ నిధులు, నేషనల్ అచీవ్‌మెంట్స్ సర్వే, రెమీడియల్ టీచింగ్ ప్రోగ్రామ్, శాల సిద్ధి, బడి రుణం తీర్చుకుందాం తదితర కార్యక్రమాలపై వివరణ కోరారు. ఈ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధను కనబరిచి సంబంధిత రిపోర్టును ఎప్పటికప్పుడు సర్వశిక్షా అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారికి అందజేయాలని కోరారు. ఏపీ జీఈఆర్ సర్వేను విధిగా పూర్తి చేసే విధంగా సంబంధిత సిబ్బందికి సూచలను చేయాలని సూచించారు. అసిస్టెంట్ మానటరింగ్ అధికారి డాక్టర్ జి.లక్ష్మి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భువనేశ్వరి దేవికి రామఫలం పత్రితో ఆదివాసం



జగదాంబ సెంటర్: యాతపాలెంలో కొలువుదీరిన భువనేశ్వరి దేవికి ఈ నెల 29న రామఫలం పత్రితో ఆదివాసం నిర్వహించనున్నట్టు భువనేశ్వరి సంస్థాన్ ట్రస్ట్ ప్రతినిధి ఓంకార రుషి చెప్పారు. ఓ హోటల్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 84వ ఆదివాస మహోత్సవం సందర్భంగా అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించి పసుపు, కుంకుమ, రామఫల పత్రితో ఆదివాస మహోత్సవం నిర్వహిస్తామన్నారు. ఇందులో పాల్గొనదలచిన భక్తులు పంచామృతాలు, పసుపు, కుంకుమ, చీర, గాజులు తెచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

వన్‌టౌన్: పూర్ణామార్కెట్ వద్ద ఉన్న దుర్గాలమ్మ దేవస్థానంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో శ్రావణ మాస ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు. ఈసందర్భంగా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.


మహాలక్ష్మీదేవి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మహాలక్ష్మీ ఆలయంలో అన్నదానం:

లక్ష్మీటాకీస్ జంక్షన్ వద్ద ఉన్న మహాలక్ష్మీదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మహా అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని దక్షిణ నియోకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రారంభించారు. భక్తులకు ఎటువటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్ల చేసింది.

ఆదిశక్తి నాగదేవి ఆలయంలో:

వన్‌టౌన్‌లోని ఆదిశక్తి నాగదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురష్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లుచేసింది.

భవానీ శంకర ఆలయంలో లక్ష్మీదేవి పూజలు

అల్లిపురం: అల్లిపురం డీబీకే కాలనీ భవానీ శంకర ఆలయంలోని లక్ష్మీదేవికి శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమార్చనలు జరిపారు. వైర్లెస్ కాలనీ శ్రీకోదండరామాలయం, బౌడరా రోడ్డు రామలింగేశ్వర ఆలయం, అల్లిపురం వేంకటేశ్వర మెట్ట వద్దనున్న వేంకటేశ్వర ఆలయం, రైల్వే రిజర్వేషన్ కార్యాలయ సమీపాన ఉన్న కనక దుర్గ ఆలయాల్లోని అమ్మవార్లకు శుక్రవారం కుంకుమార్చనలు చేశారు.


భక్తుల కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

ఎర్నిమాంబ అమ్మవారి హుండీ లెక్కింపు

జ్ఞానాపురం: దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి ఆలయం హుండీని శుక్రవారం భక్తుల సమక్షంలో లెక్కించారు. అమ్మవారికి హుండీ కానుకల రూపేణ 5లక్షల 36వేల 523రూపాయలు ఆదాయం లభించింది. దీనిని ఆలయ అభివృద్ధికి వినియోగించనున్నట్టు ఈవో కీర్తి శ్రీనివాసరావు తెలిపారు.

ఆలయ ఆవరణలోని నిరుపయెగంగా ఉన్న ఇనుప తుక్కుకు వేలాం పాట నిర్వహించారు. దీని ద్వారా మరో 15 వేల రూపాయలు ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎ.జగన్నాథరావు, శ్రీహరి సేవాసత్సంగ అధ్యక్షుడు ఉమమహేశ్వరరావు, ప్రతినిధులు, ఎర్నిమాంబ అమ్మవారి సంక్షేమ సంఘ ప్రధాన కార్మదర్శి గవర రమణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

• జీవీఎంసీ ఏడీసీ మూర్తి

సీతమ్మధార : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, కాపు కార్పొరేషన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణ సౌకర్యాన్ని ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ జీవీవీఎస్ మూర్తి అన్నారు. నక్కవానిపాలెంలోని వివేకానంద కల్యాణమండపంలో ఆయా కార్పొరేషన్ల ద్వారా కల్పించే రుణాల మంజూరుకు సంబంధించి రుణమేళాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మూర్తి మాట్లాడుతూ రుణాలు పొందిన వారు తాము ఏర్పాటు చేసుకున్న వ్యాపారాలను సక్రమంగా నిర్వహించి సకాలంలో బ్యాంకులకు తీర్చివేయాలన్నారు.

పేద ప్రజల స్వయం ఉపాధితో అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం రాయితీతో కూడిన రుణాలను అంది స్తున్నద


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీసీ మూర్తి

న్నారు. ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పలు బ్యాంక్‌లకు పంపించడం జరిగిందన్నారు. జోనల్ కమిషనర్-2 నలన్నయ మాట్లాడుతూ జోన్-2 పరిధిలో 7 నుంచి 18 వార్డుల ప్రజలకు మేళాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రుణాల కోసం 1257 దరఖాస్తులు వచ్చాయని వీటిలో 260 ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ రుణమేళాలో ఎస్‌బీఐ తప్ప మిగిలిన బ్యాంకులు పాల్గొన్నాయన్నారు. ఎస్‌బీఐ బ్యాంక్ అధికారులతో మాట్లాడి త్వరలో ఆ బ్యాంక్‌లో కూడా రుణాలనుకల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏపీడీఓ మాస్తాన్‌బీ, సీతమ్మధార ఆంధ్రాబ్యాంక్ చీఫ్ మేనేజర్ జయరాజ్, క్యాషియర్ వసంత్, మైనారిటీ కమిటీ సభ్యులు మహ్మద్ గౌష్, కమలకుమార్, టీడీపీ నాయకుడు గొంప ధర్మారావు, బీజేపీ నాయకులు బార్నాన సంజీవరావు, రుక్కుబాయి, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు నుంచి ఫోన్ అంటూ..
రూ.50 వేలు అపహరణ

సీతంపేట : తన బ్యాంకు ఖాతానుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఆన్‌లైన్‌లో రూ.50 వేలు డ్రా చేశారంటూ ద్వారకా పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.

సీతంపేటలోని గొల్లవీధికి చెందిన మహ్మద్ సాదత్‌కు శాంతిపురంలో ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఖాతా ఉంది. ఈ నెల 10న బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామంటూ ఓ వ్యక్తి ఫోన్ చేసి తన బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింకు కాలేదని, ఆధార్ లింక్ కాకపోతే బ్యాంక్ ఖాతా, లావాదేవీలను నిలిపివేస్తామని తెలిపాడు. దీంతో సాదత్ తన ఆధార్ కార్డు వివరాలతో పాటు ఓటీసీ నెంబర్ మొదలగు వివరాలు తెలిపారు. దీంతో దఫదఫాలుగా అయిదుసార్లు మొత్తం రూ.50 వేలును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. దీంతో తాను మోసపోయానంటూ బాధితుడు సాదక్ ద్వారకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఐ రాంబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో రూ.9999 అపహరణ

తాటిచెట్లపాలెం : బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని చెప్పి గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేయడంతో వివరాలు తెలియ జేయడంతో తన ఖాతా నుంచి రూ.9999 డ్రా అయిందని మహిళ ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుజ్జిరాజుపాలేనికి చెందిన చంద్రవతికి వారం రోజుల క్రితం ఎస్‌బీఐ మేనేజర్‌ను మాట్లాడుతున్నానంటూ ఓ వ్యక్తి ఫోన్‌లో మాట్లాడాడు. ఆ మాటలను నమ్మిన చంద్రవతి తన బ్యాంకు ఖాతా వివరాలు చెప్పడంతో నగదు తస్కరించాడు. ఎయిర్ పోర్టు సీఐ ప్రభాకర్ కేసు నమోదు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ బాధితులతో ట్రాఫిక్ విధులు

సీతంపేట : మద్యం తాగి వాహనం నడిపితే చట్టపరమైన చర్యలతో పాటు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించే విధంగా నాలుగో పట్టణ పోలీసులు మద్యం తాగి ఆటో నడిపిన ఇద్దరు డ్రైవర్లతో శుక్రవారం ట్రాఫిక్ విధులను నిర్వర్తింనజేశారు. మద్యం తాగి ఆటో నడుపుతున్న రాంబాబు, పెంటి నాయుడులు పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో ఎస్ఐ భరత్‌కుమార్ వీరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. కోర్టు నిందితులను జరిమానా విధించి వారికి ట్రాఫిక్ పోలీసు నిర్వహించే విధులను నిర్వర్తించాలని ఆదేశించింది. రాంబాబుకు అయిదు రోజులుపాటు, పెంటి నాయుడుకి రెండు రోజులు పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలన్ని సూచించారు. దీంతో ఎస్ఐ భరత్‌కుమార్ వారితో కాంప్లెక్సు, ద్వారకానగర్ ప్రాంతంలో శుక్రవారం ట్రాఫిక్ విధులను నిర్వహింపజేశారు. వాహనదారుల వద్దకు వెళ్లి మద్యం తాగి వాహనం నడపకూడదని, హెల్మెట్ వేసుకోవాలని, సీటు బెల్టు పెట్టకోవాలని వారితో అవగాహన కల్పించారు.

దుర్గమాంబ అమ్మవారికి పూజలు

తాటిచెట్లపాలెం : శ్రావణమాసం సందర్భంగా కైలాసపురంలోని శాంతినగర్‌లో ఉన్న దుర్గామాంబ అమ్మవారి ఆలయంలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారికి జలాభిషేకం చేశారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఎరిపిల్లి అప్పారావు భక్తులకు ప్రసాదం పంపిణి చేపట్టారు.

ఎంఈవోల బాధ్యత కీలకం

• ఎస్ఎస్ఏ ఏఎంవో మూర్తి

కంచరపాలెం : సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు కింద చేపడుతున్న కార్యక్రమాల పరిశీలన, ముందుకు నడిపించడంలో మండల విద్యాశాకాధికారులు బాధ్యత కీలకమని అకడమిక్ మానటరింగ్ అధికారి పీఎస్ఎన్ మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలో గల మండలవిద్యాశాఖాధికారుల సమావేశాన్ని డాబాగార్డెన్స్‌లో గల ఆర్‌బీఎం యూపీ స్కూలులో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఎంవో మూర్తి మాట్లాడుతూ స్కూలు కాంప్లెక్స్ రీఆర్గనైజేషన్,ఏపీజీఈఆర్ సర్వే, ఎస్ఎస్ఏ నిధులు, నేషనల్ అచీవ్‌మెంట్స్ సర్వే, రెమీడియల్ టీచింగ్ ప్రోగ్రామ్, శాల సిద్ధి, బడి రుణం తీర్చుకుందాం తదితర కార్యక్రమాలపై వివరణ కోరారు. ఈ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధను కనబరిచి సంబంధిత రిపోర్టును ఎప్పటికప్పుడు సర్వశిక్షా అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారికి అందజేయాలని కోరారు. ఏపీజీఈఆర్ సర్వేను విధిగా పూర్తి చేసే విధంగా సంబంధిత సిబ్బందికి సూచలను చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మానటరింగ్ అధికారి డాక్టర్ జి.లక్ష్మి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు దేశభక్తి పెంపొందించుకోవాలి

• ప్రొఫెసర్ విశ్వనాథ్


చార్డులను పరిశీలిస్తున్న ప్రొఫెసర్ విశ్వనాథ్

సీతంపేట : ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకోవాలని, స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెలుసుకొని వారిని స్ఫూర్తిని తీసుకొని ముందడుగు వేయాలని బీవీకే కళాశాల డైరెక్టర్, ప్రొఫెసర్ కె.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ద్వారకానగర్‌లో గల బీవీకే కళాశాలలో 'భారత దేశ చరిత్ర-సంస్కృతి' అంశంపై చార్ట్‌ల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వనాథ్ ప్రదర్శన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అమరవీరులు, స్వాతంత్రం కోసం పోరాడిన యోధులు వారి త్యాగఫలంపై రూపొందించిన చార్డులను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగధిపతి డాక్టర్ విజయ్, ప్రొఫెసర్ ఎన్.జాన్‌బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రశేఖర నాయుడు,, వైసస్ ప్రిన్సిపాల్ మల్లికార్జునరావు పాల్గొని చరిత్ర అవశ్యకత గొప్పదనాన్ని తెలిపారు. 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమికి చెందిన కె.రాంబాబు పోటీ పరీక్షలకు చరిత్ర అవశ్యకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కరాటే విజేతలకు అభినందనలు


పతకాలు పొందిన విద్యార్థులు

సీతంపేట : నగరంలోని సర్ణభారతి స్టేడియంలో నిర్వహించిన 7వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్-2017 పోటీల్లో షావలన్ ప్యాంథర్ కరాటో డో విద్యార్థులు బంగారు పతకాలు, కాంస్య పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను శిక్షకుడు రమణ, కరాటో డో అధ్యక్షుడు కోన గోవింద్‌లు అభినందించారు. చిన్నారులు కరాటేలో మంచి ప్రతిభ కనబర్చరన్నారు.భవిష్యత్తులో మరిన్నిపతకాలు సాధించాలన్నారు

దాడికి పాల్పడిన ఇద్దరిపై ఫిర్యాదు

సీతంపేట : తనపై దాడికి పాల్పడి కర్రలతో కొట్టి గాయపరిచారంటూ ఒక వ్యక్తి నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. దొండపర్తి కుమ్మరి వీధికి చెందిన పి.పెంటయ్యరెడ్డి ఈ నెల 10న కిరణా దుకాణానికి వెళ్లాడు. అక్కడే ఉన్న అప్పారావు, రవి కలిసి పెంటయ్యరెడ్డిని ఎగతాళి చేశారు. స్క్రాప్ వ్యాపారం చేస్తున్నాడంటూ హేళనగా మాట్లాడారు. దీంతో వారి మధ్య గొడవ జరిగింది. గొడవలో పెంటయ్యరెడ్డిపై ఆ ఇద్దరు కలిసి కర్రలతో కొట్టి గాయపరిచారు.

దీనిపై పెంటయ్యరెడ్డి నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

బీఓఐలో ఈఎండీ సిస్టమ్ ప్రారంభం


ఈఎండీ సిస్టమ్ ప్రారంభిస్తున్న శ్యాంసుందర్ బానిక్

అక్కయ్యపాలెం : బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం జనరల్ మేనేజర్ శ్యాంసుందర్ బానిక్ ఆన్‌లైన్ ఈఎండీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ద్వారకానగర్ బ్రాంచ్‌లో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ ఈఎండీ సేవల ద్వారా టెండర్లు, టెండర్లు సమర్పించేందుకుఆన్‌లైన్ ఈఎండీ సేవలు ద్వారా సులభతరం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హిందూస్థాన్ షిప్‌యార్డు డైరెక్టర్ సాలిహ్, బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వాసుదేవరావు, స్టాఫ్ యూనియన్ కార్యదర్శి పి.మంగపతి, బ్యాంకు జోనల్ మేనేజర్ ఎంజీ కులకర్ణి, ఏజీఎం టీవీ రావు, ఆర్‌సీ దాసులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులకు
డీవైఎఫ్ఐ జోహారు



కంచరపాలెం : స్వాతంత్ర్య విప్లవ పోరాట యోధులకు డీవైఎఫ్ఐ విశాఖ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కంచరపాలెంలో జోహార్లు అర్పించారు. స్థానిక గౌరీ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి ఊర్వశి జంక్షన్ నుంచి కంచరపాలెం మెట్టు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు పద్మ మాట్లాడుతూ మహనీయుల ఆశయాల సాధనలో నేటి ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. స్వాతంత్ర్య పోరాట లక్షాలు నేటికీ నెరవేరకపోవడానికి కారణం పాలకుల నిర్లక్ష్యంతో పాటు అవినీతి, నిరుద్యోగంపేదరికం పెరిగిపోవడమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి వి.కృష్ణారావు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

7386125891 ikm.krishnamurty@gmail.com

• అంబేడ్కర్‌కాలనీలో వెలగని వీధి దీపాలు

మల్కాపురం అంబేడ్కర్ కాలనీ సంతోషిమాత ఆలయం వీధిలో రెండు లైట్లు వెలగడం లేదు. ఇవి నెల రోజుల క్రితం మరమ్మతులకు వచ్చాయి. 46ఎ1/3, 46ఎ2/3 వరుసగా రెండు విద్యుత్తు స్తంభాలకు ఉన్న లైట్లు వెలగక పోవడం వల్ల రాత్రి అయ్యేసరికి ఆప్రాంతం చీకటిమయంగా మారుతున్నది. రోడ్డు నుంచి రాకపోకలు సాగించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక మహిళలు, పిల్లలు రోడ్డుమీదకు వచ్చేందుకు భయపడుతున్నారు. జీవీఎంసీ వీధిదీపాల నిర్వహణా విభాగం అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని వీధిలైట్లు బాగుచేయాలని కోరుతున్నాం

-నరేష్, అంబేడ్కర్‌కాలనీ

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నంబర్: 70136 42413

ఆక్రమణల తొలగింపుపై వివాదం

తన స్థలంలో కాలువ నిర్మించారని బాధితుడి ఆవేదన

మల్కాపురం: కృష్ణా బార్ మార్గంలో ఉన్న ఓ వాణిజ్య సముదాయం ప్రవేశ మార్గం ఆక్రమణకు గురైందని భావించిన జీవీఎంసీ సిబ్బంది ఆ అక్రమణను తొలగింపు వివాదంగా మారింది. తామే ఒకప్పుడు కాలువ నిర్మాణం కోసం మార్గం ఇచ్చిమని... ఇప్పుడు తమ వాణిజ్యసముదాయం సక్రమంగానే నిర్మించినప్పటికీ తాము కాలువ కోసం ఇచ్చిన స్థలంలో నిర్మాణం చేపడతే తప్పేంటని జీవీఎంసీ సిబ్బందిని ప్రశ్నించారు. దీనికి వారు బదులిస్తూ... ఇది నిబంధనల ప్రకారం తప్పే అని అందువలన తాము తొలగిస్తున్నట్టు వెల్లడించారు దీంతో వా



బేకరీ వద్దకు చేరుకున్న స్థానికులు



అక్రమణను కూలస్తున్న దృశ్యం

రి మధ్య వాగ్వాదం జరిగింది. అప్పటికే మల్కాపురం ఎస్ఐ రాంబాబు తన సిబ్బందితో అక్కడికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించారు. కానీ సరైన ఫలితాలు రాలేదు. ఎట్టకేలకు ఈ వాగ్వాదాల మధ్య ఆ సముదాయం మెట్లను జీవీఎంసీ సిబ్బంది కూల్చారు. మిగతా నిర్మాణాలను కూల్చడానికి సముదాయం యజమాని తనకు కాస్తా సమయం ఇవ్వాలని కోరడంతో అంగీకరించారు.


ప్రశంసా పత్రాలను అందజేస్తున్న సిస్టర్ ప్రేమ

సమస్యల పరిష్కారానికి జీవన నైపుణ్యాలు అవశ్యం

మల్కాపురం: నిత్యం జీవితంలో ఎదుర్కొనే సమస్యలు పరిష్కారానికి జీవన నైపుణ్యాలు ఎంతో అవసరమని సెయింట్ ఆన్స్ కళశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అన్నారు. జీవన నైపుణ్యాల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ సేవా పథకం ప్రొగ్రామ్ అధికారుల అభినందన సమావేశం సెయింట్ ఆన్స్ కళశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రేమ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రొగ్రామ్ అధికారులు వలంటీర్లుకు నేర్పాలని అన్నారు. అనంతరం ఈ నెల 8 నుంచి 10 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన జీవన నైపుణ్యాల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొగ్రామ్ అధికారులు వై.జెస్సీ ప్రేమకుమారి, ఎ.ఆదిలక్ష్మిలను కళాశాల ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రొగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, వలంటీర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈఎండీ సదుపాయం

సింధియా: షిప్‌యార్డులో గల బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శుక్రవారం నుంచి ఈఫిలిమెంట్ ఆఫ్ మనీ డిపాజిట్(ఈఎండి) సదుపాయాన్ని ఏర్పాటు చేస్తూ బ్యాంక్ అధికారులు ఆన్‌లైన్ సేవలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఈ బ్యాంక్ ద్వారా ఉద్యోగులకు అనేక సేవలు అందిస్తున్నామని, భవిష్యత్‌లో మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో ఎమ్మెల్సీ పొంగులేటి పూజలు



సింహాచలం: తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోడదాసు సుధాకర్‌తో కలిసి సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ జీఎస్టీ వలన సామాన్యులు, అన్నదాతలు, చేనేత, యంత్ర, వస్త్ర వ్యాపారులు కుదేలయ్యాయన్నారు. ప్రజలంతా సుఖ,శాంతులతో జీవించేలా చూడాలని సింహాద్రినాథుని వేడుకున్నట్టు పొంగులేటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. తెలుగు వారైన వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని పొంగులేటి శుభాకాంక్షలు తెలిపారు.

ఆక్రమణ తొలగింపు బాధితులకు న్యాయం చేయాలి

దుకాణదారుల డిమాండ్


అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళనకారుల నిరసన

మల్కాపురం: అక్రమణల తొలగింపులో చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న వారికి ప్రత్యామ్నాయం చూపాలని కోరుతూ పలువురు బాధితులతోపాటు వి శాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పెంటకోట అప్పలనాయుడు ఏడుగుళ్ల జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ అదికారులు ముందస్తు హెచ్చరికలు చేయడంతో దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నా వారికి ప్రత్యామ్నాయం చూపిన తరువాతే దుకాణాలు తొలగించాల్సి ఉండగా నేరుగా ఆ దుకాణాలను తొలగించడంతో వారు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ఎన్ఏడీ జంక్షన్: ఎన్ఏడీ కొత్తరోడ్డులో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ కూడలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పోలీసులకు పెద్ద సవాలుగానే నిలుస్తుంది. ఎక్కడికక్కడ రహదారుల పక్కన వాహనాల నిలిపివేత, రహదారులపైనే ఆటోలు నిలుపడంతో వెనుక వచ్చే వాహనాలకు అడ్డంకిగా మారుతున్నాయి. ఫలితంగా ట్రాఫిక్ స్తంభించిపోతున్నది. అయితే కూడలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కూడలిలో సిగ్నల్స్ వదిలిన సమయాలలో మొబైల్ కెమెరా ద్వారా వాహనాల రాకపోకలను రికార్డ్ చేస్తున్నారు. సిగ్నల్ జంప్ చేసిన వాహనాలను తరువాత కూడలిలో పట్టుకుని అపరాధ రుసుము విధిస్తున్నారు. అపరాధ రుసుము విధించడంతోపాటు వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఇక ఫ్రీలెఫ్ట్‌లలో ఎటువంటి వాహనాలు నిలుపకుండా ఉండేందుకు అక్కడ సిబ్బందిని నియమించి విధులు నిర్వర్తిస్తున్నారు. అదేవిధంగా ఇక్కడ రోడ్ సేఫ్టీ వాహనాన్ని ఏర్పాటు చేసి అనుక్షణం వాహనచోదకులు వాహనాలు పార్క్ చేయకుండా అప్రమత్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనల గురించి వాహనచోదకులకు నిత్యం అవగాహన కల్పిస్తున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి ఆరు గంటల వరకు సీఐ, ఎస్సైలు, ఇతర సిబ్బంది ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని, హెల్మెట్ ధరించాలని, సిగ్నల్స్ జంప్ చేయకూడదని, మితిమీరిన హార్న్‌లు వాడరాదంటూ అందరికీ అవగాహన కల్పిస్తున్నారు. పోలీసులు అనుసరిస్తున్న తీరు పట్ల ప్రయాణికులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శంకర్‌నారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.



రూ.300 దర్శనం: ఆగస్టు 28 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 5, 19, 23, 27 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : డిసెంబర్ 11న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 14, 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్

ఉష్ణోగ్రత	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	34.2	28.6
విమానాశ్రయం	34.6	27.0

శనివారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ శుక్రరం ఉదయం 7.30 గంటలకు 73, ఎయిర్ పోర్టులో 73, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 70, ఎయిర్‌పోర్టులో 71 శాతంగా నమోదైంది.

అప్పన్న సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



సింహగిరిపై వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న అర్చకులు

సింహాచలం, ఆగస్టు 11:

శ్రావణమాసం మూడో శుక్రవారాన్ని పురస్కరించుకుని సింహాచల వరాహ లక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం సింహగిరిపై మాడవీధుల్లోని నృసింహ మండపంలో కాళ్లకూరి సుబ్రహ్మణ్మ శర్మ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో సుమారు 1,150 మంది మహిళలు పాల్గొన్నారు. వ్రతాల్లో భాగంగా ప్రత్యేకంగా సుగంధ పరిమళ భరిత పుష్పాలతో అలంకరించిన వేదికపై లక్ష్మీదేవి చిత్రపటాన్ని, మట్టి విగ్రహాలను ఉంచారు. పాల్గొన్న మహిళలు ఆరాధనకు కావాల్సిన కలశాలను, దీపపు కుందెలను తీసుకురాగా, పూజకు అవసరమైన రవిక (జాకెట్ ముక్క), విడిపువ్వులు, పసుపు, కుంకుమ, గాజులు, నైవేద్యాలను దేవస్థానం సిబ్బంది భక్తులకు ఉచితంగా సమకూర్చారు. అనంతరం కలశారాధన చేసి లక్ష్మీదేవి అమ్మవారికి ఆహ్వానం పలికారు. షోడశోపచారాలతో తొలుత గణపతి ఆరాధన చేశారు. తోరగ్రంధి పూజ చేశాక మహిళలు తమ చేతికి దానిని కట్టుకున్నారు. లక్ష్మీదేవికి పండితులు మంత్రోచ్చారణ చేస్తూ చేసిన సూచనలకు అనుగుణంగా తమ ముందున్న కలశాలకు మహిళలు పుష్పాలు, అక్షితలు, గంధం, పసుపు,కుంకుమలతో ఆరాధనలు జరిపారు. అనంతరం లక్ష్మీ అష్టోత్తర శతనామావళిని పండితులు పఠించగా... నామాలన్నింటినీ భక్తులు ముక్తకంఠంతో పఠిస్తూ లక్ష్మీదేవికి అర్చనలు చేశారు. వరలక్ష్మీ వ్రతం విశిష్టతను వివరించే కథను పండితులు చెప్పారు. కాగా వ్రతాలకు అనూహ్యంగా సుమారు 1,150 మంది మహిళలు రావడంతో మూడు బ్యాచ్‌లుగా వ్రతాలు జరిపారు. వ్రతాలు ముగిశాక మహిళలకు స్వామివారి ఉచిత దర్శనం కల్పించడంతో పాటు నిత్యాన్నప్రసాదాన్ని పెట్టారు. అలాగే వ్రతాల్లో పాల్గొన్న మహిళలకు ఉచిత రవాణా సదుపాయాన్ని దేవస్థానం కల్పించింది. ఏఈవోలు ఆర్‌వీవీఎస్ ప్రసాద్, ఎంవీ కృష్ణమాచార్యులు, పర్యవేక్షణాధికారులు అన్నపూర్ణమ్మ, వైవీ రమణ తదితరులు పర్యవేక్షించారు.



శ్రీకనకమహాలక్ష్మి ఆలయంలో కుంకుమ పూజల్లో పాల్గొన్న భక్తులు

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో..

వన్‌టౌన్, ఆగస్టు 11:

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాస మూడో శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ మండపంలో సామూహిక శ్రావణలక్ష్మికి ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు. పెద్దసంఖ్యలో ఉభయదాతలు పూజల్లో పాల్గొన్నారు. అలాగే ఆలయ మండపంలో లక్ష్మీ హోమం, పూర్ణాహుతిని ఆలయ అర్చకులు నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవడంతో క్యూలైన్లన్నీ భక్తులతో కిటకటలాడాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈవో ఎస్.జ్యోతిమాధవి తగిన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

ముత్యాల చీరలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు



వన్‌టౌన్‌లోని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రావణ శుక్రవారం సందర్భంగా ముత్యాల చీరలో భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజామున అమ్మవారికి విశేష పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ముత్యాల చీర, బంగారు పూలతో అలంకరించారు. ఆలయ మండపంలో కుంకుమపూజలు, శ్రీచక్ర సహిత సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. ముత్యాల చీరతో ప్రత్యేక అలంకరణలో ఉన్న కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.



ముద్దులొలికే గోపిక



కృష్ణాష్టమి వేడుకల్లో శ్రీకృష్ణులు, గోపికలుగా చిన్నారులు

'విశాఖ వ్యాలీ'లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ఆరిలోవ, ఆగస్టు 11:

చిన్నికృష్ణులు, బుల్లి గోపికలు శుక్రవారం విశాఖ వ్యాలీ స్కూల్‌లో సందడి చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణతో కార్యక్రమంలో పాల్గొన్నా చిన్నారులు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఎల్‌కేజీ, యూకేజీ చదువుతున్న చిన్నారులు ఈ వేషధారణతో... ముద్దులొలికే మాటలతో వేడుకలకే వన్నె తెచ్చారు. గోవులు కాస్తూ, ఉట్టె కొడుతూ, గోపికలతో ముచ్చట్లాడుతూ బాలకృష్ణులు ఉల్లాసంగా..ఉత్సాహంగా కనిపించారు. అంతా సామూహికంగా గీతాలాపన చేశారు. చేతవెన్నముద్ద, తారంగం..తారంగం.., బాలకృష్ణా మోహనా.. అంటూ పాటలు పాడి అందరి మన్ననలు పొందారు.

సంప్రదాయాలను తెలియజేసేందుకే..: ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లీశ్‌నాథ్

మన సంస్కృతీ, సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని విశాఖ వ్యాలీ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లీశ్‌నాథ్ పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఆయన శ్రీకృష్ణ భగవానుడు గురించి వివరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పోటీల్లో పాల్గొన్న చిన్నారులకు పంద్రాగస్టు పండుగ రోజున బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, కల్పన, రాధ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
7386125891 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

ప్రమాదకరంగా ఇనుప ఊచలు



అజీమాబాద్ నబాబు నగర్‌ల మధ్యనున్న కల్వర్టర్‌పై శ్లాబుకు వేసిన ఇనుప ఊచలు పైకి తేలాయి. పైశ్లాబు అంచులు కొట్టుకుపోవడం వల్ల ఊచలు వెలికి వచ్చి పైకి తేలిపోయాయి. రోడ్డు నుంచి ప్రయాణించే పాదచారులు వీటిని తన్నుకుని ముందుకు పడుతున్నారు. వీటిమీద అడుగు అడుగుపడి కాలికి గాయాలవుతున్నాయి. ద్విచక్రవాహననాల టైర్లకు ఇవి తగిల్డి ప్రమాదానికి గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ కల్వర్టర్ మీదుగా రాకపోకలు సాగించేవారికి ఈ ఇనుప ఊచలు కనిపించక పోవడంవల్ల ప్రమాదానికి గురవుతున్నారు. జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకొని ఈ ఊచలు కిందకు మడిచి వీటిపై సిమెంట్ కాంక్రీట్ వేయాలని కోరుతున్నాం

త్రినాథ్, అజీమాబాద్

బారికేడ్‌తో ప్రమాదాలు



గాజువాక బైపాస్ రోడ్డులో జగ్గు జంక్షన్ దగ్గర రోడ్డు విభాగినికి ఏర్పాటు చేసిన బారికేడ్ ప్రమాదకరంగా తయారయ్యింది. ఇనుప పైపులతో ఏర్పాటు చేసిన బారికేడ్ విరిగి రోడ్డు వైపునకు వంగింది. ఇది రోడ్డు పైకి ఉండడంతో రోడ్డులో ప్రయాణించే ద్విచక్రవాహన చోదకులకు తగిలి వారు రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. రాత్రి వేళల్లో రోడ్డు నుంచి ప్రయాణించే వారికి ఇవి కనిపించక పోవడంవల్ల వీటికి తగిలి ఎక్కువ ఎక్కువ మంది ప్రయాణికులు గాయపడుతున్నారు. జీవీఎంసీ అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని వీటిని సరిచేయాలని కోరుతున్నాం.

వరహా రెడ్డి, పెదగంట్యాడ

ఉపరాష్ట్రపతిని కలిసిన మంత్రి రాజశేఖర్



వెంకయ్యనాయుడుతో రాజశేఖర్

ఉక్కుటౌన్‌షిప్: భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ కలిసి అభినందనలు తెలిపారు. ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టి తెలుగు ప్రజల కీర్తిని మరింత పెంచిన వెంకయ్యనాయుడు నేటి యువతకు ఆదర్శనీయుడని ఈ సందర్భంగా మంత్రి రాజశేఖర్ పేర్కొన్నారు.



పూజలు చేస్తున్న ఆలయ అర్చకుడు



సామూహిక కుంకుమపూజల్లో భక్తులు



మహాలక్ష్మికి లక్షగాజులతో అలంకరణ

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు

కూర్మన్నపాలెం: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని పారిశ్రామిక ప్రాంతంలో వివిధ అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రాజులపాలెం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు ఇరగవరపు వాసుస్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, సామూహిక కుంకమ పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ ప్రతినిధులు బెల్లంకొండ అప్పలరాజు, బి.వి.ఆర్.రాజు, అశోక్ రాజు, రాజన్‌రాజు, అవిరెడ్డి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

58 వార్డు గ్రీన్ సిటీలో..

శ్రీదేవి భూదేవి సమేత శ్రీవైభవవేంకటేశ్వరస్వామి ఆలయాలలో మహాలక్ష్మి అమ్మవార్ల వద్ద విశేష పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు శ్రీధర్‌స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. బంగారు, వెండి ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారికి మహిళలు లక్ష గాజులతో, అష్టోత్తర శతనామాలతో అర్చనలు చేశారు సామూహిక కుంకుమ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మజ, రాజ్య లక్ష్మి, వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్లు బండి సురేష్ కుమార్, వివిక్రిష్ణా రావు, రమేష్, శ్రీను, ఎస్.వి.వి.ఎస్ కమిటీ ప్రతినిధులు శివప్రసాద్, సుబ్రహ్మణ్యం, వెంకట రావు, సునీల్, గణేష్, నానాజీ తదితరులు పాల్గొన్నారు. కూర్మన్నపాలెం కుంచమాంబ ఆలయంలో నిర్వహించిన సామూహిక కుంకుమ పూజలలో మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వర రావు, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడలో..

పెదగంట్యాడ: శ్రీసత్యసాయి భజనామండలి ఆధ్వర్యంలో వెంపళ్లనగర్‌లో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. న్యూపోర్టు సీఐ శోమశేఖర్, శంకరసాయిరామ్, బీరా బాబురావు, వెంకటేశ్వరి, కొండబాబు, ఆదిలక్ష్మి, రామారావు, సూరిబాబు, గుర్రప్ప తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. చినకోరాడ గ్రామంలోని శ్రీదుర్గాదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి నిత్యపూజలు, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల కాలనీల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపారు.

స్టీల్ సిటీ డిపోలో ఎన్ఎంయూ వ్యవస్థాపక ఉత్సవాలు



మాట్లాడుతున్న నంద గోపాల్

కూర్మన్నపాలెం: నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్టీల్ సిటీ డిపోలో యూనియన్ వ్యవస్థాపక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నంద గోపాల్ మాట్లాడుతూ కార్మిక శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. తొలుత యూనియన్ వ్యవస్థాపకుడు పి.రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజనల్ కార్యదర్శి పీఎన్.రావు, జీఆర్పీ. రాజు, ఎస్పీ రమణ, డీఎస్.వాసు,. రెహ్మాన్, నారాయణ, దేముడు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లో రికార్డుల పరిశీలన

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 59, 65వ వార్డులలోని పలు ప్రాంతాల్లోని దుకాణాల రికార్డులను విజిలెన్స్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. 42 షాప్‌ల లైసెన్స్, ఇతర బిల్లులను పరిశీలించారు. అన్ని షాప్‌ల రికార్డులు పక్కాగా ఉన్నాయని 65వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సి.పి.శంకర్ తెలిపారు. విజిలెన్స్ సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐ డి.ఎల్.ఎన్. రాజులు రికార్డులు పరిశీలించారు.

53వ వార్డులో జోనల్ కమిషనర్ పర్యటన



వ్యాపారులతో మాట్లాడుతున్న జడ్సీ

కూర్మన్నపాలెం: వడ్లపూడి ఆర్‌హెచ్ కాలనీలో శుక్రవారం జోనల్ కమిషనర్ సోమన్నారాయణ పర్యటించారు. తొలుత ఈ సేవ వద్ద ఉన్న రైతుబజార్‌ను సందర్శించి చిరు వ్యాపారుల సమస్యలను తెలుసుకున్నారు. 53, 58 వార్డులలోని ప్రజలంతా రైతు బజార్‌లో జీవీఎంసీ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఆటోలో ప్రచార కార్యక్రమం చేపడతామని రైతుబజార్‌లో వర్తక, వాణిజ్యాలు సాగిస్తున్న వ్యాపారులకు హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక మహిళలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ శానిటరీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

అగనంపూడి: గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని 56 వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ రామారావు సూచించారు. గ్రామాల్లో వివిధ సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులతో జీవీఎంసీ నియమించిన కమిటీ శుక్రవారం శనివాడ, జాబిలిహిల్స్, గల్లావానిపాలెం ప్రాంతాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా వివిధ సమస్యలను ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎక్కువ శాతం వీధిలైట్లు వెలగక పోవడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కమిటీకి వివరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ వెంకటరావు, వీరుబాబు, సురేశ్, పైడిరాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కన్య స్ర్కీన్ 1: జయ జానకీ నాయక
స్ర్కీన్-2: దర్శకుడు
శ్రీకన్య స్ర్కీన్-3: జయ జానకీ నాయక
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నేనే రాజు.. నేనే మంత్రి
లక్ష్మీకాంత్: నేనే రాజు.. నేనే మంత్రి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): నక్షత్రం
అరుణ(పెదగంట్యాడ): నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో); జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో) నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో)
ఎస్వీసి లిఖిత (శ్రీహరిపురం): జయ జానకీ నాయక **ఎస్‌టీబీఎల్ స్ర్కీన్1:** నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్ర్కీన్2:** జయ జానకీ నాయక (ఆల్ షోస్) **స్ర్కీన్3:** లై



శిబిరాన్ని పరిశీలిస్తున్న ఉపకులపతి నాగేశ్వరరావు

రక్తం కొరత తీర్చడం లక్ష్యం కావాలి

పెద్దఎత్తున శిబిరాల ఏర్పాటుతోనే ఇది సాధ్యం : ఏయూ వీసీ

ఎంవీపీ కాలనీ: అత్యవసర పరిస్థితుల్లో ఎదురవుతున్న రక్తం కొరత సమస్యను తీర్చడమే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.నాగేశ్వరరావు అన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీలు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. యువతలో అవగాహనతోనే రక్తం కొరత నివారణ సాధ్యమవుతుందని చెప్పారు. ఇందుకు ఇటువంటి శిబిరాలు తోడ్పడతాయని అన్నారు. ఈ ఏడాది రెండువేల యూనిట్ల రక్త సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు అనుగుణంగా వరుసగా వర్సిటీలో రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎస్.అవధాని, సింబయోసిస్ సీఈవో నరేష్‌కుమార్, యుగంధర్, ఇమ్మానియేల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం


అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

సింహాచలం: మహావిశాఖ 72వ వార్డు పద్మావతినగర్‌లో మౌలిక వసతుల కల్పనకు తొలిప్రాధాన్యం ఇవ్వాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అధికారులను జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం ఆయన కాలనీలో పర్యటించి కాలనీవాసులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీవాసులు చెప్పిన సమస్యలపై ఆయన స్పందిస్తూ రహదారులు, విద్యుత్ దీపాల ఏర్పాటుకు అంచనాలు రూపొందించి సత్వరం పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో పార్కు ఏర్పాటు అనుమతివ్వాలని కాలనీవాసుల సంక్షేమ సంఘ ప్రతినిధులు కోరగా పార్కు ఏర్పాటుకు అవసరమయ్యే నిధుల్లో మూడో వంతు సొమ్మును కాలనీవాసులు డిపాజిట్ చేసి ప్రతిపాదనలు పంపితే ఉద్యాన సహాయ సంచాలకులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా దట్టంగా పెరిగిన పొదల వలన ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీవాసులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా వాటిని తక్షణం తొలగించాలని సంబంధిత సిబ్బందికి తెలిపారు. వార్డు పరిధిలోని సింహాచలనగర్‌లో కూడా పార్కు ఏర్పాటుపై త్వరలోనే నిధులు మంజూరు చేస్తామన్నారు.

ఆరిలోవ స్టేషన్‌ను సందర్శించిన జాయింట్ సీపీ

ఆరిలోవ: ఆరిలోవ పోలీస్ స్టేషన్‌ను నగర జాయింట్ కమిషనర్ నాగేంద్ర శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో వివిధ రికార్డులు పరిశీలించారు.అనంతరం ఇన్‌చార్జి సీఐ షన్ముఖరావుతో కలిసి స్టేషన్ నూతన భవన నిర్మాణం కోసం పైనాపిల్ కాలనీలో కలెక్టర్ కేటాయించిన 65 సెంట్ల భూమిని పరిశీలించారు. స్టేషన్‌నిర్మాణానికి స్థలం అనుకూలంగా ఉందని, త్వరితగతిన నిర్మాణం పూర్తిచేస్తే వసతి సమస్య తీరుతుందని ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ సిబ్బందితో వ్యాఖ్యానించినట్లు సమాచారం.

బ్యాంకు నుంచి ఫోన్ అంటూ.. రూ.50 వేలు అపహరణ

విశాఖపట్నం: తన బ్యాంకు ఖాతానుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఆన్‌లైన్‌లో రూ.50 వేలు డ్రా చేశారంటూ ద్వారకా పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. సీతంపేటలోని గొల్లవీధికి చెందిన మహ్మద్ సాదత్‌కు శాంతిపురంలో ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఖాతా ఉంది. ఈనెల 10న బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామంటూ ఓ వ్యక్తి ఫోన్‌చేసి బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింకు కాలేదని, లావాదేవీలను నిలిపివేస్తామని తెలిపాడు. దీంతో సాదత్ తన ఆధార్ కార్డు వివరాలతో పాటు ఓటీపీ నెంబర్ మొదలగు వివరాలు తెలిపారు. దీంతో దఫదఫాలుగా అయిదుసార్లు మొత్తం రూ.50 వేలును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి జి.నాగేశ్వరరావు


మాట్లాడుతున్న వీసీ నాగేశ్వరరావు, నృత్య ప్రదర్శన చేస్తున్న సిబ్బంది

సిరిపురం, ఆగస్టు 11: దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.నాగేశ్వరరావు అన్నారు. సిరిపురం వీఐపీ రోడ్డు ఉన్న 'ఎగ్ ఇండియా'లో శుక్రవారం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీసీ మాట్లాడుతూ ఇతర దేశాలతో పోల్చితే మన దేశంలో ప్రజలకు స్వేచ్ఛ ఎక్కువన్నారు. మనం భారతీయులం అయినందుకు గర్వపడాలన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం వల్లే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ఉద్యమం ప్రారంభమై 75 ఏళ్లు నిండిన సందర్భంగా 'క్విట్ కరప్షన్' నినాదంతో ఐదేళ్లలో లంచాన్ని తరమాలని పిలుపునిచ్చారు. సంస్థ డైరెక్టర్ ఓ.శ్యామ్ మాట్లాడుతూ ఓ దేశం అభివృద్ధి చెందాలంటే నిరుద్యోగులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఉద్దేశంతోనే 2006లో విశాఖలో తమ సంస్థను నెలకొల్పామని, నేడు అనేక మందికి ఉపాధి చూపగలుగుతున్నామని చెప్పారు. సంస్థ అయినా, దేశమైనా పనిచేసే వారికి స్వేచ్ఛ ఇచ్చినప్పుడే వారిలోని సృజనాత్మకత బయటపడి మేలు జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా యువత డ్యాన్స్‌లు, స్కిట్లు అలరించాయి. ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ కమ్యూనిటీ సెంటర్‌లో హస్తకళా ప్రదర్శన


జ్యోతి ప్రజ్వలనచేసి ప్రదర్శన ప్రారంభిస్తున్న ఉషారాజ్

రామ్‌నగర్: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు హస్తకళా ప్రదర్శనలు వంటివి ఎంతో దోహదపడతాయని లయన్స్ రీజనల్ ఛైర్‌పర్సన్ ఉషారాజ్ తెలిపారు. రామ్‌నగర్‌లోని లయన్స్ కమ్యూనిటీ సెంటర్‌లో ఏర్పాటుచేసిన హస్త కళా ప్రదర్శనను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ప్రత్యేక శిక్షణ పొందిన అనంతరం తాము స్వయంగా తయారుచేసిన వస్తువులను ఇక్కడ ప్రదర్శనలో ఉంచారని, ఈ వస్తువుల ద్వారా తమ ప్రతిభ చాటుకుంటున్నారని తెలిపారు. కాగా మూడు రోజులపాటు ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు జరిగే ప్రదర్శనలో పెయింటింగ్ చీరలు, బ్లౌజ్‌లు, అనేక రకాల డిజైనర్ వస్తువులు, జూట్ బ్యాగ్‌లు, రెడీమేడ్ డ్రస్సులు, ఆర్టిఫిషియల్ ఫ్లవర్స్, బొమ్మలు ప్రదర్శన, అమ్మకానికి ఉంచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ కో ఆర్డినేటర్ పి.మణి, దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనగర్ చేరిన కాంగ్రెస్ సద్భావనయాత్ర



ఆరిలోవ: యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తమిళనాడులోని పెరంబుదూర్ నుంచి ప్రారంభించిన రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర శుక్రవారం ఉదయం ఆదర్శనగర్ చేరుకుంది. యాత్ర చేస్తున్న వారికి స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎస్.ఎస్.ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కార్లు, మోటారు సైకిళ్లతో యాత్ర ప్రారంభించినట్లు చెప్పారు. పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లి మరింత బలోపేతం చేయడం దీని ఉద్దేశమని చెప్పారు.

ఆలయాల్లో శ్రావణ పూజలు

ఆరిలోవ: శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారికి పలుచోట్ల కుంకుమపూజలు నిర్వహించారు. చినగదిలి నార్త్‌షిర్డీసాయి ఆలయంలో లక్ష్మీదేవి పూజ నిర్వహించారు. చీఫ్‌ట్రస్టీ వానపల్లి అప్పారావు ఏర్పాట్లు చూశారు. భక్తులందరికీ ప్రసాద వితరణ, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. నేతాజీనగర్‌లోని పోలమాంబ ఆలయం, విజయదుర్గ కాలనీలోని విజయదుర్గ ఆలయం, పాతడెయిరీఫారం పైడిమాంబ ఆలయం, ఆదర్శనగర్ సాయినాథుని ఆలయంలో వరలక్ష్మీదేవికి సామూహిక వ్రతం నిర్వహించారు. తోటగరువు ఎర్నిదుర్గమాంబ ఆలయంలో అమృత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమపూజ నిర్వహించారు. మధ్యాహ్నం ఫౌండేషన్ వారు అన్నసమారాధన చేశారు.

ప్రభుత్వ శాఖ ఏదైనా... శిక్షణ కేంద్రం మాత్రం అదే

జోడుగుళ్లపాలెం ఇనిస్టిట్యూట్ ఘనత ఇది


జోడుగుళ్లపాలెంలోని జిల్లా శిక్షణ కేంద్రం భవనం

విశాలాక్షినగర్: జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఏ శాఖ అధికారులు, ఉద్యోగులైనా అక్కడ శిక్షణ పొందాల్సిందే. శాఖాపరంగా మార్పులు జరిగినపుడు కొత్త అంశాలపై అధికారులు, సిబ్బందికి శిక్షణ అందజేసి అవగాహన కల్పించాలంటే ఈ కేంద్రమే ముఖ్యం. అందుకే గతంలో తుఫాన్ రక్షిత భవనంగా పేరున్నదాన్ని జిల్లా శిక్షణ కేంద్రంగా మార్పు చేశారు. జోడుగుళ్లపాలెంలోని జిల్లా శిక్షణ కేంద్రం ఘనత ఇది. జిల్లాలోని జీవీఎంసీ, వుడా, జిల్లా పరిషత్, రెవెన్యూ...ఇలా ఏ విభాగం వారికైనా ఈ కేంద్రంలోనే శిక్షణ అందజేస్తుంటారు. సాగరతీరానికి సమీపంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో 1991లో ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇందులో మొత్తం ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 150 విభాగాల సిబ్బందికి శిక్షణ అందజేస్తుంటారు. సాంకేతికంగా అనుభవం కలిగిన వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ అందుతుంది. నిత్యం ఏదో ఒక విభాగానికి చెందిన వారు ఇక్కడ శిక్షణ పొందుతుంటారంటే ఈ కేంద్రం ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవచ్చు.

భక్తిశ్రద్ధలతో కలశపూర్వక కుంకుమార్చన


కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ఎంవీపీ కాలనీ: ఎంవీపీ కాలనీ సెక్టార్-6లోని శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం భక్తులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు కలశపూర్వక కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు.

పర్యావరణాన్ని పరిరక్షణకు ముందుకు రావాలి : ఈవో నీలిమ


మొక్కలకు నీరు పోస్తున్న ఈఓ నీలిమ

విశాఖపట్నం: దొండపర్తిలోని ఎరుకుమాంబ ఆలయంలో శుక్రవారం వనం -మనం కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగానే దేవతా వృక్షాలను కార్యనిర్వాహణాధికారి నీలిమ, ధర్మకర్తలు ముక్కి రామకృష్ణ, ఎం.వెంకట సత్యనారాయణ నాటారు. ఈ సంద ర్భంగా నీలిమ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్క డ దేవతా వృక్షాలను నాటాలని ప్రభుత్వం వనం-మనం కార్యక్రమా న్ని నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఇంటి ఎదుట, ఆలయాల్లో ఉన్న స్థలాల్లో మొక్క లు నాటి కాలుష్యాన్ని అరికట్టేందుకు సహకరించాలని కోరారు. మొక్కలు చెట్లు అయ్యే వరకు రక్షించాలని సూచిం చారు.

15వవార్డుకు స్వీపింగ్ మిషన్ అందజేత

విశాఖపట్నం: రోడ్లను శుభ్రం చేసే స్వీపింగ్ మెషీన్‌ను జీవీఎంసీ పదిహేనో వార్డుకు కేటాయించింది. ఈ సందర్భంగా జోన్-2 జోనల్ కమిషనర్ నల్లనయ్య ఆ మెషీన్‌ను పారిశుధ్య కార్మికురాలికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ రోడ్డును శుభ్రం చేసేందుకు, చెత్తను తొలగించేందుకు గతంలో ఇద్దరు కార్మికులు అవసరమయ్యేవారన్నారు. ఇప్పుడు రోడ్డుపై ఉన్న దుమ్ము, చెత్త ఈ స్వీపింగ్ మెషీన్‌లోకి వెళ్లిపోతుందని చెప్పారు. దీంతో పని కూడా సులువుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.కృష్ణమూర్తి, హెల్త్ ఆఫీసర్ లక్ష్మి తులసీ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసుకోండి
ఎమ్మెల్యే వాసుపల్లి

జ్ఞానాపురం: జీవీఎంసీ 29వ వార్డు అచ్చియ్యమ్మపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 29వవార్డు ప్రజల కోసం ప్రత్యేక సమయం కేటాయిస్తున్నామన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఓ ముస్లిం విద్యార్థికి ఆ యిదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే తన సొంత నిధులతో అందించారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రధరరావు, ఏఈ వాసుపల్లి సత్యనారాయణ, టీడీపీ నేత దాసన సత్యన్నారాయణ, వార్డు నేతలు పాల్గొన్నారు.

కనకదుర్గ అ మ్మవారికి ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం: రైల్వేరిజర్వేషన్ కార్యాలయ సమీపాన ఉన్న కనక దుర్గ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు. జెండాచెట్టువీధి విజయదుర్గాలమ్మ, అంబేడ్కర్‌కాలనీ, లక్ష్మీదేవిపేట, పోలీస్ బేరెక్స్ ప్రాంతాల్లోని అమ్మవార్లకు ఇదే రీతిలో పూజలు, అభిషేకాలు జరిపారు. అల్లిపురం సాయిబాబావీధిలోని శుభంకరీ దేవికి లంకా శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేసారు.

ఘనంగా దేవమాత తేరు ఊరేగింపు

జ్ఞానాపురం: దేవమాత మోక్షారోపణ ఉత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి జ్ఞానాపురం సిలువగుర్తు,రోసీలియన్ వీధుల్లో దేవమాత తేరును భక్తులు ఘనంగా ఊరే గించారు.ఈ సందర్భంగా మార్గమధ్యలో పలువురు దేవమాతను దర్శించుకున్నారు.భక్తి గీతాలు ఆలపించారు. తొలుత వీరంతా చర్చిలో జరిగిన దివ్యపూజాబలుల్లో పాల్గొన్నారు. ఫాదర్ రాజకుమార్ పూజలకు నేతృత్వం వహిస్తున్నారు. ఆగస్టు 15న ప్రధాన ఉత్సవం జరగనుంది.

జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో విద్యుత్ కష్టాలు

- ట్రాన్స్‌ఫార్మర్‌లో లోపంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం
- ఉక్కపోతతో నిద్ర పట్టక స్థానికుల అవస్థలు
- పట్టించుకోని విద్యుత్ శాఖాధికారులు

జ్ఞానాపురం: జీవీఎంసీ 44వ వార్డు జ్ఞానాపురం జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ వాసులు విద్యుత్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఇక్కడి ట్రాన్స్‌ఫార్మర్‌లో లోపంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తోంది. రాత్రి సమయంలో విద్యుత్ పోవడం తో అసౌకర్యాన్ని కల్గిస్తున్నది. ప్రస్తుతం ఈ కాలనీలోని ఉన్న 1.9,10,11 వ నంబర్లో ఉన్న 150 కుటుంబీకులు ఇలాంటి విద్యుత్ సమ సమస్యలతో సతమతమవుతున్నారు. ఏ సమయంలో కరెంటు ఉంటుందో లేదో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య వల్ల పిల్లల చదువుకునేందుకు వీలుకుదరడం లేదు. ముఖ్యంగా చిన్న పిల్లలు ఆరు పదులు దాటిన వారు అసౌకర్యానికి లోనవుతున్నారు. ఆరు నెలలుగా కొనసాగుతున్న ఈసమస్యను సంబంధిత విద్యుత్ శాఖాధికారులకు మొరపెటుకున్నా పట్టించుకోవడం లేదు. దీంతో 150 కుటుంబీకులు ఇబ్బంది పడక తప్పడం లేదు.


వినియోగదారులను ఇబ్బంది పెడుతున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఇదే

చదువుకునేవారికి ఆటంకంగా ఉంది



దఫదఫాలుగా విద్యుత్ సరఫరాకు అటంకం కలుగుతుండడంతో రాత్రి సమయంలో పిల్లలు చదువుకునేందుకు వీలుకుదరడం లేదు. ఏకాగ్రత లోపిస్తున్నది.

ఎస్.లక్ష్మి, కాలనీ గృహిణి.

వృద్ధులకు అసౌకర్యంగా ఉంటోంది



విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తోండడంతో రాత్రి సమయంలో ఆరుపదులుదాటిన వృద్ధులకు అసౌకరర్యంగా ఉంటోంది.

పి.రమణమ్మ, కాలనీ మహిళ

ట్రాన్స్‌ఫార్మర్ సమస్య

ఈకాలనీలోని ఉన్న 343 క్వార్టర్లకు అను వుగా మూడు ట్రాన్స్‌ఫార్మర్లున్నాయి. వీటిలో 133/ఏ/టీ నంబరు ట్రాన్స్‌ఫార్మర్ 1, 9, 10, 15 నంబర్లలోని ఉన్న సుమారు 150 ఇళ్లకు విద్యుత్ సరఫరా జరుగుతుంటుంది. అయితే దీనికి అదనంగా మరిన్ని వీధి దీపాలకు కూడా కనెక్షన్‌లిచ్చారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం తగ్గింది. ఫలితంగా ఈ ప్రభావం పరోక్షంగా ఆయా ఇళ్లపై పడింది. ఈకారణంగా కొద్దినెలలుగా దఫదఫాలుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని పలువురు పేర్కొంటున్నారు. పగలు, రాత్రి విద్యుత్ సరఫరాకు ఇబ్బందిగా ఉంటోంది. పట్టించుకోవాల్సిన అధికారుల నుంచి ఎలాంటి స్పందనలేదు.

కునుకుపట్టడం లేదు



రాత్రి వేళల్లో విద్యుత్ పోతుండడంతో ఉక్కపోతకు తోడు దోమల బెడద అధికంగా ఉండి కునుకుపట్టడం లేదు. అధికారులు సమస్యను పరిష్కరించాలి.

పి.గౌరి, కాలనీ

ఉక్కబోతతో అవస్థలు



దఫదఫాలుగా విద్యుత్ సరఫరాకు అంత రాయం వల్ల ఉక్కబోతతో అవస్థలు పడుతున్నాం. ఇంట్లో ఫ్రిజ్‌లు, ఏసీలు మరమ్మతు లకు గురవుతున్నాయి.

ఎ.నగేష్, కాలనీ నివాసి

52వ రోజుకి చేరిన మద్యం వ్యతిరేక ఉద్యమం

జ్ఞానాపురం: జ్ఞానాపురంలో ఉన్న మద్యం దుకాణాలను దూర ప్రాంతాలకు తరలించాలంటూ స్థానికులు చేస్తున్న పడుతున్న మద్యమ ఉద్యమం శుక్ర వారం నాటికి 52వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మహిళ మండలి సంఘప్రతినిథులు, వివిధ సంఘ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సమస్య తీరేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఫాదర్ రాజకుమార్ కార్యక్రమానికి నేతృత్వం వహిస్తున్నారు.

అంకితభావంతో పనిచేస్తే మంచి ఫలితాలు


సత్యనారాయణరావును అభినందిస్తున్న దృశ్యం

విశాఖపట్నం: అంకితభావంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని విశాఖపట్నం పోర్టు ట్రస్టు ట్రాఫిక్ మేనేజర్ జయదేవ్ వందనం అన్నారు. శుక్రవారం ఉదయం డీఎల్‌బీ కాల్‌స్టాండ్ వద్ద ట్రాఫిక్ విభాగంలో సీనియర్ డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ డాక్టర్ కె.సత్యనారాయణరావు ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా సీహెచ్‌డీ కాల్‌స్టాండ్ సూపర్‌వైజర్ స్టాఫ్, క్లర్కులు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. జయదేవ్ వందనం మాట్లాడుతూ ఎవరికైనా ప్రత్యేకమైన గుర్తింపు వారు చేసిన సేవల వల్లే వస్తుందన్నారు. కార్యక్రమానికి విశాఖపట్నం పోర్టు ట్రాఫిక్ విభాగం సీహెచ్‌డీ సీనియర్ డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ జీఆర్‌వీ ప్రసాదరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ సత్యనారాయణరావు సేవలను కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన సీనియర్ డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ డాక్టర్ కె.సత్యనారాయణరావు మాట్లాడుతూ విశాఖప ట్నం పోర్టు ట్రస్టులో పనిచేయడం తన అదృష్ట ం అన్నారు. అధికారులు, సిబ్బంది సహకారంతో తాను సేవలు అందించినట్టు తెలిపారు. కార్య క్రమంలో సీహెచ్‌డీ సీనియర్ ఇన్‌స్పెక్టర్ కేఎల్ వీ రామప్రసాద్, సూపర్‌వైజర్లు పడాల్, ఎన్. నర్సింగరావు, శంకర్, ఎస్.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వాహనదారులకు అవగాహన కల్గిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

జ్ఞానాపురం: ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్‌ఐ ఆర్.రామారావు సూచించారు. శుక్రవారం కాన్వెంట్ కూడలి వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కారుల్లో ప్రయాణించే వారికి విధిగా సీట్లు బెల్టులు ధరించాలని, ఆటోలో ముందు సీట్లలో ప్రయాణికులను ఎక్కించుకోరాదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలని సూచించే ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన కల్పించారు. సాయంత్రం 4 నుంచి 7గంటల వరకు కొనసాగిన ఈ అవగాహన కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ ఎస్‌ఐ చిరంజీవిరావు, సిబ్బంది సంజీవరావు, శ్రీనివాసరెడ్డి, రాంబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



- పదకొండున్నరకే ఆస్పత్రి మూసివేత
- విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం
- కసురుకుంటున్నారంటూ రోగుల ఆవేదన
- ప్రయాసలకు గురి చేస్తున్నారంటూ వెల్లువెత్తుతున్న ఆరోపణలు

ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం

సేవలు అంతంత మాత్రం

ఎన్జీజీఓఎస్ కాలనీలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం

అక్కయ్యపాలెం : నగర పరిధి 12వ వార్డు ఎన్జీజీవోస్ కాలనీలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మందులు కూడా అరకొరగా ఇస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు.

ఈ ఆరోగ్య కేంద్రం ప్రతి రోజూ ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు తెరిచి ఉంటుంది. పని వేళల్లో వైద్యులు, సిబ్బంది రోగులకు వైద్య సేవలు అందించాలి. అయితే, వీరు విధి నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సరైన వైద్య సేవలు అందించడం లేదని పలువురు రోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

మధ్యాహ్నం పూట భోజన విరామ సమయం కాకుండానే ఆస్పత్రి మూసి వేస్తున్నారని, సాయంత్రం రమ్మంటూ రోగులకు చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. దీనివల్ల తాము వ్యయప్రయాసలకు గురి అవుతున్నామని వాపోతున్నారు. ఉదయం పదకొండున్నర గంటలకు ఆస్పత్రికి వెళితే.. 'సమయం ముగిసింది, మీకు ఓపీ రాయడం కుదరదు' అని చెబుతున్నారని, ఎంత బతిమాలినా నిబంధనల పేరుతో పట్టించుకోవడం లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అయితే ఎలా అని ప్రశ్నిస్తే ఇప్పటికే కొంత మంది రోగులు ఉన్నారని, అందుకోసం డాక్టర్ మిమ్మల్ని పరీక్షించరని సిబ్బంది కసురుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో చేసేదేమీ లేక రోగులు నిరాశతో ఇంటి ముఖం పడుతున్నారు. తమ విషయంలో నిబంధనలు వెల్లివేసే అధికారులు వారి విధుల నిర్వహణలో మాత్రం వాటిని పట్టించుకోకపోవడం అన్యాయమని రోగులు మండిపడుతున్నారు.

దీనివల్ల రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల ఉద్దేశం నెరవేరడం లేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఏడాదికి కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తున్నామని చెబుతున్నా, సక్రమంగా వైద్య సేవలు అందకుంటే ఏం ప్రయోజనం అని ప్రశ్నిస్తున్నారు. ఈ ఆస్పత్రుల్లో సిబ్బంది పనితీరుపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని అంటున్నారు.

టైం అయిందని పంపించేశారు



నాకు మేకు గుచ్చుకోవడంతో ఉదయం పది గంటలకు ఆస్పత్రికి వెళ్లాను. ఆధార్ కార్డు లేదని చెప్పి నా పేరు, వివరాలు నమోదు చేయలేదు. దీంతో నేను ఇంటికి వెళ్లి ఆధార్ కార్డు తీసుకోని పదకొండున్నర గంటలకు వచ్చాను. కానీ ఆస్పత్రి సిబ్బంది టైం అయిపోయిందని చెప్పి సాయంత్రం రమ్మన్నారు. చాలా దూరం నుంచి నడుచుకుని వచ్చాను అని బతిమాలినా వినిపించుకోలేదు. దీంతో చాలా ఇబ్బంది పడ్డాను.

- నారాయణమ్మ, ముస్లిం తాటిచెట్లపాలెం

సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు



నా భర్తకు విరేచనాలు అవుతుండడతో వైద్యం కోసం ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రానికి వచ్చాం. కానీ డాక్టర్ ఇప్పుడు చూడరు టైం అయిపోయిందని చెప్పారు. సాయంత్రం రమ్మన్నారు. కనీసం మాత్రలు ఇవ్వండి అని అడిగాం. కానీ సిబ్బంది స్పందించలేదు. అప్పటికే నా భర్త నీరసించిపోవడంతో ఇంటికి వెళ్లలేక ఇక్కడే కొంత సేపు కూర్చుండిపోయాడు. వివరాలు నమోదు చేసే సిబ్బంది రోగులను కసురుకోవడం బాధేస్తుంది. ఇంత నిర్లక్ష్యం తగదు.

- చిన్నమ్మలు, గణేష్‌నగర్

భక్తిశ్రద్ధలతో శ్రావణలక్ష్మీ పూజలు

మురళీనగర్ : శ్రావణమాసం మూడో శుక్రవారం జంటకాలనీల్లో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మురళీనగర్ రామాలయం సముదాయంలోని లలితాదేవి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. సుమారు 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని లలితామూర్తిని సర్వంగా సుందరంగా అలంకరించారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదరులు జోగినాయుడు, సనపల వరప్రసాద్‌లు పర్యవేక్షించారు.



పూజల్లో పాల్గొన్న మహిళలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మాధవధార : భూమిపూజ చేస్తున్న సోమయాజులు

మాధవధార : నగర పరిధి 39వ వార్డు అంబేడ్కర్ కాలనీలో రూ.10 లక్షలతో చేపట్టనున్న సామాజిక భవన నిర్మాణానికి శుక్రవారం ఉత్తర నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ సురేష్ సోమయాజులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సివిల్ వర్క్స్ ఏఈ గుప్తా, వార్డు అధ్యక్షుడు సనపల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఎస్.మోహనరావు,ఎస్.బంగార్రాజు,సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం : నగర పరిధి 32వ వార్డు శ్రీనివాసనగర్‌లోని రోడ్డు నిర్మాణానికి బీజేపీ ఉత్తర నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ డాక్టర్ సురేష్ సోమయాజులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రూ. ఐదు లక్షలతో 150 మీటర్ల పొడవు, ఎనిమిది మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డు అధ్యక్షుడు మోకిని సత్తిబాబు, ఉపాధ్యక్షుడు ఎం.చిన్నబాబు, ప్రధాన కార్యదర్శి రఘునాథ్, యువమోర్చా అధ్యక్షుడు వాసు, ఏఈ శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 34వ వార్డు కొండవాలు ప్రాంతమైన గణేష్ నగర్‌లో కాలువ నిర్మాణానికి జీవీఎంసీ ఏఈ శ్రీరామ్మూర్తి శంకుస్థాపన చేశారు. సుమారు రూ.ఆరు లక్షలతో కాలువ పనులు చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 34 వార్డు అధ్యక్షుడు వాసుపల్లి రాజు, బీసీ సెల్ అధ్యక్షుడు గొర్లె చంద్రశేఖర్, నేతలు కాగితాల శ్రీనివాసరావు, కృష్ణవేణి, చింతల బాబురావు, కాళి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



తాటిచెట్లపాలెం : గణేష్‌నగర్‌లో శంకుస్థాపన చేస్తున్న ఏఈ శ్రీరాంమూర్తి వార్డు నాయకులు



కబడ్డీ ఆడుతున్న బాలికలు

ఆటల పోటీలు ముగింపు

సీతమ్మధార : స్వాతంత్ర్య దినోత్సవ నేపథ్యంలో నగర పరిధి 11వ వార్డు పీ అండ్ టీ కాలనీలో గల ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో మూడు రోజులుగా పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఆటల పోటీలు శుక్రవారంతో ముగిశాయి. బాలికలకు స్కిప్పింగ్, కబడ్డీ, ఖో-ఖో తదితర ఆటల పోటీలను నిర్వహించారు. బాలురకు పరుగు పందెం, వ్యాసరచన, వక్తృత్వ తదితర పోటీలను నిర్వహించారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున బహుమతులు అందజేయనున్నట్టు హెచ్ఎం రాంప్రసాద్ తెలిపారు.



పోటీలను ప్రారంభిస్తున్న జడ్సీ రమణమూర్తి, డాక్టర్ మురళీమోహనరావు

షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటు ప్రారంభం

మురళీనగర్ : పిల్లలు క్రీడల్లో ఆసక్తి పెంపొందించుకునేలా తల్లితండ్రులు ప్రోత్సహించాలని జోనల్ కమిషనర్-4 ఎస్.రమణమూర్తి పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వైశాఖీ స్పోర్ట్సు పార్కులో నిర్వహిస్తున్న షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటును శుక్రవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ పిల్లలు క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆటవిడుపు కలిగి చదువులో కూడా రాణిస్తారన్నారు. ఈ పోటీల్లో జూనియర్స్ విభాగంలో 40 మంది, సీనియర్ విభాగంలో 20 మంది పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-4 సహాయవైద్యాధికారి మురళీమోహన్‌రావు, పార్కు కార్యదర్శి సనపల వరప్రసాద్, పర్యవేక్షులుగా జీవీఎస్ ప్రసాద్, సీతాన సత్యనారాయణ,జయకృష్ణ, టీఎన్ రెడ్డి పాల్గొన్నారు.

వైద్య శిబిరం రేపు

మురళీనగర్ : నగర పరిధి 38వ వార్డు ఎన్‌జీజీవోస్ కాలనీ మురళీనగర్ ఈస్ట్‌లో ఆదివారం ఉదయం శ్రీశంకర్ సాయిక్లినిక్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు క్లినిక్ నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ కేఎల్ కస్తూరి పర్యవేక్షణలో బీపీ, షుగర్, కిడ్నీ సమస్యలు, జ్వరాలు, రక్తహీనత, ఆస్మా, హృద్రోగం, మూర్ఛ, జీర్ణకోశ, నరాలు, దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్టు తెలిపారు.

నేడు ఆటాపాట కార్యక్రమం

మురళీనగర్ : పట్టాభి రెడ్డి గార్డెన్స్ వానప్రస్థం వృద్ధాశ్రమంలో శనివారం ఉదయం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆటాపాట కార్యక్రమం నిర్వహించనున్నట్టు క్లబ్ కార్యదర్శి కె.త్రిపురసుందరరావు చెప్పారు. ప్రతి నెల ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, సభ్యులు పాల్గొనవచ్చని కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు సాగుతుందన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

పెందుర్తి	7396660208	లంకెలపాలెం	9160903339
సబ్బవరం	9885969119	నరవ	7396557667
పరవాడ	9866787641	సబ్బవరం రూరల్	9885323135
వేపగుంట	9963949649		

జాజులవానిపాలెంలో మౌలిక వసతుల లేమి

కానరాని వీధి రోడ్లు, మురుగునీటి కాలువలు

పట్టించుకోని పాలకులు



అభివృద్ధికి ఆమడ దూరం

వెలగని హైమాస్ట్ లైట్లు

పరవాడ: జీవీఎంసీ పరిధి దేశపాత్రునిపాలెం శివారు జాజులవానిపాలెంలో పలు సమస్యలు అపరిష్కృతంగానే ఉండిపోయాయి. ఈ ప్రాంతం జీవీఎంసీలో విలీనమై పదకొండేళ్లు కావస్తున్నా అభివృద్ధి మాత్రం కానరాలేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధుల్లో రోడ్లు లేకపోవడంతో వర్షం వస్తే గ్రామస్థులు నానా కష్టాలు పడుతున్నారు. వీధులన్నీ బురదమయం అవుతాయి. వీధి లైట్లు ఎప్పుడు వెలుగుతాయో చెప్పలేమని స్థానికులు అంటున్నారు. తాగునీటి సరఫరా కూడా అరకొరగానే ఉంటోంది. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ కూడా అంతంతమాత్రంగానే ఉంది. దోమల బెడద విపరీతంగా ఉందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న సామాజిక భవనాన్ని ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


వీధి దీపాలు వెలగడం లేదు



రెండు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదు. చీకటిపడితే ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి. వీధి రోడ్లు లేక ఇళ్ల మధ్యే వర్షపు నీరు నిల్వ ఉండిపోతుంది.

చిత్రా తారలక్ష్మి

ఇబ్బంది పడుతున్నాం



గ్రామంలో నెలకొన్న సమస్యలు కారణంగా చాలా ఇబ్బంది పడుతున్నాం. కాలువలు లేక ఇళ్ల ముందు ఇంకుడు గుంతలు తీసుకోవాల్సి వచ్చింది. రహదారులు లేకపోవడంతో వర్షాకాలంలో వీధిలోకి రాలేని పరిస్థితి.

లక్కరాజు వెంకటరావు, స్థానికుడు

సమస్యలు పరిష్కరిస్తాం

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. శివారు గ్రామం కావడం వల్ల దృష్టి పెట్టలేకపోతున్నాం. మూడు, నాలుగు రోజుల్లో అక్కడ పర్యటిస్తాం. ప్రతిపాదనలు సిద్ధం చేసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం.

బి.వెంకటరమణ, జోనల్ కమిషనర్

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు



ప్రధానోపాధ్యాయులతో చర్చిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు

పరవాడ: విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారిలో పోటీతత్వాన్ని అలవర్చేందుకు కృషి చేయాలని ఎంపీపీ మాసవపు అప్పలనాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని 13 హైస్కూళ్ల హెచ్‌ఎంలతో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ పలు విషయాలపై హెచ్‌ఎంలతో చర్చించారు. మూడు నెలకొకసారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై మరింత శ్రద్ధ కనబరిచి వారిలో మార్పు తెచ్చేందుకు ఉపాధ్యాయులు తగినంత కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఈవో ఎం.సునీత, హెచ్‌ఎంలు జగన్మోహన్‌నాయుడు, శ్రీనివాసరావు, ఆనంద్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సిద్ధంగా అంగన్‌వాడీ భవనం



పరవాడ: మండల కేంద్రం పరవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.5 లక్షలు, స్పెషల్ డెవలప్‌మెంట్ గ్రాంట్ రూ.2.5లక్షలు, ఐసీడీఎస్ నిధులు రూ.2లక్షలు, పంచాయతీ 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.50వేలు కలిపి మొత్తం రూ.10లక్షలు వెచ్చించి భవనాన్ని నిర్మించారు. నిర్మాణ పనులు పూర్తయి సుమారు నెల రోజులు కావస్తోంది. అంగన్‌వాడీ భవనాన్ని ఈ నెలల్లో ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తోంది. వీలైనంత త్వరగా భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సిబ్బంది కోరుతున్నారు.

ఉపరాష్ట్రపతిని కలిసిన మంత్రి రాజశేఖర్



వెంకయ్యనాయుడుతో రాజశేఖర్

విశాఖపట్నం: భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ కలిసి అభినందనలు తెలిపారు. ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టి తెలుగు ప్రజల కీర్తిని మరింత పెంచిన వెంకయ్యనాయుడు నేటి యువతకు ఆదర్శనీయుడని ఈ సందర్భంగా మంత్రి రాజశేఖర్ పేర్కొన్నారు.

నేడు విద్యుత్ ఉండని సరఫరా ప్రాంతాలు

పెందుర్తి: మండల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పెందుర్తి 33-11 కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతులు నిర్వహించనునట్టు విద్యుత్ ఏడీఈ బి.కె.నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా శనివారం ఉదయం 8 గంటలు నుంచి మధ్యాహ్నం 2గంటలు వరకు పెందుర్తి,పెందుర్తి పాత చెరువు, రాజుచెరువు జెఎన్ఎన్‌యూఆర్ఎం, ప్రశాంతినగర్, ఆదిత్యనగర్, సూర్యనగర్, పులగాలిపాలెం, దొగ్గవానిపాలెం, ద్రోణంరాజునగర్, చినముషిడివాడ, పాపయ్యరాజుపాలెం, గొల్లవిల్లిపాలెం, కిషోర్‌లేఅవుట్, శ్రమశక్తినగర్, శారదాపీఠం, సత్యానగర్, ఎల్ఐసీకాలనీ, శ్రీరాంపురం, పెదగాడి, పినగాడి, చింతలగ్రహారం, గంగమ్మపేట, గొరపల్లి, గవరపాలెం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ప్రమాదానికి కారకుడైన వ్యక్తిపై కేసు నమోదు

సబ్బవరం, రూరల్: ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడడానికి కరాకుడైన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చినవంగలి గ్రామానికి చెందిన మామిడి ఈశ్వరరావు(55) తన కుమార్తె కుంచి పుష్ప(25), మనుమరాలు ఉమాకేశరితో కలసి మోపెడ్ పై సబ్బవరం నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. అదే సమయంలో అంతకాపల్లి నుంచి బైక్‌పై గాజువాక వెళ్తున్న గోగాడ దేముడు(30) ఢీకొట్టడంతో మోపెడ్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురూ తుళ్లిపడ్డారు. ఈ ఘటనలో వారు ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. ఈక్రమంలో ఈశ్వరరావు మేనల్లుడు రామునాయుడు గురువారం రాత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ టి.మల్లేశ్వరరావు శుక్రవారం కేసు నమోదు చేశారు.

సినిమా గైడ్

నటరాజ్ పిక్చర్ ప్యాలెస్ (లక్ష్మీకాంతం)

స్ర్కీన్ 1 : లై -10.45; 5.45,

స్ర్కీన్ 1 : జయజానకీ నాయకా : 1.45; 8.45

స్ర్కీన్ 2 : ఫిదా - 10.45; 5.45, 1.45; 8.45

భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన



కొత్తరోడ్డు వద్ద ముత్యాలమ్మతల్లి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు



ప్రత్యేక అలంకరణలో అలివేలు మంగాదేవి

పెందుర్తి: చినముషిడివాడ సప్తగిరినగర్‌లో అలివేలు మంగాదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేశారు. అమ్మవారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు చేశారు. అఖండ హారతులిచ్చిరు అధిక సంఖ్యలో మహిళలు ఆలయానికి తరలివచ్చి మంగాదేవిని దర్శించుకున్నారు.

పెదనాయుడుపాలెంలో..

సబ్బవరం, రూరల్: పెదనాయుడుపాలెం కొత్త రోడ్డు వద్ద వేంచేసి ఉన్న ముత్యాలమ్మతల్లి ఆలయంలో మహిళలు సామూహిక కుంకమ పూజలు నిర్వహించారు. సమరసతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. సబ్బవరం, పెదనాయుడుపాలెం, కొత్తరోడ్డు, పాతరోడ్డు, జోడుగుళ్ల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933



వాంబే గృహాలలో

మరమ్మతులకు గురైన పైప్‌లైన్‌లు

కంపుకొడుతున్న కాలనీ

పాడైపోయిన పైప్‌లైన్లు

పట్టించుకోని అధికారులు




ఏకేసీ, వాంబే కాలనీలు

మరుగుదొడ్లు అస్తవ్యస్తం

సింధియా: గ్రేటర్ విశాఖ 45వ వార్డు ఏకేసీ కాలనీలో ఉన్న వాంబే గృహాలకు సంబంధించి మరుగుదొడ్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. దీంతో ఇక్కడి ప్రజలు ఆనారోగ్యం పాలవుతున్నారు. గడిచిన రెండేళ్లలో ఇద్దరు చిన్నారులు డెంగ్యూ బారిన పడి మృతి చెందిన సంఘటన ఇక్కడ చోటుచేసుకుంది. దీనినిబట్టి చూస్తే ఇక్కడ ప్రజలు ఎంత ప్రమాదకర పరిస్థితిలో ఉన్నారో అర్థమవుతుంది. ఈ కాలనీలోకి ఇలా ప్రవేశిస్తే చాలు...మరుగు కంపు కొడుతుంది. ముఖ్యంగా వాంబే గృహాల నిర్మాణ సమయంలో మరుగుదొడ్లను నిర్మిస్తే...గృహాల వెనుక మార్గంలో మరుగు పోయేందుకు నివాసాలన్నింటికి సంబంధించి భూగర్భంలో పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. ఈ పైప్‌లైన్‌పై కాంక్రీట్ కూడా వేశారు. అయితే కొంత కాలం ఇది సక్రమంగానే జరిగింది. మూడేళ్ల క్రితం నుంచి కాంక్రీట్ కిందనున్న పైప్‌లైన్ల ద్వారా పోవాల్సిన మురుగు ఏ కారణం చేతనో ఆగిపోయింది. అప్పటి నుంచి మురుగు పైప్‌లోకి వెళ్లడం లేదు. అయినప్పటికీ ప్రజలు కూడా అంతగా పట్టించుకోవడం లేదు. దీంతో ఈ సమస్య ఇప్పుడు తీవ్రతరం కావడంతో ప్రజలంతా ఇబ్బందిపడుతున్నారు. కాంక్రీట్ కిందనున్న పైప్‌లైన్ మరమ్మతులు చేస్తే ఇళ్ల బాత్‌రూమ్‌లకు ఉన్న పైప్‌లైన్లను కూడా బాగు చేసుకుంటామని ప్రజలు చెబుతున్నారు. అధికారులు మాత్రం ఈ విషయంలో కనీసం పట్టించుకోవడం లేదు. దీంతో ఆ ట్యాంక్‌లోకి పోవాల్సిన వ్యర్థాలు నేరుగా కాలువలోకి వెళ్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతా కంపుకొడుతున్నది. దాదాపు రెండేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. దీంతో ఈ సమస్య ఇక్కడ జఠిలంగా మారింది. అంతేకాకుండా కాలనీకి అనుకొని ఉన్న గెడ్డ పరిస్థితి కూడా దారుణంగా ఉంది. ఈ గెడ్డలో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోయి ఉన్నాయి. అందువలన మురుగు సక్రమంగా వెళ్లడం లేదు. దీంతో దోమలు కూడా ఉత్పన్నమై రోగాలు ప్రబలుతున్నాయి. అధికారులు ఈ కాలనీలో పర్యటించి సమస్యను గుర్తించి పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

కాలనీలో పారిశుధ్య సమస్య



వాంబే కాలనీలో కంపు కొడుతున్నది. ఇక్కడ మరుగుదొడ్ల వ్యర్థాలు పోయేందుకు ఏర్పాటు చేసిన ట్యాంక్ వ్యవస్థ పూర్తిగా చెడిపోయింది. దీంతో పరిస్థితి ఎలా..? అధికారులు స్పందించి మరుగుదొడ్ల సమస్యను పరిష్కరించాలి. **అప్పలనాయుడు, ఏకేసీ కాలనీ**

అధికారులు స్పందించాలి



వ్యర్థాలన్నీ కాలువలోనే ఉంటున్నాయి. ఏ ఒక్కరు కూడా మా సమస్యను పట్టించుకోవడం లేదు. అనేకసార్లు ఇక్కడి సమస్యను తెలియజేశాం. అయినప్పటికీ కూడా ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదు. అధికారులు తక్షణమే స్పందించాలి.

సత్యవతి, వాంబే కాలనీ

సమస్య తీవ్రగా ఉంది



గత కొంతకాలంగా సెప్టిక్ ట్యాంక్ సమస్యతో ఇబ్బందిపడుతున్నాం. ఈ సమస్యను అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాం. కానీ ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదు. అధికారులు దీనిపై ఇప్పటికైనా స్పందించాలి.

నూకాలమ్మ, వాంబేకాలనీ



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలి



వాంబే కాలనీలో మరుగు సమస్య అత్యంత దారుణంగా ఉంది. మరుగుదొడ్ల వ్యర్థాలన్నీ కాలనీలో ఉన్న కాలువలో చేరుతున్నాయి. ఇక్కడ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన ఈ సమస్య తలెత్తుతున్నది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

గుండపు నాగేశ్వరరావు, ఏకేసీ కాలనీ ప్రతినిధి

టీడీపీ హయాంలోనే పేదల సంక్షేమం

గోపాలపట్నం: పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న వారికి పూర్తిస్థాయి హక్కు కల్పిస్తూ పట్టాలు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు అన్నారు. స్థానిక పశ్చిమ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో 296 జీవో ద్వారా 68వ వార్డులో పట్టాలు పొందిన లబ్ధిదారులకు గణబాబు చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నానని, అర్హులందరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా 42వ వార్డుకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఎన్ఎఫ్‌బీఎస్ పథకం ద్వారా మంజూరైన ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యడు వీఎస్ఎన్ మూర్తియాదవ్, కార్యదర్శి కేవీ బాలసుబ్రహ్మణ్యం, నగర మహిళా కార్యదర్శి పి.మంగలక్ష్మి,వార్డు నేతలు ఎన్.సత్తిరాజు, కనకుమార్, తులసీరామ్, బి.ఉమ పాల్గొన్నారు.



గోపాలపట్నంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న గణబాబు



పిలకవానిపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

పిలకవానిపాలెంలో..

శ్రీహరిపురం: పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. స్థానిక పిలకవానిపాలెంలో ఉన్న మైదానంలో శుక్రవారం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఈ పట్టా ఎంతో విలువైనదని అన్నారు. నియోజకవర్గంలో దాదాపుగా రెండు వేల ఇళ్లను ఎవరికి వారు స్వచ్ఛందంగా నిర్మించుకుంటున్నారని వారికి ప్రభుత్వం రెండు లక్షల 50 వేల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ఈ సొమ్ములలో ఒక్క రూపాయి కూడా తిరిగి చెల్లించనవసరం లేదని ఆయన తెలిపారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారికి తిరిగి ఇస్తున్నారని చేస్తున్న ప్రచారం వాస్తవం కాదన్నారు. ఇచ్చిన వారికే ఎందుకు పట్టాలు తిరిగి ఇస్తారో చెప్పాలని ప్రశ్నించారు. అనంతరం ఉప్పరకాలనీ వాసులకు పట్టాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ నాగభూషణం, వీఆర్‌వో సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.



ప్రధాని నరేంద్ర మోదీకి వినతిపత్రం ఇస్తున్న సత్యనారాయణ

ఓబీసీల్లో చేర్చాలని ప్రధానికి వినతి

విశాఖపట్నం: శిష్ఠకరణాలను ఓబీసీ జాబితాల్లో చేర్చుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని టీడీపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి నౌపడ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీకి వినతి పత్రం అందించినట్టు రాష్ట్ర ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ సింహగిరి పట్నాయక్ తెలిపారు. గురువారం ఢిల్లీలో ఓబీసీ సాధనకమిటీ ప్రధానిని కలసినట్టు పట్నాయక్ తెలిపారు. గతంలో ప్రధానిని కలసి వినతిపత్రం ఇచ్చినపుడు ఈ అంశాన్ని పరిశీలించిన ఆయన సానుకూలంగా స్పందించారని ఈ విషయాన్ని మళ్లీ ప్రధానికి గుర్తు చేసామని పట్నాయక్ వివరించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్న శిష్ఠకరణాలను కేంద్రం ఓబీసీలో చేర్చే అంశాన్ని ప్రధాని పరిశీలిస్తామన్నారని పట్నాయక్ వివరించారు. ఓబీసీ రాష్ట్రసాధన సమితి చైర్మెన్ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, సంఘం ప్రతినిధులు డబ్బీరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విస్తరణ పనులకు మోక్షం



డబుల్ రోడ్డుగా రూపుదిద్దుకోనున్న కణితి మార్గం ● ఎట్టకేలకు ప్రారంభమైన పనులు

(గాజువాక టౌన్)

కణితి రోడ్డు విస్తరణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఐదేళ్లుగా విస్తరణ పనులు ప్రారంభమైన ప్రతిసారి ఏదోకారణంతో నిలచిపోయేవి. విస్తరణ పనులు ముందుకు సాగకపోగా, కనీస అభివృద్ధికి నోచుకోక రోడ్డు మొత్తం అధ్వానంగా తయారైంది. దీంతో వాహనదారులు, వ్యాపారులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో ఇటీవల రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా, జోనల్ కమిషనర్ సోమన్నారాయణ ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి గ్రేటర్ విశాఖ కమిషనర్‌కు విస్తరణ చేయాల్సిన రోడ్లకు సంబంధించి నివేదిక పంపించారు. దీంతో రహదారి విస్తరణకు కమిషనర్ ఆమోదముద్ర వేశారు. ప్రధానంగా కణితి రోడ్డు విస్తరణతోపాటు జోనల్ కార్యాలయం రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ రెండు రోడ్లు విస్తరణ జరిగితే ట్రాఫిక్ సమస్య తీరనుంది. మార్కెట్ రోడ్డు గుండా సింధియా ప్రాంతానికి నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులకు కణితి రోడ్డు విస్తరణతో కష్టాలు తీరనున్నాయి.

డబుల్ రోడ్డుగా ఆధునీకరణ

కణితి రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించడమే కాకుండా సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులు నిర్ణయించారు. తొలివిడతగా కొత్తగాజువాక జంక్షన్ నుంచి అజీమాబాద్ మసీదు వరకు ఈ రోడ్డును విస్తరించనున్నారు. సెంటర్ డివైడర్‌ను సుందరంగా తీర్చదిద్దనున్నారు.



ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

ఆరాధన

ఘనంగా సంకటహర చతుర్థి పూజలు



అగనంపూడి: పెదమడక సంపత్ వినాయక ఆలయంలో శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సంకటహర చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారిని ప్రత్యేక పుష్పాలు, నూతన వస్త్రాలలో ఆలంకరించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామివారిని దర్శించికొని ప్రత్యేక పూజలతోపాటు ప్రదక్షణలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మొటూరి వెంకటరమణ, విందుల నారాయణరావు, మజ్జి శ్రీను, నెల్లి శ్రీనువాసరావు, విందులు చిరురాజు, మడగల నర్సింగరావు, మడగల అప్పలరాజు, చిన్నారావు, అమరపిన్ని వరహాలు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి కృష్ణాష్టమి వేడుకలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌టీబీఎల్ యాజమాన్యం

అక్కిరెడ్డిపాలెం: ఎస్‌టీబీఎల్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మష్టమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నామని ఎండీ గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు తెలిపారు. ఎస్‌టీబీఎల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 13నుంచి 15వరకు ఎస్‌టీబీఎల్ సినివరల్డ్ వద్ద జిల్లా పురుషుల ఓపెన్ కబడ్డి పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. 14న సాయంత్రం ఉట్టి కోట్టే కార్యక్రమం, శ్రీకృష్ణవేషధారణ పోటీలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు ఇంద్రసేనారెడ్డి, మహేష్, హరిప్రసాద్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద రహితగా స్టీల్‌ప్లాంట్

ఉక్కుటౌన్‌షిప్: ప్రమాద రహితంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను తిర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని స్టీల్‌ప్లాంట్ ఈడీ(వర్క్స్) పి.కె.రథ్ అన్నారు. ఉక్కు కర్మాగారంలోని భద్రత ప్రమాణాలపై ఈ నెల 8నుంచి 11వరకు సీనియర్, జూనియర్ లెవెల్ అధికారులకు ఉక్కు సేఫ్టీ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్మాగారంలో విధులు నిర్వహించే ఉద్యోగులు చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. కార్యక్రమంలో ఈడి (మెయింట్‌నెన్స్) ఓఆర్.రమణి, ఉన్నతాధికారులు ఎన్‌వికె.రాజు, విద్యాసాగర్, కృష్ణయ్య, నేషనల్ సేఫ్టి కౌన్సిల్ సభ్యులు అశోక్ ఆనంద్ రాయ్‌చూర్, ఎస్‌పి.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెదగంట్యాడ: ఉక్కు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వాసిత నిరుద్యోగులు ఎస్‌డీసీ గోవిందరాజులకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గతంలో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎంపికైన 18మంది నిర్వాసితులకు ఇప్పటికీ ఉపాధి కల్పించలేదన్నారు. స్కిల్డ్, సెమీ స్కిల్డ్‌లలో ఉపాధి కోసం నిర్వాసితుల జాబితాను విడుదల చేయాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో పులి వెంటకరమణారెడ్డి, భాస్కరరావు, అప్పలరాజు, వెంకటరావులు వున్నారు.

అనధికారికంగా ప్రవేశిస్తే చర్యలు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్‌లోకి అనధికారికంగా ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉక్కు అధికారులు తెలిపారు. స్టీల్ ప్లాంట్‌లోకి కొంత మంది వ్యక్తులు ఇటీవల కాలంలో జిరాక్స్ గుర్తింపు కార్డులతో ప్రవేశిస్తుండడాన్ని సీఐఎస్ఎఫ్ అధికారులు గుర్తించి వారి వద్ద నుంచి పాస్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా అనుమానస్పదంగా తిరిగుతూ ప్లాంట్‌లో కనిపిస్తే ఉద్యోగులు సీఐఎస్ఎఫ్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

రేపటి నుంచి అంతర్రాష్ట్ర సాంస్కృతిక ఉత్సవాలు

16 రాష్ట్రాల నుంచి కళాకారులు రాక

ఉక్కుటౌన్‌షిప్: స్వాతంత్ర భారతావనికి 70 ఏళ్ల పూర్తయిన సందర్భంగా భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కాఫ్) ఆధ్వర్యంలో ఐదో అంతర్రాష్ట్ర సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నామని జాతీయ ప్రధాన కార్యదర్శి టి.ఎస్.సుకుమారన్ తెలిపారు. స్టీల్ ప్లాంట్ ఏఐటీయూసీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 13, 14 తేదీల్లో స్టీల్‌ప్లాంట్ స్టీల్‌క్లబ్‌లో రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాల నుంచి కళాకారులు విచ్చేసి తమ రాష్ట్రాంలో ప్రఖ్యాతగాంచిన కళారూపాలను ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి ఎం.ఎ.మాధవరావు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలు నిర్వహించనున్నామని తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఇస్కాఫ్ ప్రతినిధులు

కార్యక్రమంలో ఉక్కునగరం అధ్యక్షుడు జె.రామకృష్ణ, ఉపాధ్యక్షుడు జి.బోసుబాబు, పెద్దిరాజు, మిశ్రా, జి.వి.రమణ తదతరులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో ఉన్నత శిఖరాలు

డీఈవో నాగమణి

ఉక్కుటౌన్‌షిప్: విదార్థులు నైతిక విలువలతో ఎదగాలని, అప్పుడే విజయం సాధ్యపడుతుందని జిల్లా విద్యాశాఖధికారి జి.నాగమణి అన్నారు. స్టీల్‌ప్లాంట్ విమల విద్యాలయంలో నిర్వహిస్తున్న జూనియర్ రెడ్ క్రాస్ వారోత్సవాల్లో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకుసాగాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో మెలగాలని ఆకాంక్షించారు. ప్రతిభగల విద్యార్థులకు ప్రొత్సాహకాలు అందించారు.

కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ పట్నాయక్, ప్రతినిధులు సుకుమర్, రవిచంద్, వసంత, రామారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రోత్సాహకాలు అందజేస్తున్న నాగమణి

ప్రతిఒక్కరూ భద్రత నియమాలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న స్టీల్‌ప్లాంట్ పోలీసులు

ఉక్కుటౌన్‌షిప్: ప్రతిఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలని స్టీల్‌ప్లాంట్ ఎస్ఐ రాధాకృష్ణ పేర్కొన్నారు. రహదారి భద్రతపై శుక్రవారం స్టీల్‌ప్లాంట్ కణితి జంక్షన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు



టీకాలు వేస్తున్న దృశ్యం

పెదగంట్యాడ: సీతానగరంలో వున్న లైఫ్‌వే స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. సుమారు 300 మందికి ఈ టీకాలు వేశారు. తల్లిదండ్రులంతా ఈ టీకాలను పిల్లలకు తప్పక వేయించాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఎస్తేర్ రాణి తెలిపారు. స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో ఎంఆర్ టీకా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు.

పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు అందజేస్తున్న చింతలపూడి

పెదగంట్యాడ: డీఆర్ఆర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. దొమ్మేటి పైడమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య విచ్చేసి పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పల నాగిరెడ్డి, దొమ్మేటి రమణారావు, అండిబోయిన అప్పారావు, పులి వెంటకరమణారెడ్డి, న్యాయవాది అండిబోయిన లక్ష్మి, పరదేశి, నెల్లి సాధూరావు, మంత్రి శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.